WWW.nindam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జూలై 23, 2025 | సంపుటి - 21 | సంచిక 308 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ధన్‌ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

• జగ్‌దీప్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రధాని ఆకాంక్ష



2

TV3 CHANNEL

## 33.98 శాతం ఉత్తీర్ణత

### తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

# నక్సల్స్ వారోత్సవాలపై నిఘా



నక్సలైట్ ఉద్యమ రూపశిల్పి చారు మజుందార్ వర్ధంతి సందర్భంగా ప్రతి ఏడాది జులై 28 నుంచి ఆగస్టు 3 వరకు మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు జరపడం ఆనవాయితీ. గడిచిన ఏడాది కాలంలో అమరులైన మావోయిస్టులను ఈ సందర్భంగా స్మరించుకొని వారి పోరాట పటిమని ఎత్తిపట్టి ఘనంగా నివాళులు అర్పిస్తారు. ఉద్యమ స్ఫూర్తిగా అమరులైన ముఖ్య నేతల పేరుతో స్తూపాలు నిర్మిస్తారు. అనువైన చోట్ల సభలు సమావేశాలు పెట్టి ఆటపాటలు, ఉత్తేజపూరిత ప్రసంగాలతో అటవీ ప్రాంత ఆదివాసీలను ఆకట్టుకుంటారు. తద్వారా కొత్త రిక్రూట్‌మెంట్స్ చేస్తారు. ఇవి ప్రతి ఏడాది అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సమయంలో జరిగే కామన్ ప్రోగ్రామ్స్. అయితే కగార్ ఆపరేషన్ సాధిస్తున్న అనూహ్య ఫలితాలతో మావోయిస్టు ఉద్యమం అంతిమ దశకు చేరుకున్నదని, వచ్చే ఏడాది (2026) మార్చినాటికి (మరో 8 నెలల్లో) మావోయిస్టులు లేకుండా చేస్తామని సాక్షాత్తు కేంద్ర హోం మంత్రి అమిత్ షా పలుమార్లు ప్రకటించిన నేపథ్యంలో ప్రస్తుత తీవ్ర నిర్బంధ పరిస్థితుల్లో వారోత్సవాలు నిర్వహించి సత్తాచాటడం మావోయిస్టులకు, అవి జరగకుండా కట్టడి చేయడం భద్రతా బలగాలకు ఎంతో ప్రతిష్ఠాత్మకమని చెప్పవచ్చు. వారోత్సవాల వేళ ఎవరు పైచేయి సాధిస్తారనేది వేచి చూద్దాం..

• జూలై 28న నక్సల్బరీ ఉద్యమ నేత చారు మజుందార్ వర్ధంతి

• 28 నుంచి ఆగస్టు 3 వరకు మావోయిస్టుల వారోత్సవాలు

• ప్రతికూల పరిస్థితుల్లోనే... • దండకారణ్యంలో యుద్ధమేఘాలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న చారు మజుందార్ కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై విప్లవం ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మి పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్బరీ గ్రామంలో 1967లో జరిగిన రైతు తిరుగుబాటు ఉద్యమానికి నాయకత్వం వహించారు. అనంతరం 1969లో కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు. అప్పుడే దేశంలో నక్సల్బరీ ఉద్యమం మొదలైందని చెప్పవచ్చు. ఆయన సిద్ధాంతాలు నక్సలైట్ ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచాయి.

▸▸తరువాయి2లో..



## ఆడబిడ్డల ఆత్మగౌరవానికి పెద్దపీట

• ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

• ఇందిరా మహిళా శక్తి సంబరాలకు హాజరు



హైదరాబాద్, నినాదం:

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఆడబిడ్డల గౌరవానికి, ఆత్మగౌరవానికి పెద్దపీట వేస్తోందని, వారు సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా సగర్వం గా తలెత్తుకొని జీవించేలా అనేక సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నదని, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో రెడ్ రోజ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన "ఇందిరా మహిళా శక్తి సంబరాలు"కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

2



## తెలంగాణలో మూడ్రోజులు వానలు

హైదరాబాద్, నినాదం:

ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాష్ట్రంలో పలు జిల్లాలకు ఇవాళ రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు– వాతావరణ శాఖ సంచాలకురాలు డాక్టర్ నాగరత్న తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు– తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. వీటికి ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు– చెప్పారు.



## ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ చర్చ

• అనూహ్య రాజీనామాకు కారణాలపై ఆరా

• లోతైన కారణాలు ఉంటాయి : జైరామ్ రమేశ్

• ధన్‌ఖడ్ స్థానంలో ఎవరన్నది చర్చ

• రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌పై దృష్టి

• బీహార్ ఎన్నికల నేపథ్యంలో కలసివచ్చే ఛాన్స్

6





## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### అర్హులైన ప్రతి ఒక్కరికీ మంజూరు చేస్తాం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

రాష్ట్రంలో ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని, కార్డుల జారీ నిరంతర ప్రక్రియలా కొనసాగుతుందని తెలిపారు. మంగళవారం మంత్రి ములుగు జిల్లాలో విస్తృతంగా పర్యటించారు.

• వడ్డీలేని రుణాలతో మహిళల ఆర్థికాభివృద్ధి

• గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలు

• జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

• మంత్రి దనసరి అనసూయ సీతక్క

వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎంతగానో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

2

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

• చేసిన పనులపై ఎప్పటికప్పుడు వివరించాలి • పెద్ద ఎత్తున కార్యక్రమాలపై వివరించేలా ప్రచారం

• సమాచారశాఖ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష



2

• ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి

• అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

• పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు • వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై వెనకడుగు లేదు



• ఎలాటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం

• అవసరమైతే న్యాయపోరాటినికి కూడా వెనకాడం

• కేంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ధి చాటాలి

• రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు

• మీడియాతో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క



## తిరుమల కార్యాలయాలన్నింటికీ ఒకే పరిపాలనా భవనం

▪ వైకుంటం క్యూ కాంప్లెక్స్–3 నిర్మాణం

▪ అలిపిరి వద్ద సదుపాయాల కోసం కమిటీ నియామకం

▪ ఒంటిమిట్ట రామాలయంలో నిరంతరాయంగా అన్నప్రసాద వితరణ

▪ టీటీడీ పలుకీలక నిర్ణయాలు.. వెల్లడించిన ఈవో, ఛైర్మన్

5

## ఏపీలో త్వరలో ఆడబిడ్డ నిధి పథకం

▪ హామీ అమలుకు కసరత్తు

▪ మంత్రి ఆనం రామనారాయణ వెల్లడి



ఆడబిడ్డ నిధి పథకంలో భాగంగా ప్రతి మహిళకు కూటమి ప్రభుత్వం నెలకు రూ.15000 అందించనుంది. ఈ పథకం ప్రకారం 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న వారికి బ్యాంకు ఖాతాలో రూ.15000 జమ చేయనున్నారు.

5

## మద్యనిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి దోపిడీ

▪ వైసీపీ హయాంలో ఏరులై పారిన అక్రమ మద్యం

▪ నిధులు దోచుకొని.. ప్రజల ప్రాణాలు మింగేశారు

▪ రప్పారప్పా అని బెదిరిస్తే.. బెదిరే వారు లేరు

▪ బెదిరింపు రాజకీయాలను జగన్ మానుకోవాలి

▪ మీడియా సమావేశంలో డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్

5





## ఏపీలో జిల్లాలు, మండలాల పేర్ల మార్పు

### మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు, పేర్లు మార్పులు, చేర్పుల కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. దీనికి సంబంధించి అధ్యాయనం కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది.



# నక్సల్స్ వారోత్సవాలపై నిఘా

మొదటిపేజీ తరువాయి

చారు మజుందార్ నక్సలైట్ ఉద్యమానికి ముఖ్య నాయకుడుగా, సిద్ధాంత కర్తగా పనిచేశారు. ఆయన 1972 జులై 28న జైలులో మరణించారు. అయితే ఆయన వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి ఏడాది జూలై 28 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా దండకారణ్య ఆదివాసీ గ్రామాల్లో అవకాశం ఉన్నచోట్ల అమరవీరుల స్మారకార్థం స్థూపాలు నిర్మించి మావోయిస్టు పార్టీ సభలు, సమావేశాలు నిర్వహిస్తుంది. అయితే గత రెండేళ్లుగా మావోయిస్టు పార్టీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నది. కగార్ ఆపరేషన్ దెబ్బకి మావోయిస్టు పార్టీ సాయుధ ఉద్యమం కకావికలం అయిందని చెప్పవచ్చు. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులకు వణుకు పుట్టించాయి. ఆ మధ్య జరిగిన ప్రతి ఎన్‌కౌంటర్‌లో ఐదు పదుల సంఖ్యలో మావోయిస్టులు నేలకొరిగారు. మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు @ బసవరాజు సహా ఎందరో అగ్రనేతలు పోలీసుల కాల్పుల్లో చనిపోయారు. మావోయిస్టు పార్టీకి దెబ్బమీద దెబ్బ తగిలాయి. కూంబింగ్ బృందాలకు చిక్కి పలువురు అరెస్టుకాగా, పోలీసుల పిలుపు మేరకు అనేకమంది లొంగిపోయారు. ఇక సాయుధ ఉద్యమ ప్రస్థానం ముగిసిపోతోందని అందరు అనుకున్నారు. మావోయిస్టుల కోసం వేల సంఖ్యలో గాలిస్తున్న భద్రతా బలగాల ధాటికి తట్టుకోలేక క్యాడర్ రక్షణ కోసం మావోయిస్టులు దిగివచ్చి శాంతిచర్చల ప్రతిపాదన, కాల్పుల విరమణ ప్రకటన చేయాల్సివచ్చింది. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు సైతం మావోయిస్టులకు వంత పాడారు అయినా అటు కేంద్రం, ఇటు ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు శాంతిచర్చల డిమాండ్‌ని పట్టించుకోకుండా 2026 మార్చినాటికి మావోయిస్టు నిర్మూలనే తమ లక్ష్యం అన్నట్లుగా కగార్ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి.

**ప్రతికూల పరిస్థితుల్లో వారోత్సవాలు**

దండకారణ్యంలో మావోయిస్టులు ప్రస్తుతం పూర్తి ప్రతికూల (వ్యతిరేక) పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి తరుణంలో మావోయిస్టు పార్టీ అమరవీరుల వారోత్సవాలు జరపడం నిజంగా సవాల్ అని చెప్పవచ్చు. వారోత్సవాలు జరగకుండా కట్టడి చేయడానికి భద్రతా బలగాలు ఇప్పటికే రంగంలోకి దిగాయి. మావోయిస్టు స్థావరాలుగా చెప్పుకునే ప్రాంతాలు, అటవీ గ్రామాలపై పోలీసులు నిఘా పెంచారు. అడవుల్లో అణువణువు గాలిస్తూ దండకారణ్యంలోకి వచ్చిపోయే వారిపై డేగకన్ను వేసి ఉంచారు. ప్రధాన కూడళ్లలో పోలీసులు కాపుగాచి వచ్చిపోయే వాహనాలు ఆపి తనిఖీ చేస్తూ అనుమానిత వ్యక్తులను ఆరా తీస్తున్నారు. లొంగుబాట్లపై ప్రధానంగా దృష్టి పెట్టిన పోలీసులు అవసరమైతే తప్ప మావోయిస్టులను అరెస్టు చేయడం లేదు. ప్రభుత్వాల నుంచి మంచి ఉపాధి, ప్రోత్సాహకాలు లభిస్తుండడంతో మావోయిస్టు క్యాడర్ లొంగి పోవడానికే మొగ్గు చూపుతోంది. ఈ ఉద్యమమే ఊపిరిగా అడుగులు వేస్తున్న మావోయిస్టులు తీవ్ర నిర్బంధ నడుమ కసితో రగిలిపోతూ ఇన్‌ఫార్మర్ల పేరుతో హత్యలు చేస్తున్నారు. వేల సంఖ్యలో భద్రతా బలగాలు దండకారణ్యంలో మోహరించి వరుస ఎన్‌కౌంటర్లు చేస్తున్నప్పుడు జంకని మావోయిస్టులు జమ్మూ కాశ్మీర్ సమస్య తెరపైకి వచ్చి బలగాలు చాలావరకు తిరిగి వెనక్కు వెళ్లడంతో నక్సల్స్ మళ్లీ దూకుడు పెంచారని చెప్పక తప్పదు. అందుకు ఛత్తీస్‌గఢ్‌లో ఇటీవల మావోయిస్టులు చేసిన హత్యలే నిదర్శనం. అయితే మావోయిస్టులు ఇన్‌ఫార్మర్ల నెపంతో హత్యలు చేసినా వారోత్సవాలకు ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా తాత్కాలికంగా భద్రతా బలగాలను రెచ్చగొట్టే చర్యలకు స్వస్తి చెప్పి అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సాధ్యమైన మేరకు విజయవంతంగా పూర్తి చేసుకునేలా మావోయిస్టులు సైలెంట్ మోడ్‌లోకి వెళ్ళినట్లు తెలుస్తోంది.

**దండకారణ్యంలో యుద్ధమేఘాలు**

ఒకవైపు భద్రతా బలగాలు ముమ్మర గాలింపు, మరోవైపు మావోయిస్టుల వారోత్సవాల ఏర్పాట్ల నడుమ తీవ్ర వర్షాలతో ప్రభావిత ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. నిఘా వర్గాలు అందించే సమాచారం ఆధారంగా జోరు వానలో సైతం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా నష్టాన్ని చవిచూసిన మావోయిస్టులు కూడా చావోరేవో అన్నట్లుగా ఇటీవల తెగించి వరుస ఇన్‌ఫార్మర్ల హత్యలతో వణుకు పుట్టిస్తున్న నేపథ్యంలో భద్రతా బలగాలు కూడా దూకుడు పెంచాయి. నక్సల్స్ ఏరివేత కోసం పకడ్బందీ వ్యూహంతో జవాన్లు ముందుకు సాగుతున్నారు. యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో పాల్గొనే భద్రతా బలగాల నుంచి ఎలాంటి సమాచారం లీక్ గాకుండా కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొనే జవాన్లు ఇకపై సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ ఎట్టిపరిస్థితుల్లో వాడరాదని సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లుగా సమాచారం. దీనిని బట్టి తుది దశకు చేరుకున్న యాంటీ నక్సల్స్ ఆపరేషన్ పటిష్ఠంగా జరుగుతున్నట్లు తేటతెల్లమౌతోంది.

# ధన్‌ఖర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

**న్యూఢిల్లీ, నినాదం:**

ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా సమర్పించగా.. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దానికి ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయం హోంమంత్రిత్వ శాఖకు తెలియజేసింది. అలాగే దీనికి సంబంధించి త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ రాజీనామా చేస్తున్నాట్లుగా ప్రకటించారు. అయితే ఆయన రాజీనామాపై ఎలాంటి అనుమానాలు ప్రభుత్వం పక్షాన వ్యక్తం కాలేదు. సరికదా ఆయన ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి సేవలు అందించారని అన్నారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు– వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్.. రాత్రి కల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు– అందులో పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు అండగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీకాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధాన మంత్రి, మంత్రి మండలికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని ధన్యవాదాలు చెప్పారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. దేశ 14వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సోమవారం సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపించినప్పటికీ రాత్రికి అదే కారణంతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామా ఊహించని పరిణామమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఆరోగ్య అంశం కంటికి కనిపిస్తున్నా కనిపించనివి ఏవో దీనివెనక ఉండి ఉంటాయని అనుమానం వ్యక్తంచేసింది.

# తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 30,649 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

# ఆడబిడ్డల ఆత్మగౌరవానికి పెద్దపీట

**హైదరాబాద్, నినాదం:**



కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరపల్లి శంకర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం, వారి నాయకత్వాన్ని పటిష్టం చేయడం, మహిళా సంఘాలను బలోపేతం చేయడం, అయిదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఈ ఇందిరా మహిళా శక్తి సంబరాలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నా మన్నారు. ప్రతి సంవత్సరం వడ్డీ లేకుండా మహిళా సంఘాలకు రూ.20వేల కోట్ల లోన్స్ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని,ఇలా ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఇవ్వబోతున్నామని,తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లకు పైగా ఇచ్చామని, శ్రీధర్ బాబు వివరించారుఇందిరా మహిళా శక్తి పాలసీతో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, 17 రకాల వ్యాపారాలను గుర్తించి ఆర్థికంగా సాయం చేస్తూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చి దిద్దుతున్నామన్నారు. మీ అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తున్న ఈ ప్రభుత్వానికి అండగా ఉండాలని తెలంగాణ ఆడ బిడ్డలను మనస్పూర్తిగా కోరుతున్నానన్నారు. ఇది మీ ప్రభుత్వం... మీ కోసం పనిచేసే ప్రభుత్వం... మరిచిపోవద్దు. మీ ఆశీర్వాదం... మీ నమ్మకమే మాకు పెద్ద బలం మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**హైదరాబాద్,జులై 22(నినాదం):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామని అభిప్రాయపడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గోబెల్స్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించలేకపోతున్నామని అన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్ డిప్యూటీ డైరెక్టర్ మధు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై వెనకడుగు లేదు

**హైదరాబాద్,జులై 22(నినాదం):**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లలో వెనక్కి పోయే ప్రసక్తి లేదని అన్నారు. కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడిరది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండిరగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం అని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందకెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా పోరాటం చేయాలని కోరారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. నోటీ–సులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు. నోటీసులు అందిన తరువాత ఏవిధంగా సమాధానం చెప్పాలో తనకు తెలుసన్నారు. రామచందర్ రావుకి దళితులన్నా బడుగు బహీన వర్గాలన్నా చిన్న చూపని విమర్శించారు. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకోవడానికి రామచందర్ రావు కూడా కారణమంటూ ఇటీవల భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రివార్డుగా బీజేపీ అధిష్టానం ఆయనకు తెలంగాణ చీఫ్ పదవి ఇచ్చిందని ఆరోపించారు. రామచందర్ రావుకు తెలంగాణ చీఫ్ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం ఒకసారి పునరాలోచించాలని భట్టి అన్నారు. భట్టి వ్యాఖ్యలను తప్పుబట్టిన రామచందర్ రావు తన న్యాయవాదితో లీగల్ నోటీ–సులు పంపించారు. మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. లేకపోతే రూ.25 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని రామచందర్ రావు నోటీ–సుల్లో హెచ్చరించారు. దీనిపై క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సూచించారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి

ప్రజా పాలన ప్రగతి పథంలో భాగంగా ములుగుతో పాటు ఎస్ఎస్ తాడ్వాయి, ఏటూర్ నాగారం, కన్నాయి గూడెం, మంగపేట మండల కేంద్రాల్లో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలో 25 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం ను, లైబ్రరీ బిల్డింగ్ లోపల 16.50 లక్షలతో గ్రౌండ్ లెవెలింగ్, కొత్త గా నిర్మించిన టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాడ్వాయి మండలంలో 6 వందల నూతన రేషన్ కార్డులను అందించడమే కాకుండా మరో పదకొండు వందల కార్డులను మార్పిడి చేసి పంపిణీ సిద్ధంగా ఉంచామని తెలిపారు.

**గ్రంథాలయాలు సరస్వతి నిలయాలు**

నిరుద్యోగ యువతీ యువకులు జ్ఞానాన్ని పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలు పొందేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహద పడతాయని, గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని మంత్రి సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఆరుబయట పుస్తక పఠనం చేయడానికి 10 లక్షల రూపాయలతో పలు రకాల చెట్లను పెంచడం, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టుట జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లాలు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని, జిల్లా కేంద్రంలోని రోడ్లను విస్తరణ పరచడానికి చర్యలు తీసుకోవడంతో పాటు కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్ ఆధునికరణ పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని తెలిపారు. నిరుద్యోగులు నైపుణ్యం పెంపొందించుకోవడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగుతున్నదని, ఇప్పటికే ఒక ఐటీ రంగం ములుగులో ఏర్పాటు కాగా మరో రెండు ఐటి రంగాలను ఏర్పాటు చేయడానికి నాలుగు కోట్ల రూపాయలతో భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని అన్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ వద్ద జంక్షన్ ఏర్పాటు చేసి పొందుపరిస్తామని, ములుగును ప్రేమిస్తున్నా అనే నినాదాన్ని వెలుగులోకి తేవడం జరుగుతుందని అన్నారు. నూతన బస్టాండ్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేనీ, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం.అలివేలు, మున్సిపల్ కమిషనర్ సంపత్, డి సి ఓ సర్దార్ సింగ్, డీసీసీబ్యాంక్ మేనేజర్ ఇంజపెల్లి తిరుపతి, తహసిల్దార్ విజయ భాస్కర్, డీసీసీబ్యాంక్ పాలక వర్గ సభ్యులు మాడుగుల రమేష్, పోలేపాక శ్రీనివాస్, కక్కిరాల హరిప్రసాద్, దొంగల రమేష్, కొండ నరేందర్, లోకల్ పాక్స్ చైర్మన్స్ బొక్క సత్తి రెడ్డి,కాసర్ల కుమార స్వామి, పన్నాల ఎల్లారెడ్డి, డీసీసీబ్యాంక్ ఆఫీసర్స్ బ్యాంక్ సీఈఓ ఎండీ. వజీర్ సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇడి విచారణకు సమయం కావాలి

## నేటి విచారణకు హాజరు కాలేనన్న రానా

హైదరాబాద్,జులై 22 : ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో ఇడి విచారణకు సమయం కావాలని నటుడు దగ్గుబాటి రానా కోరారు. ఈడీ జారీ చేసిన సమన్ల ప్రకారం రానా దగ్గుబాటి జూలై 23న విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే నేటి విచారణకు రానా దగ్గుబాటి హాజరు కావట్లేదు. ఈ విచారణకు మరింత సమయం కావాలని ఈడీని రానా కోరినట్లు సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ టాలీవుడ్‌తో పాటు పలు ఇండస్ట్రీలో ఉన్న సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నోటీసులు అందుకున్న వారిలో రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులు ఉన్నారు. వీరికి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించి బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సినీ సెలబ్రిటీ–లు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేసులు నమోదు చేసింది. రానా దగ్గుబాటి గతంలో జంగ్లీ రమ్మీ అనే యాప్‌ను ప్రమోట్ చేశాడని ఆరోపణలు ఉన్నాయి.


**Chola** Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి,చెన్నై-600032, టి.ఎన్.

**డిమాండ్ నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద నోటీసు**

చట్టం క్రింద మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసు(లు) స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు విశ్వసనీయంగా భావిస్తున్నారు. అందువలన రూల్స్ ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు యొక్క సర్వీసును అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం | ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నంబర్(లు): X0HLHBD00002967044 & X0HLHBD00001648440 1. లేట్ శ్రీ లింగమనేని శ్రీనివాసరావు యొక్క తెలియని చట్టబద్ధవారసులు 2. శ్రీ/శ్రీమతి లింగమనేని సుశీల్ 3. శ్రీ/శ్రీమతి రోహిణి లింగమనేని అందరి నివాసం: 10-5/5, జి ఫ్లోర్ వెస్ట్ జ్యోతి నగర్, బోడుప్పల్, హైదరాబాద్, తెలంగాణ - 500039. మరియు ప్లాట్ సం. 5, సర్వే నెం. 247, బోడుప్పల్ గ్రామం & జిపి ఘట్‌కేసర్ మండలం వాటర్ ట్యాంక్ హైదరాబాద్ 500058. | రూ. 11,50,000/- (రూపాయలు పదకొండు లక్షల యాభై వేలు మాత్రమే) X0HLHBD00002967044 కొరకు & రూ. 23,21,000/- (రూపాయలు ఇరవై మూడు లక్షల ఇరవై ఒక్క వేలు మాత్రమే) X0HLHBD00001648440 కొరకు | 12.07.2025 10.07.2025 నాటికి రూ. 32,71,965/- (రూపాయలు ముప్పై రెండు లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల అరవై ఐదు మాత్రమే) | రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, బోడుప్పల్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల సర్వే నెం. 247లో 143 చ.గ.లు లేదా 119.54 చ.మీ.ల విస్తీర్ణము, ప్లాట్ నెం. 5పై ప్లింత్ ఏరియా 832 చ.అ.లతో గల గృహము యావదాస్తి. రూఫ్ స్వభావం: ఆర్‌సిసి, నిర్మాణం రకం: ఫ్రేమ్డ్ స్ట్రక్చర్, బిల్డింగ్ వయస్సు: కొత్త నిర్మాణం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 04, దక్షిణం: ప్లాట్ నెం. 06, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి. |
| 2 | రుణ ఖాతా నంబర్(లు): HL30GAO000087467 1. శ్రీ/శ్రీమతి నాచగోని లక్ష్మయ్య గౌడ్ 2. శ్రీ/శ్రీమతి నాచగోని పద్మ అందరి నివాసం: ఇ.నెం. 5-24 మద్దూర్ మండలం ధుల్మిట్ట, ధుల్మిట్ట వరంగల్, తెలంగాణ, - 506367. మరియు ప్లాట్ నెం. 4, 5 ధుల్మిట్ట ధుల్మిట్ట మద్దూర్, సిద్దిపేట, తెలంగాణ-506367 | రూ. 24,50,000/- | 12.07.2025 10.07.2025 నాటికి రూ. 25,23,959/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఇరవై మూడు వేల తొమ్మిది వందల యాభై తొమ్మిది మాత్రమే) | తెలంగాణ, సిద్దిపేట జిల్లా, ధుల్మిట్ట గ్రామం మరియు మండలం వద్ద గల 275.00 చ.గ.లు లేదా 229.92 చ.మీ.ల విస్తీర్ణము సర్వే నెం. 307/బి/2, 307/బి/1, 307/బి3చే కవర్‌చేయబడిన నెం. 4 మరియు 5 గల ఓపెన్ హౌస్ ప్లాట్ యావత్తు. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఓపెన్ ప్లాట్ నెం. 21, ఉత్తరం: 21' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఓపెన్ ప్లాట్ నెం. 06. |

డిమాండ్ నోటీసు(ల)ను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీతలు గమనించవలెను. ఒకవేళ రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తు(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు మరియు చెల్లింపు వసూలు చేసుకుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందుకు సెక్యూర్డ్ ఆస్తి(ల) అటాచ్ చేయుటకు మరియు/ లేదా సీలు వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తు(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏదేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/ నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.

ప్రదేశం: రంగారెడ్డి, సిద్దిపేట, తెలంగాణ
తేది : 12.07.2025
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున



SMFG Grihashakti Nayi Asha. Naya Vishwas.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ కార్యాలయం : 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051
రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మెర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం. 111, మౌంట్ పూనమల్లే రోడ్, పోరూర్, చెన్నై-600116, తమిళనాడు

**స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన [(అనుబంధం-IV) (రూల్-8(1)]**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్యం క్రింద) వద్ద తగువిధముగా సమోదైనది) (ఇక ముందు "SMHFC"గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదిన జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు (పేర్లు క్రింద తెలుపబడమైనది) అయిన మిమ్మల్ని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే "SMHFC" వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు ఎల్ఎఎన్ | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | LAN :- 605607510572748 1. కొదిరిపాక ఉపేందర్ 2. కొదిరిపాక అరుణ | 149.62 చ.గ.లు లేదా 1346.62 చ.మీ.లలో నిర్మించిన ఆర్‌సిసి ఇంటి భూమితో మరియు 56'-03" రన్నింగ్ ఫీట్స్‌తో ప్రహరీగోడ 200 చ.గ.లు లేదా 167.226 చ.మీ.ల భూమి మొత్తం విస్తీర్ణంలో నెం.5-25 గల ఇంటి యావత్తు. సరిహద్దులు : తూర్పు : 30 అడుగుల గ్రామపంచాయతీ రోడ్, పడమర : కొదిరిపాక దుర్గయ్య ఇల్లు, ఖాళీ భూమి, ఉత్తరం: కొదిరిపాక భాస్కర్ ఇల్లు మరియు ఖాళీ భూమి, దక్షిణం : 30 అడుగుల గ్రామపంచాయతీ రోడ్. | 17.04.2025 15.04.2025 నాటికి రూ.22,11,780.28 (రూపాయలు ఇరవై రెండు లక్షల పదకొండు వేల ఏడు వందల ఎనభై మరియు పైసలు ఇరవై ఎనిమిది మాత్రమే) | 18.07.2025 |
| 2 | LAN :- 605639510761254 1. రావనబోయిన ఐలయ్య 2. రావనబోయిన మాధవి | వరంగల్, సబ్ రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్ అధికార పరిధిలో వరంగల్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ జిల్లా మరియు సిటీ ఎస్ఆర్ఆర్ తోట వద్ద గల 96.72 చ.మీ.లకు సమానమైన 115.69 చ.గ.ల విస్తీర్ణానికి మున్సిపల్ ఇం.నెం.17-2-351/1/ఎ గల ఖాళీ స్థలంతో ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ ఇంటి యావత్తు. సరిహద్దులు : తూర్పు : 5'-0" రోడ్, పడమర : కె. మనోహర్ ఇల్లు, ఉత్తరం : జి.సంపత్ ఖాళీ ప్లాట్, దక్షిణం : ఎ. రాజమౌళి ఇంటి నెం.17-2-351/1. | 17.04.2025 15.04.2025 నాటికి రూ.19,46,015.65 (రూపాయలు పంతొమ్మిది లక్షల నలభై ఆరు వేల పదిహేను మరియు పైసలు అరవై ఐదు మాత్రమే) | 18.07.2025 |
| 3 | LAN :- 606139210851284 & 606139510891046 1. సైదులు నిమ్మన్నగోట్టి 2. నిమ్మన్నగోట్టి భాగ్య | ఎస్ఆర్‌వో ఉప్పల్ క్రింద రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, బోడుప్పల్ గ్రామం మరియు గ్రామ పంచాయతీలో గల 133 చ.గ.లు లేదా 111 చ.మీ.ల విస్తీర్ణం సర్వే నెం.86లో ప్లాట్ నెం.22 యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.123, దక్షిణం : ప్లాట్ నెం.122 భాగము, తూర్పు : ప్లాట్ నెం.115, పడమర : 25'-0" వెడల్పు రోడ్. | 21.04.2025 15.04.2025 నాటికి రూ.13,51,194.76 (రూపాయలు పదమూడు లక్షల యాభై ఒక్క వేల ఒక వంద తొంభై నాలుగు మరియు పైసలు డెభై ఆరు మాత్రమే) | 19.07.2025 |
| 4 | LAN :- 606139511582975 1. శారదా బానోత్ భర్త వెంకటేశ్ నాయక్ బానోత్ 2. వెంకటేశ్ నాయక్ బానోత్ తండ్రి నారాయణ నాయక్ బానోత్ 3. మెక్స్ మార్ట్ ఇంజనీర్స్, ప్రతినిధిగా ప్రొప్రైటర్ శారదా బానోత్ | **భూమి కొరకు షెడ్యూల్ ఆస్తి :** (గతంలో రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, బోడుప్పల్ జి.పి., మియాపూర్ గ్రామం) మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపాలిటీ, మియాపూర్ గ్రామంలో గల సర్వే నం.6లో ప్లాట్ నెం.లు : 49, 50, 51, 52 & 53 లలో 882 చ.గ.లు లేదా 737 చ.మీ.ల విస్తీర్ణం గల ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : పొరుగువారి భూమి, దక్షిణం : 25 అడుగుల వెడల్పు రోడ్, తూర్పు : ప్లాట్ నెం.54, పడమర : 30 అడుగుల వెడల్పు రోడ్. **ప్లాట్ కొరకు షెడ్యూల్ ఆస్తి :** మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, మియాపూర్ గ్రామంలో గల సర్వే నెం.6లో ప్లాట్ నెం.లు : 49, 50, 51, 52 & 53లపై నిర్మించిన 882 చ.గ.ల మొత్తం విస్తీర్ణంలో 12 చ.గ.లు లేదా 10.03 చ.మీ.ల విస్తీర్ణం అవిభాజ్యవాటాతో పాటు 750 చ.అ.ల ప్లింత్ (కామన్ ఏరియా మరియు ద్విచక్ర వాహనము పార్కింగ్‌తో కలిపి) ఏరియాతో కలిగి సాన్వి ఎలైట్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇం.నెం.8-2/2/2, పిటిఐఎన్ నెం.10000008681, నివాసిత ఫ్లాట్ నెం.ఎ5 యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : 6' వెడల్పు కారిడార్, దక్షిణం : 25 అడుగుల వెడల్పు రోడ్ మరియు ఖాళీ ప్రదేశం, తూర్పు : ఫ్లాట్ నెం.ఎ6, పడమర : ఫ్లాట్ నెం.ఎ4. | 21.04.2025 16.04.2025 నాటికి రూ.18,78,340.25 (రూపాయలు పద్దెనిమిది లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల నలభై మరియు పైసలు ఇరవై ఐదు మాత్రమే) | 19.07.2025 |

ప్రదేశం: వరంగల్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ
తేది: 18.07.2025 / 19.07.2025
సం/- అధీకృత అధికారి,
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్



HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

**అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరిచడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ జమాల్ మొహమ్మద్, తండ్రి సలీం మొహమ్మద్, (రుణగ్రహీత), 2. శ్రీ సమ్రీన్ బేగం, భర్త జమాల్ మొహమ్మద్ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇంటి నెం: 13-123/2/ఎ/1, సర్వే నెం.453/ఎ1, ప్లాట్ నెం.21 & 21ఎ, శ్రీ వెంకటేశ్వర కాలనీ, కొత్తకోట టౌన్, వనపర్తి, తెలంగాణ, భారతదేశం -509381. మరియు ఇరువురి నివాసం: ఇంటి నెం: 12-169, కొత్తకోట టౌన్, విద్యాసగర్ కాలనీ, వనపర్తి, తెలంగాణ, భారతదేశం-509381. రుణ ఖాతా నెం. AP/HDB/MBNR/A000001035. | 24/02/2025 Rs.38,48,375/- | 22-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: భాగం-1: తెలంగాణ, భారతదేశం- 509352, వనపర్తి జిల్లా, కొత్తకోట టౌన్, వెంకటేశ్వర కాలనీ వద్ద ఉన్న సర్వే నెం. 453/ఎ1లోని 1260 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో 140 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 21/ఎలోని ఇంటి నెం. 13-123/2/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.21, దక్షిణం: ఇతరుల భూమి తూర్పు: ప్లాట్ నెం.22/ఎ, పశ్చిమం: 15 అడుగుల వెడల్పు రోడ్డు. భాగం-2: తెలంగాణ, భారతదేశం- 509352, వనపర్తి జిల్లా, కొత్తకోట టౌన్, వెంకటేశ్వర కాలనీ వద్ద ఉన్న సర్వే నెం. 453/ఎ1లోని 140 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నెం.21 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.20, దక్షిణం: ప్లాట్ నెం.21/ఎ, తూర్పు: ప్లాట్ నెం.22, పశ్చిమం: 15 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 2 | 1. శ్రీ ప్రవీణ్ కుమార్ చాపాలి, తండ్రి నాగరాజు, (రుణగ్రహీత), 2. 2. శ్రీ.నాగరాజు చాపాలి, తండ్రి భీమప్ప, 3. శ్రీమతి జయమ్మచాపాలి, భర్త నాగరాజు, (సహ-రుణగ్రహీతలు). అందరి నివాసం: ఇం.నెం. 1-1-9/17/బి/5/ఎ/1, మోతీ నగర్, మహబూబ్‌నగర్ పట్టణం మరియు జిల్లా, తెలంగాణ, భారతదేశం- 509001. రుణ ఖాతా నెం.: AP/HDB/MBNR/A000000578. | 18/03/2025 Rs.7,17,222/- | 19-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఎస్ఆర్ఓ మహబూబ్‌నగర్ పరిధిలోని భారతదేశం- 509001, తెలంగాణ, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, మోతీ నగర్ వద్ద ఉన్న 120 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి నెం. 1-1-9/17/బి/5/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.1, దక్షిణం: ప్లాట్ నెం.3, తూర్పు: జె.సురేందర్ ప్లాట్, పశ్చిమం: 20 అడుగుల రోడ్డు. | | |
| 3 | 1. ఆంజనేయులు బెల్దె (రుణగ్రహీత), 2. శ్రీమతి రాణి బెల్దే (సహ రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఎఫ్.నం. 101, డోర్ నం. 4-91/86/101 (మొదటి అంతస్తు) ప్రథమ్ రెసిడెన్సీ ప్లాట్ నం. 63, 64, 80, 81 & 86 సర్వే నం. 11/1, 11/2, 11/3, 11/4, 11/5, 14/14/2, 14/3 మరియు 14/, హైదర్‌షాకోట్ గ్రామం బండ్లగూడ జాగీర్ మునిసిపాలిటీ, గండిపేట మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ, భారతదేశం- 500091. రుణ ఖాతా నెం.: AP/GAJ/GAJL/A000000220 & CO/CPC/CPOF/A000005394. | 29-04-2025 Rs.49,20,987/- | 17-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) వివరణ: షెడ్యూల్ - బి ఆస్తి: ఆం.ప్ర., రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, హైదర్షాకోట గ్రామం & జి.పి. వద్ద ఉన్న సర్వే నెం.లు 11/1, 11/2, 11/3, 11/4, 11/5 మరియు 14/1, 14/2, 14/3, 14/4 లలోని ప్లాట్ నెం.లు 63, 64, 80, 81 & 86లలో "ప్రథమ్ రెసిడెన్సీ"గా పిలువబడే కాంప్లెక్స్‌లోని 30.00 చ.గ.లు లేదా 25.08 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు బాల్కనీలు, కామన్ ఏరియాలు మరియు పార్కింగ్‌తో కలుపుకొని 1053 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగిన మొదటి అంతస్తులోని సగం పూర్తి అయిన ఫ్లాట్ నెం.101 యావదాస్తి. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: డక్ట్ & ఫ్లాట్ నం. 102. దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: మెట్లు & 7' వెడల్పు కారిడార్. పశ్చిమం: ఖాళీ ప్రదేశం. | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 23-07-2025
సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

FEDBANK FINANCIAL SERVICES LTD.
FEDBANK FINANCIAL SERVICES LIMITED
రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నెం. 1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నెం. 71 ఎ, పోవై, పాస్పోలి, ముంబై 400087
డిమాండ్ నోటీస్: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని ("రూల్స్") నిబంధనల క్రింద.
చట్టం క్రింద మరియు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రూల్ 3తో చదువబడు విధంగా సంక్రమించిన అధికారములు వినియోగించుకొంటూ, ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు స్వీకరణ తేది నుంచి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(ల)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీత(ల)ను కోరుతు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు) జారీచేసినారు. రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సర్వీసును నివారిస్తున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా నమ్ముతున్నారు. అందువలన నిబంధనల ప్రకారం డిమాండ్ నోటీసులు అతికించడం మరియు ప్రచురణ ద్వారా దానిని అందజేయుచున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ తెలుపబడినవి.

| LAN/రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ హామీదారు/లు/ చిరునామా |
|---|
| Lan: FEDNIZOHL0500088. 1. శ్రీ గట్ల నవీన్ (రుణగ్రహీత) 2. శ్రీదేవి మెడికల్స్ (సహ-రుణగ్రహీత) 3. శ్రీ గట్ల విజయ్ కుమార్ (సహ-రుణగ్రహీత) 4. శ్రీమతి గట్ల సంగీత (సహ-రుణగ్రహీత) 5. శ్రీమతి సౌజన్య కోడిగంటి (సహ-రుణగ్రహీత) చిరునామా: ఇం.నెం. 11-112/5/డి, ఆదర్శ్ నగర్, భీమ్‌గల్, జిల్లా నిజామాబాద్ - 503307 మరియు: ప్లాట్ నెం. 6 ఎస్.నెం. 1340, భీమ్‌గల్ (గ్రా) & (మం) జిల్లా నిజామాబాద్ 503307. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 15/07/2025. రూ. 14/07/2025 నాటికి రూ. 24,61,573/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల అరవై ఒక వేల ఐదు వందల డెబ్బై మూడు మాత్రమే). ఎన్‌పిఎ తేదీ: 05-07-2025. ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా భీమ్‌గల్, నిజామాబాద్ జిల్లా (టిఎస్), భీమ్‌గల్ టౌన్ మరియు మండలం వద్ద 1374.84 చ.అ.లు లేదా 152.76 చ.గ.లు లేదా 127.70 చ.మీ.ల మొత్తం విస్తీర్ణముతో 9వ బ్లాక్‌లోని సర్వే నెం. 1340లో ఉన్న ఖాళీ ప్లాట్ నెం. 6 పై నిర్మిస్తున్న నూతన ఆర్‌సిసి రూఫ్ నివాస భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం- ప్లాట్ నం.5, దక్షిణం- ప్లాట్ నం.7, తూర్పు- 30-0 వెడల్పు రోడ్డు, పశ్చిమం- ప్లాట్ నం.11 |
| Lan: FEDLBNSTL0490256. 1. మెస్సర్స్ ఎ.ఆర్. రైస్ మెర్చంట్ (రుణగ్రహీత) మరియు ప్రొప్రైటర్ 2. శ్రీ అక్షిత్ రాజ్ గుండు (సహ రుణగ్రహీత) 3. శ్రీమతి బంధేలా నిఖిత (సహ రుణగ్రహీత) చిరునామా: 16-2-751/ఎ-31, కరణ్ బాగ్, సైదాబాద్, సర్కిల్ 25, హైదరాబాద్, తెలంగాణ - 500059 మరియు ఎంబిజి హౌస్ నెం. 49, జిహెచ్‌ఎంసి నెం. 17-1-376/332, సంతోష్ నగర్ హైదరాబాద్- 500059. 2. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం 15/07/2025. 14/07/2025 నాటికి రూ. 25,81,918/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఎనభై ఒక వేల తొమ్మిది వందల పద్దెనిమిది మాత్రమే). ఎన్‌పిఎ తేదీ: 05-07-2025. ఆస్తి వివరణ: హైదరాబాద్, సంతోష్ నగర్ వద్ద ఉన్న 325 చ.గ.లు లేదా 271.70 చ.మీ.ల విస్తీర్ణము గల జిహెచ్‌ఎంసి ఇంటి నంబర్ 49 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం- ఇంటి నంబర్లు 372, 373 మరియు 374/ఇడబ్ల్యుఎస్, దక్షిణం- రోడ్డు, తూర్పు- ఇంటి నంబర్ 48 ఎంబిజి, పశ్చిమం- ఇంటి నంబర్ 50 ఎంబిజి. |

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)ను సమ్మతించవల్సిందిగా మరియు అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని చెల్లింపు వసూలయ్యే తేదీ వరకు వర్తించు వడ్డీ, ఆలస్య చెల్లింపు జరిమాన, బౌన్స్ చార్జీలు, ఖర్చులు, వ్యయాలు మొదలైన వాటితో పాటు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుంచి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా సూచించడమైనది. FEDFINA వారు సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం FEDFINA వద్ద రుణగ్రహీత(ల)చే తనఖాపెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(ల) అయిన స్థిరాస్తి(ల)పై సెక్యూర్డ్ రుణము అని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా తమ రుణ బాధ్యతలను తీర్చడంలో విఫలమైన సందర్భములో, రుణగ్రహీత(ల) రుణ ఖాతాలో ఉన్న బకాయిలను వసూలు చేసుకొనుటకు చట్టం మరియు అందులోని నిబంధనల క్రింద లభించే ఏదేని ఇతర పరిష్కారాన్ని కోరడం ద్వారా లేదా అమ్మకం ద్వారా బదిలీతో సహా అయితే పరిమితం కాకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను FEDFINA వినియోగించుకొనుటకు హక్కు కలిగి ఉంటుంది. అమ్మకం లేదా బదిలీ అమలు చేసే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అటాచ్ చేయుటకు మరియు/ లేదా సీలు వేయుటకు కూడా FEDFINA అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత, FEDFINA రుణగ్రహీత(ల)చే చెల్లించబడే బకాయిలను కవర్‌చేసేందుకు సెక్యూర్డ్ ఆస్తి(ల) విలువ సరిపోయినంతగా లేని సందర్భంలో, మిగిలిన బకాయిలను వసూలుచేయుటకు ప్రత్యేకమైన చట్టబద్ధమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు FEDFINA కలిగియుంది. ఏదేని ఇతర చట్టం క్రింద FEDFINA కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విడిపించుకొనుటకు లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ని గమనించమని రుణగ్రహీత(ల)ను కోరడమైనది మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కు తదుపరి FEDFINA వ్రాత పూర్వక ముందస్తు సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం, లీజు లేదా ఇతర విధంగా (సాధారణ వ్యాపార లావాదేవీలు కాకుండా) వాటిని బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/ నిషేధించబడినారు మరియు పైన తెలిపిన దానిని పాటించకపోతే చట్టంలోని సెక్షన్ 29 క్రింద అది శిక్షించతగు నేరమౌతుంది. డిమాండ్ నోటీసు(ల) కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే వాటిని దిగువ సంతకందారు నుండి తీసుకోవచ్చును.
తేదీ: 23.07.2025. ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN U65922TN2015PLC10093 కార్పొరేట్ కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 8(5) మరియు 9(1) క్రింద రుణగ్రహీతకు స్థిరాస్తి అమ్మకం యొక్క నోటీస్ తేదీ: 22-07-2025
దిగువ వారికి, 1. శ్రీ సుధాకర్ అనంత, ఇం.నెం. 17-100, నల్లవెల్లి రావు, శ్రీ నగర్ కాలనీ, నాగర్ కర్నూల్ టౌన్, నాగర్ కర్నూల్ జిల్లా, టి.జి.-509209. 2. శ్రీమతి. అలివేలమ్మ ఎ, ఇం.నెం. 17-100, నల్లవెల్లి రావు, శ్రీ నగర్ కాలనీ, నాగర్ కర్నూల్ టౌన్, నాగర్ కర్నూల్ జిల్లా, టి.జి.-509209. మరియు సర్వే నెం.112, ప్లాట్ నెం.09, నాగర్‌కర్నూల్ శివారు, నాగర్‌కర్నూల్ టౌన్ & నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ-509209.
విషయం: SARFAESI చట్టం, 2002 క్రింద HHFL ద్వారా సెక్యూర్డ్ ఆస్తి అమ్మకం
రెఫరెన్స్: రుణ ఖాతా నం. AP/HDB/MBNR/A000000450.
డియర్ మేడమ్(లు)/సర్(లు),
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ఇకమీదట సెక్యూరిటైజేషన్ యాక్ట్‌గా పిలువబడును క్రింద రూపొందించిన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్‌లోని రూల్ 2(ఎ) క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట, చెన్నై - 600015, భారతదేశం మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచ్ కార్యాలయం: అశోక్ భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం: 101, మున్సిపల్ నెం: 1-8-271 నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 యొక్క అధీకృత అధికారిగా నన్ను పేర్కొనబడ్డారు ఇకపై సెక్యూర్డ్ క్రెడిటర్ అని పిలువబడును. అందువనలన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(5) మరియు 9(1) ప్రకారం మీకు ఈ నోటీసును ఇందుమూలంగా జారీ చేస్తున్నాను. అదే క్రింది విధంగా ఉంది: -
1. మీకు పంపబడిన దిగువ తెలుపబడిన షెడ్యూల్ ప్రకారం స్థిరాస్తి ('సెక్యూర్డ్ ఆస్తి')కి సంబంధించి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద తేది: 05.04.2024 గల స్వాధీనత నోటీస్‌ను రెఫర్ చేస్తూ, మరియు సదరు స్వాధీనతకు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి యొక్క ప్రముఖ స్థానంలో అతికించబడినది మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI Act) మరియు అందులో ఏర్పడిన రూల్స్‌లోని నిబంధనల క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్లకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) ద్వారా 07-04-2024న వార్తా దిన పత్రికలు అనగా 'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ మరియు నవ తెలంగాణ'లో సదరు నోటీసు ప్రచురించబడింది. 05-07-2024న కోర్టు నియమించిన రిసీవర్ ఆస్తి యొక్క భౌతిక స్వాధీనాన్ని తీసుకున్నారు.
2. మీరు మీ బాధ్యతలను పూర్తిగా విడుదల చేయడానికి HHFL వారికి చెల్లింపు చేయలేదు మరియు అందువలన ...
... అందుకోలేకపోయింది. మీరు మొత్తం బకాయిలు చెల్లించకపోతే మీకు తదుపరి నోటీసు ఇవ్వబడదు మరియు క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని ప్రైవేట్ ఒప్పందం ద్వారా తదనుగుణంగా విక్రయించబడుతుంది. సెక్యూర్డ్ ఆస్తి అమ్మకపు ఆదాయాన్ని సర్దుబాటు చేసిన తర్వాత మీరు HHFL వారికి చెల్లించాల్సిన రుణ మొత్తంలో ఏదైనా లోటు ఉంటే, దానిని మీ నుండి తిరిగి వసూలు చేసుకోబడునని మీకు తెలియజేస్తున్నాము.
స్థిరాస్తి (సెక్యూర్డ్ ఆస్తి) వివరణ: నాగర్‌కర్నూల్ టౌన్ మరియు జిల్లా, నాగర్ కర్నూల్ మండలం, నాగర్‌కర్నూల్ గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 195 చ.గ.లు & 163.44 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం భూమి, సర్వే నెం. 112లోని ప్లాట్ నెం.9లో నూతనముగా నిర్మించిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అనంత వెంకటేశ్వర్లు, పశ్చిమం: ప్లాట్ నెం.10, ఉత్తరం: ప్లాట్ నెం.08, దక్షిణం: 20'0 అడుగుల వెడల్పు రోడ్డు.
ప్రదేశం: నాగర్‌కర్నూల్, తేదీ: 23-07-2025 సం/-(అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
మాధాపూర్ బ్రాంచ్, ప్లాట్ నెం. 38, డోర్ నెం. 1-98/11/3, గ్రౌండ్ ఫ్లోర్, హైటెక్ థియేటర్ రోడ్, అరుణోదయ కాలనీ, మాధాపూర్, హైదరాబాద్-500081, ఫోన్ నెం. 040-23100511. ఇ-మెయిల్: madhapur.telangana@bankofindia.co.in
SARFAESI యాక్ట్
అనుబంధము ఎ
దిగువ నోటీసు 10.07.2025న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపగా బట్వాడా కానందున వారాపత్రికలలో ప్రచురించడమైనది.
దిగువవారికి, (1) శ్రీమతి ఆస్మ బేగం భర్త మొహమ్మద్ పట్రు, ఇం.నెం. 8-823/ఎ, ఐడిపిఎల్ కాలనీ, అజాద్ మోడల్ స్కూల్, దిల్‌ఖుష్‌నగర్, బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ, పిన్‌కోడ్: 500037. (2) శ్రీ మొహమ్మద్ ఆరీఫ్ తండ్రి మొహమ్మద్ మక్బూల్, ఇం.నెం. 8-823/ఎ, ఐడిపిఎల్ కాలనీ, అజాద్ మోడల్ స్కూల్, దిల్‌ఖుష్‌నగర్, బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ, పిన్‌కోడ్: 500037.
సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
1. మీ అభ్యర్థన మేరకు బ్యాంక్ వారు వివిధ క్రెడిట్ సదుపాయాలను మీకు మంజూరు చేసిన వాటి మొత్తం 13.09.2023 నాటికి రూ. 100.00 లక్షలు. ఈ నోటీసు తేదీ నాటికి మాచే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ సదుపాయాల వివరాలను మరియు వాటికి చెల్లించవలసిన బకాయిలను దిగువ తెలియజేయబడినవి.

| సదుపాయ స్వభావము | మంజూరైన పరిమితి | 09.07.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|
| గృహ రుణము | రూ. 100.00 లక్షలు | రూ. 97,65,885.16 + వడ్డీ @ ROI-9.35% |

మొత్తం: రూ. 100.00 లక్షలు రూ. 97,65,885.16 + 09.07.2025 నుండి UCI
2. బ్యాంక్‌చే మంజూరు చెయబడిన పై తెలిపిన క్రెడిట్ సదుపాయాలు దిగువ ఆస్తులు/సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినది (బ్యాంక్‌కు ఛార్జీయందున్న ఆస్తుల/అస్సెట్స్ వివరాలు).
ఆస్తి యొక్క షెడ్యూల్: షెడ్యూల్-ఎ: భూమి యొక్క వివరణ: సంగారెడ్డి జిల్లా (ఇంతకుముందు మెదక్ జిల్లా), రామచంద్రాపురం మం॥, వెలిమేల గ్రా॥లోని భూమి విస్తీర్ణము ఎ. 9.39 1/2 గుంటలు, సర్వే నెం. 143లో ఎ. 2.33 1/2 గుంటలు, సర్వే నెం. 144లో ఎ. 0.05 గుంటలు, సర్వే నెం. 145లో ఎ. 5.04 గుంటలు మరియు సర్వే నెం. 163లో ఎ. 1.37 గుంటల విస్తీర్ణము ...

కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
सिंडिकेट Syndicate
ఎఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752), హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, నెం. 10-3-163 & 10-3-163/ఎ, ప్లాట్ నెం. 85, రైల్ నిలయం ప్రక్కన, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్- 50026, ఇ-మెయిల్ ఐడి: cb2752@canarabank.com, సంప్రదించు నెం.: 040-27725283
Ref: 2752/REC/LAXMI IND/RN/2025-26/SN/07 Date: 07-07-2025
సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను నోటీస్
రుణగ్రహీ/హామీదారులు/తనఖాదారుకు
మెస్సర్స్ లక్ష్మి ఇండస్ట్రీస్ (రుణగ్రహీత) సర్వే నం. 860, ప్లాట్ నెం.2-బి, ఐడిఎ భువనగిరి, భువనగిరి (గ్రా), భువనగిరి (మం), యాదాద్రి భువనగిరి జిల్లా-508116. తెలంగాణ రాష్ట్రం.
శ్రీమతి కుందారపు నాగలక్ష్మి, (భాగస్వామి) భర్త శ్రీ. కె రాజా చారి, ఇం.నెం. 2-3-676/3/152, లలితానగర్ రోడ్ నెం. 9, గ్రీన్‌ల్యాండ్స్ ధాబా ఎదురుగా, నాగోల్, ఎల్‌బి నగర్, రంగా రెడ్డి-500068.
శ్రీ. కుందారపు స్నేహిత్ రాజ్, (భాగస్వామి) తండ్రి శ్రీ. కె రాజా చారి, ఇం.నెం. 2-3-676/3/152, లలితానగర్ రోడ్ నెం. 9, గ్రీన్‌ల్యాండ్స్ ధాబా ఎదురుగా, నాగోల్, ఎల్‌బి నగర్, రంగారెడ్డి-500068.
శ్రీ. కుందారపు రాజా చారి (హామీదారు) తండ్రి శ్రీ. కె సర్వయ్య ఇం.నెం. 2-3-676/3/152, లలితానగర్ రోడ్ నెం. 9, గ్రీన్‌ల్యాండ్స్ ధాబా ఎదురుగా, నాగోల్, ఎల్‌బి నగర్, రంగా రెడ్డి-500068.
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సదరు చట్టముగా రెఫర్ చేయబడును)లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు వినియోగించుకొనుట కొరకు ప్రకటన.
కెనరా బ్యాంక్, ఎఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి (ఇకమీదట సెక్యూర్డ్ క్రెడిటార్‌గా రెఫర్ చేయబడును) SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదువబడు చట్టములోని సెక్షన్ 13(8) క్రింద మీ అందరికీ ఈ నోటీస్ జారీ చేయుటకు చట్టము క్రింద నియమించబడినారు.
సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మొత్తం రూ. 4,30,98,727.34 (రూపాయలు నాలుగు కోట్ల ముప్పై లక్షల తొంభై ఎనిమిది వేల ఏడు వందల ఇరవై ఏడు మరియు పైసలు ముప్పై నాలుగు మాత్రమే) మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించమని రుణగ్రహీత పేరు రుణగ్రహీత/లు మెస్సర్స్ లక్ష్మి ఇండస్ట్రీస్ మరియు తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలుపబడిన పేర్లు) వారికి చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ 06.06.2022న డిమాండ్ నోటీస్ జారీచేయడమైనదని మీ అందరికి విదితమే.
...
బుక్ డెట్స్: సెర్సాయ్ ఆస్తి ఐడి: 200051696055, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఐడి: 400051700207
టైటిల్ హోల్డర్ పేరు: మెస్సర్స్ లక్ష్మి ఇండస్ట్రీస్ ప్రతినిధిగా ప్రొప్రైట్రిక్స్ శ్రీమతి కె నాగలక్ష్మి.
2. తనఖా పెట్టబడిన-స్థిరాస్తుల యొక్క వివరణ: తెలంగాణ- 508116, యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి గ్రామం మరియు మండలం, డాల్ఫిన్ హోటల్ సమీపాన, ఐడిఎ భువనగిరి వద్ద ఉన్న సర్వే నెం.860లోని 2493.87 చ.గ.లు లేదా 2085.20 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.2-బి వద్ద ఉన్న పారిశ్రామిక భూమి మరియు భవనము యావదాస్తి. (భూమి విలువను మాత్రమే అనగా 2333 చదరపు గజాలుగా పరిగణిస్తారు) మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం: 13, దక్షిణం: 100'0" వెడల్పు రోడ్డు, (హైదరాబాద్-వరంగల్ హైవే/సర్వీస్ రోడ్డుకు 200'0" వెడల్పు గల రోడ్డు), తూర్పు: ప్లాట్ నం: 3-ఎ (ప్లాట్ నం: 3-ఎలో పొరుగువారి భూమి), పశ్చిమం: ప్లాట్ నం: 2-ఎ (రాణా రోలింగ్ షట్టర్లు)
తనఖా దస్తావేజు నం. 1068/2001 తేదీ: 12-02-2001
సెర్సాయ్ ఆస్తి ఐడి: 200051699284 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఐడి: 400051703455.
టైటిల్ హోల్డర్ పేరు: మెస్సర్‌స లక్ష్మీ ఇండస్ట్రీస్ ప్రతినిధిగా ప్రొప్రైట్రిక్స్ శ్రీమతి కె నాగలక్ష్మి.సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.
తేదీ: 07-07-2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
सिंडिकेट Syndicate
ఎఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752), హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, నెం. 10-3-163 & 10-3-163/ఎ, ప్లాట్ నెం. 85, రైల్ నిలయం ప్రక్కన, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్- 50026, ఇ-మెయిల్ ఐడి: cb2752@canarabank.com, సంప్రదించు నెం.: 040-27725283
Ref: 2752/REC/ Bheeshma /RN/2025-26/SN/08 Date:16-07-2025
సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను నోటీస్
రుణగ్రహీ/హామీదారులు/తనఖాదారుకు
1). మెస్సర్స్ భీష్మా జ్యూట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధిగా దిగువ తెలుపబడిన డైరెక్టర్లు: నమోదిత కార్యాలయం: ఫ్లాట్ నెం. ఎ 109, ఎ వి ఇన్ఫో ప్రైడ్ 1వ అంతస్తు, ఎదురుగా: సంపూర్ణ హోటల్, ఉప్పల్, మేడిపల్లి తెలంగాణ-500039. మెస్సర్స్. భీష్మా జ్యూట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధిగా దిగువ తెలుపబడిన డైరెక్టర్లు: ఫ్యాక్టరీ చిరునామా: కల్లెం గ్రామం లింగాల ఘనాపూర్ మండలం జనగాం జిల్లా, తెలంగాణ 506201.
డైరెక్టర్ మరియు హామీదారు: శ్రీ టి. శ్రీనివాస్ రెడ్డి తండ్రి శ్రీ టి. నరసింహ రెడ్డి, ఫ్లాట్ నెం. ఎ 109, ఎ వి ఇన్ఫో ప్రైడ్ 1వ అంతస్తు, ఎదురుగా: సంపూర్ణ హోటల్, ఉప్పల్, మేడిపల్లి తెలంగాణ-500 039.
డైరెక్టర్ మరియు హామీదారు: శ్రీమతి టి. రాధా భర్త టి. శ్రీనివాస్ రెడ్డి ఫ్లాట్ నెం. ఎ 109, ఎ వి ఇన్ఫో ప్రైడ్ 1వ అంతస్తు, ఎదురుగా: సంపూర్ణ హోటల్, ఉప్పల్, మేడిపల్లి తెలంగాణ-500 039.
డైరెక్టర్ మరియు హామీదారు: శ్రీ టి.విశ్వత్ రెడ్డి, తండ్రి టి.శ్రీనివాస్ రెడ్డి ఫ్లాట్ నెం. ఎ 109, ఎ వి ఇన్ఫో ప్రైడ్ 1వ అంతస్తు, ఎదురుగా: సంపూర్ణ హోటల్, ఉప్పల్, మేడిపల్లి తెలంగాణ-500 039.
...
3. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేర్ మండలం, కొల్లూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న సర్వే నెం.లు 12/ఎ/6/1 (ఎ. 0.29గుం.లు), 12/ఎ1/1 (ఎ. 0.15గుం.లు) 12/ఎ2/1 (ఎ 0.33 గుం.లు) (మొత్తం వైశాల్యం - 1 ఎ - 37 గుం.లు) లోని భూమి యొక్క ఎంటిడిటిడి యొక్క చట్టబద్ధ తనఖా.
1. ఎస్ఆర్ఓ యాదగిరిగుట్ట వద్ద 27-07-2018 తేదీ గల సేల్ డీడ్ నంబరు 14512/2018 యొక్క కాపీ
2. మా ఎంఓడిటిడి 637/2021, తేది: 31/03/2021 CERSAI వివరాలు:
ఆస్తి ఐడి: 200054469729 సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఐడి: 400054363849
టైటిల్ హోల్డర్ పేరు: తాదూరి శ్రీనివాస్ రెడ్డి, తండ్రి లేట్ నర్సింహా రెడ్డి
సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.
తేదీ: 16-07-2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# సీజన్ ముంచుకొస్తుంది..

## వానాకాలంలో ప్రభలనున్న వ్యాధులు
## పరిసరాల పరిశుభ్రతే ముఖ్యం



**కోదాడ (నినాదం):** ఎండల ముప్పు నుండి కోలుకున్న ప్రజలకు వానాకాలంతో సీజనల్ వ్యాధుల ముప్పు ముంచుకొస్తుంది. వానకాలం రోగాలకు అనుకూల సమయం. ప్రధానంగా పారిశుధ్య నిర్వహణ పరిసరాల ఆపరిశుభ్రతతో పాటు కలుషిత నీటితో ఎక్కువ రోగాలు వస్తూ ఉంటాయి. పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై అంతంత మాత్రమే అవగాహన జిల్లాలో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచిఉంది. ప్రతి సంవత్సరం జూన్ నుండి సెప్టెంబర్ వరకు ప్రజలు సీజనల్ వ్యాదుల బారిన పడుతున్నారు. అప్పటికప్పుడు ఉష్ణోగ్రతలు పెరగడం, వెంటనే భారీ వర్షం కురవడం. లాంటివి వాతావరణంలో మార్పులు, చేర్పులు చోటుచేసుకోవడంతో ప్రజలు వ్యాధుల వారిన పడుతున్నారు. దీంతో రోగులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలి వస్తున్నారు. ఈక్రమంలో ప్రతి రోజు కూడా ఒపి 500 నుండి 1500 వరకు రావడం గమనార్హం. ఆసుపత్రిలో బెడ్లు పేషంట్లతో కిక్కిరిసి పోతున్నాయి. ఇక్కడే కాకుండా ప్రయివేట్ ఆసుపత్రులలో కూడా పలు రోగాలతో ప్రజలు చికిత్స పొందుతున్నారు. దీనికి సీజనల్ వ్యాధులు తోడైతే పరిస్థితి తీవ్రంగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే జిల్లా అధికార యంత్రాంగం సీజనల్ వ్యాధుల నివారణకు ప్రణాళిక సిద్ధం చేస్తుంది. ఇప్పటికే కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సీజనల్ వ్యాధులపై సంబంధిత అధికారులతో ఇటీవలే కలెక్టరేట్ లో విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. వర్షకాలం సీజన్ లో జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణాంతక వ్యాధుల కేసులు నమోదు కాకుండా వైద్యాధికారులు, సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**పారిశుధ్య నిర్వహణ అధ్వానం**
కాగా జిల్లాలోని చాలా గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ అద్వానంగా ఉంది. ప్రధానంగా గ్రామాల్లో సర్పంచ్ ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవి కాలం పూర్తి కావడంతో అజమాయిషీ లోపించి పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దీంతో వీధుల్లో చెత్త చెదారం పేరుకుపోయి మురుగు కాలువలు దుర్గంధం వెదజల్లుతూన్నాయి. అదేవిధంగా కాల్వలోని మురుగునీరు రోడ్ల పై ప్రవహిస్తూ వ్యాధుల వ్యాప్తికి కారణం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ వర్షాకాలం సీజన్ లో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, ఫైలేరియా, టైఫాయిడ్, డయేరియా, వాంతులు, విరేచనాలతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది.

**అపరిశుభ్రత కారణం...**
సీజనల్ వ్యాధులు ప్రబలడానికి ఎక్కువగా అపరిశుభ్రత, కలుషితం నీరే కారణంగా చెప్పొచ్చు. వ్యాధులను అరికట్టేందుకు పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పడం తోపాటు దోమల వ్యాప్తిని నివారణకు క్లోరినేషన్, ఫాగింగ్, డ్రైడే వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. జిల్లాలోని పలు గ్రామాలలో అస్తవ్యస్త డ్రైనేజీలతో ఆపరిశుభ్రత వాతావరణంతో దోమలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులతో పాటు జ్వర పీడితులు సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. కాగ కాగా గత సంవత్సరం విష జ్వరాల బారిన పడిన ప్రజలు అల్లాడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వానకాలం పూర్తయ్యేవరకు సీజనల్ వ్యాధుల ముప్పు ఉన్న క్రమంలో అధికారులు, ప్రజలు ఆప్రమత్తంగా ఉండాల్సి ఉంటుంది. అలాగే గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణకు ట్రాక్టర్లు, మల్టీ పర్పస్ వర్కర్లను నియమించారు. అయినా కూడా మురికినీటి కాలువల పరిస్థితి అద్వానంగా ఉన్నాయి. వర్షాలు సమృద్ధిగా కురిస్తే మురికి నీటి గుంటలు ఏర్పడి దోమలు పెరిగిపోవడంతో సీజనల్ వ్యాధుల వ్యాప్తికి కారణమయ్యే అవకాశం ఉంది.

**చిత్తశుద్ధి ఏది..!**
కాలానికి ముందు సీజన్ వ్యాధులను ఆరికట్టేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం తగ్గుతుంది. ఇది కేవలం కార్యదర్శుల పర్యవేక్షణలోనే పారిశుద్ధ్య పనులు సాగుతున్నాయి. జిల్లాలో ఇప్పటివరకు బోధకాలుతో ఇబ్బంది పడుతున్న పలువురికి రూ.2వేల చొప్పున అందిస్తున్నారు. కాగా చిలుకూరు మండలంలోని బేతావోలు గ్రామంలో వ్యాధులు ఎక్కువగా ప్రభలుతున్నాయి. ఈ గ్రామాన్ని సమస్యాత్మక గ్రామంగా గుర్తించారు. టైగర్ మస్కిటోతో డెంగ్యూ ఎక్కువగా సోకుతుంది. వీటి ప్రభావం ఎక్కువగా పిల్లలు, వృద్దులపై ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. దీని నిర్ధారణ కోసం ఎలిసా టెస్టులు నిర్వహిస్తూ గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్యం చేపట్టి కేసులు నమోదు కాకుండా జాగ్రత్తలు చేపట్టాలని సంబంధిత వైద్యాధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. వచ్చే రెండు నెలలు వర్షాకాలం ముగిసేంత వరకు మరింత అప్రమత్తంగా ఉండాలని వైద్యులు ప్రత్యేకంగా సూచిస్తున్నారు..

**రానున్న ఐదు రోజులపాటు భారీ వర్షాలు...**
రానున్న ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఆహారం, నీటి విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య శాఖ పేర్కొంది. జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని ఆరోగ్యశాఖ సూచించింది. ఒక్కోసారి ఇవి తీవ్రమైన అంటువ్యాధుల లక్షణాలు కూడా మారొచ్చని ఆప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. బయటి వ్యక్తులతో కరచాలనం (హ్యాండ్ షేక్) వీలైనంతగా తగ్గించాలని.. శానిటైజర్ తో చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యారోగ్య శాఖ సూచనలు చేసింది.

# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం..
# ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించాలి


## జిల్లా అడిషనల్ కలెక్టర్ డా. శ్రీజ



**ఖమ్మం,జులై 22(నినాదం):** క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహించాలని జిల్లా ఎడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ అన్నారు. మంగళవారం ఐ.డి.ఓ.సి. ప్రాంగణంలోని ప్రగతి మీటింగ్ హాల్ లో అడిషనల్ కలెక్టర్ డా. శ్రీజ అధ్యక్షతన జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమానులు, చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పి.సి.పి.ఎన్.డి.టి.యాక్ట్, ఎమ్.టి.పి యాక్ట్, బర్త్ %డ% డెత్ రిజిస్ట్రేషన్ యాక్ట్, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ఆసుపత్రుల నిర్వహణ, వైద్యసేవలు, రోగుల భద్రత, రక్షణ, నిర్వహణ, రిజిస్ట్రేషన్ మొదలైన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాలో వైద్య ఆరోగ్య సంబంధిత సేవలను కార్యకలాపాలను బలోపేతం చేయడానికి, అమలు చేయడానికి, కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం, గర్భస్థ పూర్వ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం నకు జిల్లాలో ఛైర్మన్ గా వున్నారని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి స్కానింగ్ సెంటర్‌లో నిబంధనలు అమలవుతున్న తీరును నిరంతరం పరిశీలించాలని ఆమె అన్నారు.గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం-1994, రూల్స్-1996 అమలు గురించి ప్రైవేట్ ఆసుపత్రుల యజమానులకు అవగాహన కల్పించాలని, గర్భస్థ శిశవుగా వున్నపుడు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే పరీక్షలు చేసిన వారికి, చేయించిన వారికి చట్ట ప్రకారం జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరగుతుందని తెలిపారు. ఆసుపత్రులలో 'ఇచట లింగ నిర్ధారణ పరీక్షలు చేయబడవు, సేవ్ గర్ల్ చైల్డ్ ' పోస్టర్లు అందరికి కనపడే విధంగా ప్రదర్శిస్తున్నారా, లేదా అని పరిశీలించాలని అన్నారు. స్కానింగ్ సెంటర్లలో కచ్చితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ధరల పట్టిక, సరైన రికార్డుల నిర్వహణ వుండాలని, ప్రతినెల జరిగే స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపించాలని, ఆన్లైన్ పోర్టల్ లో కూడా నమోదు చేయాలనీ, లింగ నిర్ధారణ, పరీక్షలు చట్ట రీత్యా నేరమని, పుట్టబోయేది ఆడ మగ అని చెప్పడం, సంకేతాలు చూపెట్టడం కూడా నేరమని, జిల్లాలో 0-6 సంవత్సరాల వయసు గల ఆడపిల్లల శాతం క్రమక్రమంగా దిగజారిపోతున్నదని, అందుకు నైతిక, సామాజిక బాధ్యత అందరికి వర్తిస్తుందని, ఆసుపత్రుల నిర్వహణలో నాణ్యత, భద్రత, లైసెన్సులు, ప్రమాణాలు, వ్యర్థాల నిర్వహణ, రోగుల భద్రత, మొదలైనవి చాలా ముఖ్యమైనవని, ఆసుపత్రులు సరైన ప్రమాణాలతో పనిచేస్తున్నాయా, లేవా, నిర్ధారించడానికి నిరంతరం తనిఖీలు చేపట్టాలని, ఆసుపత్రిలో అందించే వైద్య సేవల నాణ్యతలను, వైద్యుల నైపుణ్యతలను, రోగుల సంరక్షణ, చికిత్సా, ఆసుపత్రికి సరైన లైసెన్సులు ఉన్నాయా,లేవా , ఆసుపత్రికి గుర్తింపు వుందా, లేదా, అగ్నిమాపక భద్రత, వ్యర్థాల నిర్వహణ, ఇన్ఫెక్షన్ నియంత్రణ, రోగుల భద్రత వంటి భద్రతా ప్రమాణాలను తనిఖీ చేయాలనీ, ఆసుపత్రిలో ఉత్పత్తి అయ్యే వ్యర్థ పదార్థాలను సరైన పద్ధతిలో నిర్వహించడం, తద్వారా పర్యావరణానికి హాని కలగకుండా చూడటం, రోగులకు సరైన చికిత్స అందించడం, వారి భద్రతను నిర్ధారించడం, ప్రమాదాలు జరగకుండా చూడటం, ఫార్మసీలో మందుల నిల్వ, గడువు తేదీలు, సరైన పద్ధతిలో నిర్వహించబడుతున్నాయా? లేదా? ఆసుపత్రి, క్లినిక్, ల్యాబ్‌లకు సరైన రిజిస్ట్రేషన్ ఉందా, లేదా,వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది హాజరు, పనితీరును తనిఖీ చేయాలని, ఆసుపత్రి యాజమాన్యం ఈ నియమాలను పాటిస్తూ, లోపాలను సరిదిద్దు కోవడం ద్వారా రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని, జిల్లాలో 519 హాస్పటల్స్ రిజిస్ట్రేషన్ అయి వున్నాయని, సాధారణ ప్రసవలు జరిగేలా జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని, వారానికి ఒకసారి ప్రజలకు ఉచిత వైద్య సేవలను శాంతి నిలయం లేదా కర్ణగిరి లలో అందించాలని అన్నారు.ప్రజల నుండి ఎలాంటి కంప్లైంట్స్ లేకుండా పారదర్శకంగా వైద్య సేవలు అందించాలని అడిషనల్ కలెక్టర్ డా. శ్రీజ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. వెంకటరమణ, డా. చందు నాయక్, డా. రామారావు, డా. సుబ్బారావు, డా. బిందుశ్రీ, డెమో సుబ్రహ్మణ్యం, ఐ.ఎం.ఏ. డాక్టర్లు, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమానులు, చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.


# అధిక ధరలకు యూరియా విక్రయిస్తే కఠినచర్యలు

## సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్



**మిర్యాలగూడ జూలై22 (నినాదం):** మిర్యాలగూడ మండల కేంద్రంలోని మిర్యాలగూడ ప్రాథమిక సహకార సంఘం సొసైటీ లా గోదాములను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్క సొసైటీ వారు స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్ ను తప్పకుండా నమోదు చేయాలని అదేవిధంగా రైతుల నుంచి ఆధార్ కార్డు తీసుకొని రైతులకు యూరియా ఇవ్వాలని కోరారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ యూరియా కొరత ఎక్కడ లేదని అన్ని సొసైటీలలో సరిపోను యూరియా ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారన్నారు. యూరియాను ఎమ్మార్పీ ధరలకంటే అధికంగా విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్, మిర్యాలగూడ తాసిల్దార్ సురేష్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోనాల జాతరలో మహిళలందరూ పాల్గొనాలి



**నల్లగొండ ప్రతినిధి జులై 22 (నినాదం):** శ్రీనగర్ పానగల్లు రోడ్ లో గల కాలనీ ముత్యాలమ్మ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాసం బోనాల మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గుండాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా బోనాల జాతర కరపత్రాన్ని విడుదల చేశారు. జూలై 25 నుండి ఆగస్టు 23 వరకు శ్రావణమాసం బోనాలు బెస్త కులం ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని వారు తెలిపారు. ఈ బోనాల్లో భాగంగా ఆగస్టు 10 ఆదివారం నాడు బెస్త కులస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన సూచించారు కార్యక్రమంలో బెస్త సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండాల వెంకటేశ్వర్లు సంఘం మాజీ అధ్యక్షులు సింగం వెంకటేశ్ సంఘం జిల్లా నాయకులు మొగిలిపల్లి కిషన్. పూర్ణచందర్. నరసింహ. గంగావది యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్టచర్యలు

**విజయ డైరీ నీటిసరఫరాకు**
**ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**
**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**
**చేసిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం, జూలై 22 (నినాదం):** పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఎండి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మంగళవారం ఖమ్మం విజయ డైయిరీ యూనిట్ తనిఖీ చేసి,15వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం 1975 లో విజయ డైయిరీ యూనిట్ ప్రారంభమైందని, ప్రస్తుతం ఆ భవనం వెంటనే రెనోవేషన్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విజయ డైరీ యూనిట్ నందు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ద్వారా బయట నుంచి విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, మంచి నీరు కూడా మున్సిపాల్టీ నుంచి సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విజయ డైరీ చుట్టుపక్కల కాలనీలోని డ్రైన్లు సరిగ్గా లేకపోవడంతో వస్తున్నాయని, దీని కోసం డ్రైన్ డైవర్షన్, కాంపౌండ్ వాల్ నిర్మాణంపై కార్యాచరణ చేయాలని మంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో విజయ డైరీ చిల్లింగ్ యూనిట్ల ఆధునీకరణ కోసం కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు.మన రాష్ట్రంలో పాడి ఉత్పత్తులు తగ్గి పోవడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి పాలు తెచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, యూరియాతో తయారు చేసే కల్తీ పాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. జిల్లాలో పాడి పరిశ్రమ పెరగాలని మంత్రి తెలిపారు. విజయ డైరీ ఆధునీకరణ, ఖర్చు తగ్గించి ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,విజయా డెయిరీ సమస్యలపై అధికారులతో సమీక్ష చేస్తామన్నారు. నీటి సరఫరా, సానిటేషన్ పై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. భవనం పాతది కావున, ప్రత్యామ్నాయంగా ఎక్కడికైనా షిఫ్ట్ చేయొచ్చా చూస్తామన్నారు. టైం బాండ్ కార్యాచరణ ప్రణాళిక చేసి విజయా డెయిరీ కి పూర్వ వైభవం తెస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఎండి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాడి, పంట ఉన్న గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయని అన్నారు. పంటతో పాటు పాడి ఉంటేనే మనం గ్రామాలు కళకళలాడుతున్నాయని, ప్రైవేట్ అమూల్, హెరిటేజ్ కంటే మెరుగైన ధరలను విజయ డైరీ ద్వారా పాడి రైతులకు అందిస్తున్నామని, ప్రతి రోజూ 5 లక్షల లీటర్ల పాల సేకరణ చేస్తున్నామని అన్నారు. 10 ఎస్.ఎన్.ఎఫ్ వస్తే 85 రూపాయలు దేశంలో అధిక రేటు అందిస్తున్నామని అన్నారు. ప్రతి రోజూ 50 వేల లీటర్ల పాలు సంక్షేమ శాఖ ద్వారా తల్లులకు, 50 వేల లీటర్ల పాలు పిల్లలకు అందిస్తున్నామని అన్నారు. 20 వేల లీటర్ల పాలు ప్రాసెస్ చేసుకునేలా నూతన ప్లాంట్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. పాత ప్లాంట్ కు నీటి సరఫరా చేయగలిగితే మెరుగ్గా పని చేస్తామని అన్నారు. అనంతరం మంత్రి కొత్తగూడెం ఎస్సీ కాలనీ నందు 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, ఖమ్మం నగరం 15వ డివిజన్ లోని కొత్తగూడెం వెటర్నరీ హాస్పిటల్ రోడ్డు నందు 25 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, విజయ డెయిరీ డిడి రవికుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి శంకుస్థాపనకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం, జూలై 22 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మంగళవారం రఘునాథపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోయటం జరిగింది ఇట్టి కార్యక్రమమునకు గ్రామ సెక్రెటరి అనూరాధ గ్రామ కోపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ తాత రఘురామ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెంటల ప్రసాద్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోయిన వెంకటనరసయ్య, ధర్మసోత్ నరేష్ బానోత్ కృష్ణ చల్ల లక్ష్మయ్య,,జగ్గబోడ ఉపేందర్ విజయ్ నాగెళ్లపాటి నరేందర్, ,ఉపేందర్, గుడిపూడి గోపి, శ్రీను, వీరబాబు ఇట్టి కార్యక్రమమునకు పాలు కొన్నారు.

## దళారుల మాటలు నమ్మొద్దు

**జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్**



**ఖమ్మం, జూలై 22 (నినాదం):** జిల్లాలో కొంతమంది వ్యక్తులు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ లో పనిచేయుటకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆసుపత్రుల నందు కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులను ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని అట్టి వ్యక్తులను, సంస్థలను నమ్మవద్దని, ఎవరూ మోసపోవద్దని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి తెలిపారు. అలాగే ఒక వేళ ఖాళీగా వున్న పోస్టులను నింపితే, ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ అనుమతితో పేపర్ నోటిఫికేషన్ ఇచ్చి అన్ని నియమ నిబంధనలు పాటిస్తూ నియామకాలు జరుపుతామని ఆమె చెప్పారు. అంతే కాని కొంతమంది వ్యకులను, సంస్థలను నమ్మి ఆర్థికంగా నష్ట పోవద్దని, ఏదైనా పోస్టుల వివరాలు గురించి వైద్య ఆరోగ్య కార్యాలయంలో సంప్రదించి తెలుసుకోవాలని, అనవసరంగా మోసపోవద్దని ఆమె తెలిపారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని కుటుంబసభ్యులకు అప్పగించిన 'అన్నం సేవ'



**ఖమ్మం, జూలై 22 (నినాదం):** మతిస్థిమితం లేని వ్యక్తిని వారి కుటుంబ సభ్యులకు అన్నం సేవా సంస్థ నిరాహాకులు అన్నం శ్రీనివాసరావు అప్పగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత డిసెంబర్ 23న ఖమ్మం పట్టణం లాకారం పార్క్ సమీపంలో ఒక 47 సంవత్సరాల వ్యక్తి అర్ధనగ్నంగా ప్రజల మీద రాళ్ళు రువ్వుతూ భయభ్రాంతులకు గురిచేస్తుంటే ఖమ్మం 1వ పట్టణ పోలీసులు అన్నం సేవా ఫౌండేషన్ వారికి సమాచారం అందించగా, అన్నం శ్రీనివాసరావు ఘటనా స్థలానికి వెళ్లి ఆ వ్యక్తిని పట్టుకొని ఆశ్రమానికి తీసుకుని వచ్చి వైద్యం చేయించగా సుమారు 7నెలల తర్వాత కోలుకొని తన పేరు మణి అని, ఊరు విడుతలైపురం , తిరుచిరపలి తమిళ్ నాడు రాష్ట్రం అని తమిళంలో తన వివరాలు తెలుపగా, దాతల సహకారంతో ది:21/07/2025 న ఫౌండేషన్ అంబులెన్స్ లో ఖమ్మం నుండి బయలుదేరి 900కిలోమీటర్లు ప్రయాణించి ది:22/07/2025న అతని స్వస్థలం తమిళనాడు రాష్ట్రంలోని తిరుచిరాపల్లి జిల్లా విడుతలైపురం గ్రామం చేరుకొని అతని భార్య లలిత మరియు కుమారుడు మోహన్ కు అప్పగించడం జరిగింది. కనిపించకుండా పోయిన వ్యక్తి ఒక సంవత్సరం తర్వాత ఇంటికి చేరవేసిన అన్నం శ్రీనివాసరావు ను అతని కుటుంబ సభ్యులు కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు .... ఈ కార్యక్రమంలో అన్నం సేవా ఫౌండేషన్ సభ్యులు మెట్టు బుజ్జిబాబు మరియు లాలయ్య పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో**
**నాణ్యమైన భోజనం అందేలా చర్యలు**
**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి**
**ఇసుక సమస్య లేకుండా చర్యలు**
**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై మంత్రులు**
**నిర్వహించిన వీసిలో పాల్గొన్న కలెక్టర్**



**ఖమ్మం, జూలై 22 (నినాదం):** ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర బీసీ, రవాణా శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు సీఎస్ కే. రామకృష్ణారావులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, వన మహోత్సవం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై మంత్రులు వీడియో సమావేశం ద్వారా సమీక్షిస్తూ కలెక్టర్ లకు పలు సూచనలు జారీ చేశారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద జూలై నెలాఖరు నాటికి నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. 200 కోట్ల ప్రయాణాలు మహిళలు ఉచితంగా బస్సులలో చేసినందున బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్ డిపోలలో, 341 బస్ స్టేషన్లలో సంబరాలు ప్రత్యేక కార్యక్రమంలో నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పిలుపునిచ్చారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, కామేపల్లి, ఇల్లందు, సింగరేణి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక ఇబ్బంది ఉంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సత్తుపల్లి మండలానికి ముల్కలపల్లి నుంచి ఇసుక తెచ్చుకునేలా సమన్వయంతో పని చేస్తామని అన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఖమ్మం జిల్లాలో రెసిడెన్షియల్ విద్యా సంస్థలను మండల ప్రత్యేక అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి భోజనం నాణ్యత ను తనిఖీ చేయాలని అన్నారు. ఒక చెక్ లిస్ట్ ప్రకారం అక్కడ అందించే భోజనానికి మార్కులు అందించాలని, ప్రతి వారం ఈ తనిఖీలపై రివ్యూ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో ఎట్టి పరిస్థితులు బయట ఫుడ్ అనుమతించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులలో త్వరగా పరిష్కరించే వాటికి ప్రాధాన్యత కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఏ రోజుకు ఎన్ని దరఖాస్తులు పరిష్కారం అవుతాయో షెడ్యూల్ తయారు చేయాలని, దీనిపై తహసిల్దార్ లతో ప్రత్యేకంగా వీసీ నిర్వహించాలని కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్, పీడీ హౌసింగ్ ను ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మినహాయించి మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని అన్నారు. వన మహోత్సవం క్రింద జిల్లాలో గుర్తించిన బ్లాక్ ప్లాంటేషన్ స్థలాల లెవెలింగ్, గుంతల తవ్వకం పనులు, అవసరమైన మొక్కలు, స్థానిక ఎమ్మెల్యే,మంత్రి వర్యులచే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నర్సరీలో ఉన్న ఎత్తైన మొక్కల లెక్కలు పక్కాగా తీయాలని అన్నారు. మన దగ్గర ఎన్ని ఎత్తైన మొక్కలు అందుబాటులో ఉన్నాయి, బయట నుంచి ఎంత ప్రొక్యూర్ చేసుకోవాలో రిపోర్ట్ అందించాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కోసం గుర్తించిన స్థలాలలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు.పౌర సరఫరాల శాఖలో గన్ని బ్యాగుల రికన్సిలేషన్ పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన రేషన్ కార్డుల పంపిణీకోసం మంత్రివర్యులు, స్థానిక నాయకుల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు, వైరా, సత్తుపల్లి కు నూతనంగా మంజూరైన ఐటిఐ ఏటీసీ కేంద్రాల నిర్మాణానికి అనువైన స్థలాల ఎంపిక పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి జి. జ్యోతి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, డి.డబ్ల్యూ.ఓ. కె. రాంగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణల నుండి స్మశానవాటికను కాపాడండి



**ఖమ్మం, జూలై 22 (నినాదం):** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని కొత్తగూడెంలో ఆక్రమణకు గురైన స్మశాన వాటికను కాపాడి అందులో మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు వినతి పత్రం అందజేశారు. మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 15వ డివిజన్ కొత్తగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు -ఆక్రమణలకు గురైన స్మశాన వాటికను కాపాడాలని, పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పగడాల మల్లేష్ మాట్లాడుతూ సర్వే నెం 408 లో స్మశానవాటికకు 4.39 ఎకరాలు కేటాయించారని ఆయన తెలిపారు. ఎంత మంది స్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించారని ఆయన అన్నారు. ఆక్రమణ నుంచి స్మశానవాటిక స్థలాన్ని కాపాడి చుట్టూ ఫెన్సింగ్ వేసి -స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఇటీవల కార్పోరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు కొంత మంది కి నోటీసులు ఇచ్చారని తెలిపారు. గతంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి అర్హులైన వారందరికీ ఇంటి నెంబర్లు కేటాయించాలని తెలిపినట్లు మల్లేష్ తెలిపారు. స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి ఇంటి నెంబర్లు కేటాయించి అర్హులైన వారికి ఇందిరమ్మ పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అల్లిపురంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను కొత్తగూడెం, అల్లిపురం ప్రాంతాలకు చెందిన పేదలకు కేటాయించాలని కోరారు. కొత్తగూడెం, అల్లిపురం రోడ్డు -విస్తరణ త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. వితంతు, వృద్ధాప్య పింఛన్ల కోసం పలువురు దరఖాస్తు చేసుకున్నారని ఇప్పటి వరకు మంజూరు చేయలేదని వాటిని మంజూరు చేయాలన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ పథకం క్రింద ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. సిసి రోడ్లు నిర్మించాలని కోరారు. గతంలో కొత్తగూడెం ఒకే డివిజన్ గా ఉందని ఇప్పుడు రెండు డివిజన్లు చేశారని ఒక డివిజన్గానే కొత్తగూడెంను ఉంచాలని మంత్రిని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిశెట్టి రామనాథం, కొత్త గూడెం శాఖ కార్యదర్శి రావుల హన్మంతరావు, 15వ డివిజన్ కార్యదర్శి జొన్నలగడ్డ -వెంకటేశ్వర్లు, బుడిగె వెంకటరమణ, నాగులపల్లి రంగారావు, మాకనబోయిన నాగేశ్వరరావు, బుడిగె వెంకన్న, ముద్రబోయిన అప్పారావు, పి. రామారావు,బంధం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాతో స్వేచ్ఛ వ్యవసాయ వాణిజ్య ఒప్పందం ప్రమాదకరం

**ఖానాపురం హవేలీ మహాసభలో రైతు**
**సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**




**ఖమ్మం, జూలై 22 (నినాదం):** అమెరికాతో స్వేచ్ఛ వ్యవసాయ వాణిజ్య ఒప్పందం భారత రైతాంగం ను అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో కి నెట్టుతుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం సత్తెనపల్లి రామకృష్ణ భవన్ లో ధనియాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం హావేలీ మహాసభ లో సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ అమెరికా ప్రభుత్వ ఆర్థిక మరియు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు కోసం వ్యవసాయ మరియు అనుబంధ రంగాల ఉత్పత్తులను ఏలాంటి సుంకాలు లేకుండా భారత దేశం లోకి దిగుమతులు చేసుకోవాలి ఒత్తిడి చేస్తుందని అందులో భాగంగా భారత వాణిజ్య కార్యదర్శి నేతృత్వంలో అమెరికా తో స్వేచ్ఛ వ్యవసాయ వాణిజ్య ఒప్పందం చర్చలు జరుగుతున్నాయి అని అన్నారు, అమెరికా షరతులకు భారత ప్రభుత్వం అంగీకరించింది అనే మీడియా వార్తలు రైతులను భయాందోళనలకు గురి చేస్తున్నాయి అన్నారు, జన్యు మార్పిడి జీఎం విత్తనాలు, జన్యు మార్పిడి వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతుల వలన ప్రజల ఆరోగ్యం ప్రమాదం లో పడుతుంది అన్నారు, 1995 లో గ్యాట్ ఒప్పందం,డంకెల్ ప్రతిపాదనల పై సంతకం చేసిన భారత ప్రభుత్వం ప్రపంచ వాణిజ్య సంస్థ ( డబ్ల్యూటీఓ) షరతులు అమలుకు ఐదు సంవత్సరాల గ్రేస్ పీరియడ్ తీసుకుంది, 2000 సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చినప్పటికీ వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్యం లోకి అమెరికా సంస్థలు ప్రవేశం లేకుండా భారత ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంది అని , వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతల పై అనేక ఆంక్షలు విధించింది అని ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులతో భయపడి భారత ప్రభుత్వం లోగుబాటు ధోరణితో జీరో శాతం దిగుమతి సుంకం అంగీకరిస్తే భారతదేశంలో వ్యవసాయ దారులు తీవ్రంగా నష్టపోతారు అని ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు లేక రైతులు ఆత్మహత్యలు పెరిగిపోతాయి అని అన్నారు, రైతులు సంఘటిత శక్తి గా ఉద్యమం లో భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, బోడేపూడి వీరభద్రరావు ప్రజా సంఘాల నాయకులు దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య, గాలి వెంకటాద్రి, కత్తుల అమరావతి, పోతురాజు వెంకటి, ధనియాకుల నాగేశ్వరరావు,నల్లమల సత్యనారాయణ, మాచర్ల గోపాల్, గాలి అంజయ్య, వేదగిరి మురహరి, కర్ల వీరస్వామి, కుర్రి రవి, రాచకొండ పున్నారావు తదితరులు పాల్గొన్నారు. మహాసభ అనంతరం ఖానాపురం హవేలి రైతు సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా తోట నాగరాజు, కార్యదర్శిగా జట్లా ఆనందరావు, ఉపాధ్యక్షులుగా పోతురాజు వెంకటి, సహాయ కార్యదర్శిగా ధనియాకుల నాగేశ్వరరావు, కమిటీ సభ్యులుగా కుర్రి వెంకటస్వామి, వెంకన్న, కుర్రి రవి ఎన్నికయ్యారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, జూలై 22 (నినాదం) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధులు, ఎల్.ఆర్.ఎస్ అంశాలపై కలెక్టర్ మంగళవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, వార్డు ఆఫీసర్లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా పై అంశాల అమలు, సాధించిన ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో అలసత్వ వైఖరితో వ్యవహరిస్తున్న ఎంపీడీఓ లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. ఈ తరహా వైఖరిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో లబ్ధిదారుల వివరాలను రెండు రోజుల్లోగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్ లో ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, వారికి ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సుముఖంగా లేని లబ్దిదారుల నుండి లిఖిత పూర్వకంగా లేఖలు తీసుకోవాలని, వారి స్థానంలో అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు జాబితా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలను పాటిస్తూ, అర్హులైన వారికి 15 రోజుల్లోపు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. వర్షాల కోసం ఎదురు చూడకుండా నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని అన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా దోమల నియంత్రణ చర్యలను విస్తృతం చేయాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన పెంపొందించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణ కోసం 24 గంటలు కంట్రోల్ రూమ్

**3 షిఫ్టులలో పని చేసేందుకు సిబ్బంది కేటాయింపు**
**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, జూలై22(నినాదం):** విపత్తు నిర్వహణ కోసం జిల్లా కేంద్రం, కలెక్టరేట్ నందు 1077 టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వర్షాకాలం ను దృష్టి లో వుంచుకొని జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ (గ్రౌండ్ ఫ్లోర్ జి-13) నందు 24 గంటల పాటు జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షణలో, సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో పనిచేస్తుందని, 3 షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. సహా య, సహకారాల కోసం వచ్చిన కాల్ కు అధికారులు వెంటనే స్పందించి, తగు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ అన్నారు. వరదలు, ఇతర విపత్తుల నేపథ్యంలో ఎటువంటి సహాయ, సహకారాలు అవసరం ఉన్నా లేదా ఎవరైనా ఎటువంటి ఆపదలో చిక్కుకున్నా, ఏదైనా ముఖ్యమైన సమాచారం జిల్లా యంత్రాంగానికి అందించాలన్నా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు ఫోన్ చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రోడ్డుపై అడ్డంగా పడిన వృక్షాన్ని.. తొలగించిన గ్రామ యువత



**దమ్మపేట, జూలై 22(నినాదం):** మండల పరిధిలోని అంకంపాలెం గ్రామ సమీపంలో పాల్వంచ వెళ్లే ప్రధాన రహదారిపై వర్షం కారణంగా రోడ్డుపై భారీ వృక్షం అడ్డంగా పడిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గమనించిన స్థానిక యూత్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సోయం చరణ్ గ్రామ యువకులతో కలిసి రోడ్డుపై చెట్టును తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. చెట్టును తొలగించి ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా చేసిన యువకులను స్థానికులు, వాహనదారులు, ప్రయాణికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సహాయంలోనే సంతృప్తి ఉంటుంది

**వైష్ణవి మిల్క్ అధినేత భూతాడ మురళీధర్**



**వైరా, జూలై 22 (నినాదం):** సహాయం చేయడంలోనే జీవితంలో సంతృప్తి ఉంటుందని స్థానిక వైరాలోని వైష్ణవి మిల్క్ ప్రొడక్ట్స్ యజమాని భూతాడ మురళీధర్ తెలిపారు.మంగళవారం వైరా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎల్ నవీన జ్యోతి అధ్యక్షతన జరిగిన బాలికల ఏకరూప దుస్తుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళీధర్ మాట్లాడుతూ ,వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలికలకు తమ సంస్థ ద్వారా ఉచితంగా దుస్తులు పంపిణీ చేయడంలో చాలా సంతోషం ఉన్నదని, ఇతరులకు సహాయం చేయడంలోనే చాలా ఆనందంగా ఉంటుందని తెలిపారు .ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు చక్కగా చదువుకొని కళాశాలకు, కుటుంబానికి మంచి పేరు సంపాదించాలని ,ఈ విద్యా సంవత్సరంలో మంచిగా చదివి అత్యుత్తమ మార్కులు సంపాదించిన ,జిల్లా మరియు కళాశాల విద్యార్థులకు తమ సంస్థ ద్వారా ఉచిత పారితోషకం అందజేస్తామని సభాముఖంగా తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎల్లప్పుడూ తాము సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న బీద విద్యార్థులకు ఉచిత యూనిఫాం గురించి మురళీధర్ ని అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించి సహకారం అందజేసినందుకు తమ కళాశాల తరపున వారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ తమ ప్రభుత్వ జూనియర్ కళాశాలపై చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా దుర్గా లాల్ ,అక్కిరాజు రామారావు , కళాశాల సీనియర్ అధ్యాపకులు వీరాస్వామి, కళాశాల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆంగ్ల అధ్యాపకులు మేదర వెంకట ముత్యం ఆలపించిన గేయాలు అతిథులను మరియు విద్యార్థులను చాలా చక్కగా ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమలలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం




**తిరుమల కార్యాలయాలన్నింటికి ఒకే పరిపాలనా భవనం**

**అలిపిరి వద్ద సదుపాయాల కోసం కమిటీ నియామకం**

**ఒంటిమిట్ట రామాలయంలో నిరంతరాయంగా అన్నప్రసాద వితరణ**

**టిటిడి పలుకీలక నిర్ణయాలు...వెల్లడించిన ఇవో,ఛైర్మన్**

**తిరుమల,జులై 22(నినాదం):** తిరుమలలో రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మించేందుకు.. దీనిపై సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీ వేయాలని నిర్ణయించినట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇవో శ్యామలారావు తెలిపారు. తిరుమలలో అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండేలా పరిపాలనా భవనం నిర్మించాలని నిర్ణయించామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి మంగళవారం సమావేశం అయింది. ఈ సమావేశంలో టీటీడీ పాలకమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాలక మండలిలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు ఛైర్మన్ బార్ నాయుడు, టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -3 నిర్మాణంపై చర్చించామని... కమిటీ- నివేదిక మేరకు ఈ నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సామాన్య భక్తులకు అదనంగా వసతి సదుపాయలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అలిపిరి వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు ఓ కమిటీని నియమించనున్నట్లు ప్రకటించారు. శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఆలయాల నిర్మాణ అధ్యాయనానికి ఓ కమిటీ వేయనున్నట్లు- వివరించారు. శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసే విధంగా కో ఆర్డినేటర్ల నియామకానికి ఆమోదం తెలిపారు. సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదించారు. కల్యాణకట్టల వద్ద పారిశుద్ధం పెంపునకు, తిరుమలలో పరిపాలన భవనాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. పాత భవనాలని తొలగించి వాటి స్థానంలో నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని ఆమోదించారు. ఒంటిమిట్ట ఆలయంలో త్వరలోనే అన్నదానం ప్రారంభించనున్నారు. రూ. 4.7 కోట్లతో అన్నదానం కోసం నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 320 ఆలయాలకు మైక్ సెట్లు- ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 700 మంది వేద పారాయణదారుల నియామకానికి ఆమోదం తెలిపారు. ఇందుకోసం రూ.18కోట్ల నిధులు కేటాయించ నున్నారు. 600 మంది వేద పారాయణదారులకు నిరుద్యోగ భృతి ఇవ్వడానికి ఆమోదించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా ఏపీలోని పలు దేవాలయాల వద్ద భజన మండలాల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ ఈవో శ్యామలరావు పేర్కొన్నారు. ఒంటిమిట్ట రామాలయంలో ఆగస్టు నుంచి అక్కడ మూడు పూటలా భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు. ఏఐ టెక్నాలజీ అమలుకు విధానపరంగా కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని బీఆర్ నాయుడు చెప్పారు. దీన్ని అధిగమించేందుకు రెండు ప్రముఖ సంస్థలు కసరత్తు చేస్తున్నాయన్నారు. త్వరలోనే ఏఐ సాంకేతికత అమలు చేసి భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పిస్తామని తెలిపారు. హిందూయేతర ఉద్యోగులపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని ఆయన చెప్పారు. అన్యమత ఉద్యోగులపై నిఘా పెట్టామని.. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తితిదే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శ్రీవారి దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈవో శ్యామలరావు తెలిపారు. ఎక్కువ సమయం వేచి ఉండకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలిపిరి, శ్రీవారి మెట్టు- నడకమార్గంలో వచ్చేవారికి మెరుగైన వసతులు కల్పిస్తాం. శిలాతోరణం, చక్రతీర్థం సమగ్రాభివృద్ధికి ఆర్కిటెక్చరల్ కన్సల్టెన్సీ నియామకంపై చర్చించాం. వసతి గదుల కోసం వేచి ఉండేవారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం చర్యలు చేపడతాం. తితిదే తరఫున ఆలయాల విస్తరణపై ఆలోచనలు చేస్తున్నాం. శ్రీవారి సేవకు సంబంధించి చాలా సంస్కరణలు తీసుకొస్తున్నాం. డిజిటల్, సోషల్ మీడియా ద్వారా భక్తులకు జరిగే మోసాలను నివారించే అంశంపై చర్చించాం. తితిదేలో 142 మంది కాంట్రాక్ట్ డ్రైవర్లను క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఆమోదానికి పంపాలని నిర్ణయించామని తెలిపారు. తిరుమలలో భక్తుల వేచి ఉండేందుకు అనువైన నిర్మాణాలు ఎలా చేయాలనే దానిపై కన్సల్టెన్సీని నియామకం చేపడతాం అన్నారు. ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన ప్రాంతాల్లో మూడు కేటగిరీల్లో భజన మందిరాలు నిర్మించేందుకు శ్రీవాణి ట్రస్ట్ నిధులు విడుదల చేస్తాం. కడపలో వేల సంవత్సరాల చరిత్ర గల శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని ఈవో తెలిపారు.


HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015,

అనుబంధం-4 స్వాధీనత నోటీస్ (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ తెలిపిన రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు డిమాండ్ నోటీసును జారీ చేసినారు. సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల తర్వాత రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని **భౌతికముగా** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | దరఖాస్తు నెం. రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలు పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం | తేది నాటికి బకాయి మొత్తం | భౌతిక స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ రంజిత్ కుమార్ మద్దాల తండ్రి లేట్. ఆల్బర్ట్ ...రుణగ్రహీత. 2. శ్రీ మోక్ష రాజ్యం మద్దాల ...సహ-రుణగ్రహీత. ఇరువురి నివాసం: డోర్ నెం:- 14-20, క్రిస్టియన్ పేట, గన్నవరం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521101. లోన్ నెం. AP/VWD/VJDA/A000000345. | 16-02-2024, రూ. 6,74,276/- (రూపాయలు ఆరు లక్షలు డెబ్బై నాలుగు వేల రెండు వందల డెబ్బై ఆరు మాత్రమే) | 22-07-2025 Rs.6,67,201/- | 21.07.2025 |
| | ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, గన్నవరం సబ్ జిల్లా, గన్నవరం మండలం, గన్నవరం గ్రామం, గన్నవరం గ్రామ పంచాయతీ, డోర్ నెం. 14-20 సమీపాన ఉన్న ఆర్.ఎస్.నెం. 418/2లోని 77 చ.గ.లు లేదా 64.37 చ.మీ.ల విస్తీర్ణం గల ఆర్‌సిసి భవనము మరియు అన్ని అనుభోగ హక్కులతో పాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 6 అ.ల వెడల్పు మార్గం, పశ్చిమం: ఐదుగు యేసేబు ఆస్తి, ఉత్తరం: కాటం వర్దనం ఆస్తి, దక్షిణం: పంచాయతీ రోడ్. | | | |

ప్రత్యేకించి రుణగ్రహీత/లు/ హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో వ్యవహరించరాదనియూ, మరియు సదరు ఆస్తితో వ్యవహరించినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి చార్జీకి లోబడి ఉండును.

ప్రదేశం: విజయవాడ, తేది: 23-07-2025 సం/- అధీకృత అధికారి- హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున


## పి-4పై ఎపిలో సర్వేకు సిద్ధం

**12 ప్రశ్నలతో వివరాల సేకరణ**

**అమరావతి,జులై 22(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పి-4 కార్యక్రమంపై ప్రత్యేక సర్వే చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 12 ప్రశ్నలతో సర్వే నిర్వహించడానికి సిద్ధం అవుతుంది. గ్రామ వార్డు, సచివాలయ పరిధిలో సర్వే జరగనుంది. కుటుంబంలో ఎంత మంది ఉన్నారు.. ఇతర ప్రాంతాల్లో ఎవరున్నారు అనే అంశంపై సర్వే చేయనున్నారు. ఎన్ని ఆస్తులు ఉన్నాయి, ప్రభుత్వం ఇస్తున్న పథకాల వివరాలపై ఆరా తీసే ఛాన్స్ ఉంది. కారు ఉందా, బైక్, టీవీ, ఫ్రిజ్, భూమి ఉన్నాయా అనే ప్రశ్నలు సర్వేలో అడగనున్నారు. అలాగే, ప్రత్యేక యాప్ సహాయంతో ఏపీ సర్కార్ సర్వే చేస్తుంది. భవిష్యత్ లో ఉద్యోగం కావాలా, బ్యాంక్ లోన్ కావాలా లేదా బిజినెస్ పెట్టుకుంటారా అంటూ ఇలా వివిధ ప్రశ్నలపై సర్వే చేయనున్నారు. వ్యవసాయ రుణాలు, ఆదాయ అభివృద్ధి కోసం ఏం కావాలి అనే అంశంపై కూడా ప్రశ్నించనున్నారు. వచ్చే నెల 5వ తేదీ వరకు సర్వే నిర్వహించనున్న ప్రభుత్వం.. ఆగస్ట్ 15వ తేదీ వరకు బంగారు కుటుంబాల వివరాలను ఏపీ ప్రభుత్వం ప్రకటించనుంది.

# ప్రకాశం జిల్లాలో ఫ్లెక్సీల గొడవ

**హరిహరవీరమల్లుపై బాలినేని ఫ్లెక్సీల తొలగింపు**



**ఒంగోలు,జులై 22(నినాదం):** ప్రకాశం జిల్లా ఒంగోలులో మరోసారి ఫ్లెక్సీల రగడ రచ్చకెక్కింది. డిప్యూటీ-సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన తాజా సినిమా 'హరిహర వీరమల్లు' మూవీ ఫ్లెక్సీలను తొలగించారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ఫోటోలతో హరిహర వీరమల్లు ఫ్లెక్సీలు ఒంగోలులో ఏర్పాటు చేశారు. బాలినేని ఫోటోలతో ఏర్పాటు- చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. ఫ్లెక్సీల తొలగింపును బాలినేని అనుచరులు తప్పుపట్టారు. మున్సిపల్ అధికారుల అనుమతి ఇవ్వటంతో వివాదం సద్దుమణిగింది. తిరిగి ఫ్లెక్సీలను బాలినేని అనుచరులు యధాస్థానంలో ఏర్పాటు చేశారు.అసెంబ్లీ ఎన్నికల అనంతరం వైసీపీకి రాజీనామా చేసిన బాలినేని శ్రీనివాస రెడ్డి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో బాలినేనికి పవన్ పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. బాలినేని జనసేనలో చేరికని గత కొంతకాలంగా టీడీపీ, జనసేన క్యాడర్ వ్యతిరేస్తోంది. పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా జులై 24 రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా తన ఫోటోలతో వీరమల్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీలను తొలగించగా.. మున్సిపల్ అధికారుల అనుమతితో తిరిగి యధాస్థానంలో ఏర్పాటు- చేశారు.

# మద్యనిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి దోపిడీ

**వైసిపి హయాంలో ఏరుల్కె పారిన అక్రమ మద్యం**

**నిధులు దోచుకుని...ప్రజల ప్రాణాలు మింగేశారు**

**రప్పారప్పా అని బెదిరిస్తే..బెదిరే వారు లేరు**

**బదిరింపు రాజకీయాలను జగన్ మానాలి**

**విరీడియా సమావేశంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**



**అమరావతి,జులై 22(నినాదం):** మద్యం నిషేధిస్తామని చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చి ఏం చేశారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం మద్యం ఏరుల్కె పారించిందని ఆరోపించారు. మద్య నిషేధం నినాదంతో అధికారంలోకి వైసీపీ వచ్చిందని.. కానీ ఆ హావిరీని జగన్ మర్చిపోయారని మండిపడ్డారు. అనేక మందికి నాసిరకం మద్యంతో లివర్ దెబ్బ తిని ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు.మంగళవారం పవన్ విరీడియతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలో పవన్ కల్యాణ్ విరీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీ కార్యాలయానికి అనేక మంది బాధితులు వచ్చారని.. ఇప్పుడు మద్యం కుంభకోణంలో అనేక మంది అరెస్టు అవుతున్నారని తెలిపారు. ఒకవైపు నిధులు తినేశారు.. మరోవైపు జనం ప్రాణాలు తీశారని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. అయినా ఇంకా బెదిరింపుల ధోరణితో జగన్, వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని పవన్ కల్యాణ్ ఫైర్ అయ్యారు. ఇటువంటి కాగితపు బెదిరింపులకి ఎవరూ భయపడరని.. ఇలాంటి తాటాకు చప్పుళ్లు చాలా చూశామని హెచ్చరించారు. ఎన్నో పోరాటాలు చేసి ఇక్కడ నిలబడ్డామని... ఇంతటి ప్రజాతీర్పుతో అధికారంలోకి వచ్చామని ఉద్ఘాటించారు. అవినీతి, అడ్డగోలుగా వ్యవహారించి కూడా ఇంకా ఎందుకు అరుస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వారి అరుపులను పట్టించుకోదని చెప్పుకొచ్చారు. వాళ్లు రప్పా రప్పా అంటే తాము మెడలు కోయించు కోవడానికి సిద్ధంగా లేమని హెచ్చరించారు. వాళ్లు కోస్తామంటే తాము మరోవైపు నుంచి మెడ చూపిస్తామా..అని ప్రశ్నించారు. ఇక్కడ ఎవరూ అంత తేలికగా లేరని పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. రాజధాని అమరావతి భూ సవిరీకరణపై తన నిర్ణయాన్నిఇప్పటికే సీఎం చంద్రబాబుకి చెప్పానని.. సీఎం కూడా తన అభిప్రాయంతో ఏకీభవించారని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. అందరిని ఒప్పించి వాళ్లను కూడా భాగస్వాములుగా చేసి ముందుకు వెలుదామని చెప్పానని.. అందుకు సీఎం కూడా ఒప్పుకున్నారని తెలిపారు. మనం అమరావతి ఏకైక రాజధాని అని చెప్పి అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. అందుకనే వివాదాలు చేయకూడదని చెప్పానని అన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమని ఉద్ఘాటించారు. మంచి సినిమా కథలు వస్తే నిర్మాతగా వ్యవహారిస్తానని.. ఈ అంశాలన్నీ కూడా సీఎం చంద్రబాబుకు కూడా చెప్పానని గుర్తుచేశారు. సీఎంకు చెప్పిన అనంతరేమే సినిమాల గురించి నిర్ణయాలు తీసుకున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# త్వరలో ఆడబిడ్డ నిధి పథకం

**ఇచ్చిన హామీ అమలుకు కసరత్తు**

**మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి**



**నంద్యాల,జులై 22(నినాదం):**ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వడివడిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఆడబిడ్డ నిధి పథకాన్ని చంద్రబాబు ప్రకటించారు. ఈ పథకాన్ని కూడా త్వరలోనే అమలు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి మహిళకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఆడబిడ్డ నిధి పథకానికి రూపకల్పన చేశారు. ఈ పథకంలో భాగంగా ప్రతి మహిళకు కూటమి ప్రభుత్వం నెలకు రూ.15000 అందించనుంది. ఈ పథకం ప్రకారం 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న వారికి బ్యాంకు ఖాతాలో రూ.15000 జమ చేయనున్నారు. ఈ పథకంపై మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఆడబిడ్డ నిధిని కూడా త్వరలో ప్రారంభిస్తామని ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆడబిడ్డలకు పెళ్లి, ఉద్యోగం వచ్చే వరకు కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధితో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చెప్పిన మాట చేసి చూపించే వ్యక్తి చంద్రబాబునాయుడు అని అభివర్ణించంచారు. మంగళవారం నంద్యాల జిల్లాలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలను చాలామంది అవహేళన చేశారని... కాని ప్రజలు విశ్వసించారు, గెలిపించారని అన్నారు. దుర్వేసి గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో సుంకులమ్మ గుడిని నిర్మిస్తామని మాటిచ్చారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఏపీలో ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు పూజారికి ప్రతినెల రూ.10 వేలు ఇవ్వనున్నామని ప్రకటించారు. నంద్యాల జిల్లాలో 47 ఆలయాలకు రూ. 43 కోట్లు- కేటాయించామని చెప్పుకొచ్చారు. కాల్వబుగ్గ ఆలయానికి రూ.4కోట్లు- ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల పుస్తకాలపై జగన్ ఫోటో వేయించుకున్నారని విమర్శించారు. రైతుల భూములను ప్రభుత్వ భూమి పేరుతో రుణం తీసుకోవాలని వైసీపీ కుట్ర చేసిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరోపించారు.

## దళిత యువకుడు సుబ్రమణ్యం హత్య కేసు

**విచారణకు ఎస్సీఎస్టీ కోర్టు అనుమతి**

**రాజమహేంద్రవరం,జులై 22(నినాదం):** వైకాపా ప్రభుత్వ హయాంలో హత్యకు గురైన దళిత యువకుడు సుబ్రమణ్యం కేసులో కదలిక వచ్చింది. అప్పట్లో ఈ హత్య సంచలనం రేపింది. వైకాపా నేత అనంతబాబు వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న సమయంలో దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్యకు గురయ్యాడు. ఈ కేసులో తదుపరి విచారణకు రాజమహేంద్ర వరంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు అనుమతి ఇచ్చింది. 90 రోజుల్లో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. 2022 మే 19న కాకినాడలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య జరిగింది. డ్రైవర్‌ను హతమార్చిన వైకాపా నేత అనంతబాబు.. మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఘటన సంచలనం రేపిన సంగతి తెలిసిందే. హత్య తానే చేశానని అనంతబాబు అంగీక రించారని మీడియా సమావేశంలో అప్పటి ఎస్పీ రవీంద్ర నాథ్‌బాబు వెల్లడించారు. అనంతబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి రిమాండ్‌కు పంపారు. తర్వాత మధ్యంతర బెయిల్‌పై విడుదల య్యారు. తమకు న్యాయం చేయాలని.. ఈ హత్య కేసుపై సీబీఐ విచారణ జరిపి, అనంతబాబుపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటు-ంబం కోరింది.

## జిల్లాలు, మండలాల పేర్ల మార్పు

**మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు**

**అమరావతి,జులై 22(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు, పేర్ల మార్పులు, చేర్పుల కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. దీనికి సంబంధించి అధ్యాయనం కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు- చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏడుగురు మంత్రులతో ఉప సంఘాన్ని నియమించింది. మంత్రి వర్గ ఉప సంఘం కన్వీనర్‌గా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో వెల్లడించింది. పరిపాలన సౌలభ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఇక, జిల్లా రెవెన్యూ డివిజన్, మండల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఏపీ ప్రభుత్వం సూచించింది. సరిహద్దులు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సామాజిక, ఆర్థిక, అభివృద్ధి కోసం అంతరాలు లేని విధంగా ప్రాంతాలను నిరేశిరచాలని చెప్పుకొచ్చింది. అలాగే, జనాభా సంఖ్య, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సరిహద్దులు నిర్ణయించాలని తెలిపింది. సరిహద్దులు, పేర్లపై ప్రజలు, ప్రజానిధుల నుంచి వచ్చిన సూచనలు, అభ్యంతరాలనూ పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొనింది.

## క్వార్జ్ కేసులో అక్రమాల పుట్ట

**మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ హస్తం**

**నెల్లూరు, జులై 22(నినాదం):** క్వార్ట్జ్ కుంభకోణం కేసులో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు ఉచ్చు బిగుస్తోంది. విచారణలో వైసీపీ ముఖ్య నేతల భాగోతాలు బయటకొస్తున్నాయి. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ భారీ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మాజీ మంత్రులు అనిల్ కుమార్, కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన బిరదవోలు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో క్వార్ట్జ్ కుంభకోణంలో కీలక వ్యవహారాలని శ్రీకాంత్‌రెడ్డి చెప్పినట్లు- సమాచారం. గూడూరు, సైదాపురం, చిల్లకూరు, వెంకటగిరి ప్రాంతాల్లో అనిల్ కుమార్ బ్యాచ్ వేల కోట్ల రూపాయల్లో మామూళ్ల వసూళ్లకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. అనుమతులు లేకపోయిన టన్ను క్వార్ట్జ్‌కి రూ.7 వేల నుంచి రూ.10వేలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇలా సంపాదించిన అక్రమ సొమ్ముతో మాజీ మంత్రి అనిల్ కుమార్ భాగస్వామ్యంతో పలుచోట్ల స్థిరాస్థి వ్యాపారాలు నిర్వహించాడు శ్రీకాంత్ రెడ్డి. క్వార్ట్జ్ అక్రమ సొమ్ముతో భారీగా భూములు కొనుగోలు చేసి వెంచర్లు, ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు- అధికారులు గుర్తించారు. గూడూరు, చెన్నూరు రోడ్డులో వంద ఎకరాల భూమిలో గ్రీన్ మెడోస్ పేరుతో రియల్ వెంచర్ ఏర్పాటు చేశారు. అలాగే నాయుడుపేట హైవే వెంట 50 ఎకరాల్లో స్వర్ణముఖి స్మార్ట్ సిటీ- పేరుతో రియల్ వెంచర్‌కి తెరదీశారు. హైదరాబాద్‌లోని మణికొండ అల్కాపురి వద్ద హెవెన్లీ హోమ్స్ పేరుతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. అలాగే తుర్కయాంజల్ వద్ద గ్రీన్ మెడోస్ హౌసింగ్ కనస్ట్రక్షన్స్ పేరుతో ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు- పోలీసుల విచారణలో తేలింది.

## మద్యం పేరుతో కోట్లు వెనకేసుకుంటున్నారు



**తిరుపతి,జులై 22 (నినాదం):** మద్యం కుంభకోణం పేరుతో అక్రమ అరెస్టులకు కూటమీ ప్రభుత్వం పాల్పడుతొందని వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. చంద్రబాబు మీదా ఏ సెక్షన్ లు అయితే పెట్టారో వాటినే వైసిపి నేతలపై పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మద్యం స్కాం ఎక్కడ బయట పడుతుందనే భయంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం సూమారు 4 వేల మద్యం షాపులను టీడీపీ, జనసేన పార్టీ నేతలకు ఇచ్చారు.. నెలకు రూ. 3 వేల కోట్లను కూటమి ప్రభుత్వ బిగ్ బాస్ లకు మూడుపులు చేరుతున్నాయి.. 14 శాతం కమీషన్ పెంచి షాపుల నుంచి 8 వేల కోట్ల రూపాయలు సేకరించి మూడుపులు రూపంలో ప్రభుత్వ బిగ్ బాస్ కు చేరుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి బాటిల్ కు 10 నుంచి 20 రూపాయల వరకు అధికంగా అమ్ముకుంటూ డబ్బుల దాచుకుంటున్నాని భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. అయితే, ఏ మద్యం తాగినా ఆరోగ్యానికి హానికరమే.. ప్రభుత్వం అమ్ముతున్న రూ. 99లకే చీప్ లిక్కర్ బాటిల్ తో తీవ్రమైన అనారోగ్యాలు వస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే భూమన అన్నారు. రాష్ట్రంలో మద్యం ఎరులా పారుతున్న ప్రభుత్వానికి మాత్రం ఆదాయం రాలేదు.. ఆ ఆదాయన్ని బిగ్ బాస్ జేబులో వేసుకుంటున్నారు.. వైసీపీ ప్రభుత్వం హయంలో మద్యం పాలసీతో ప్రజలకు ఎంతో మేలు జరిగింది.. వైసీపీ హయంలో ఏ ఒక్క తాగుబోతు ప్రజలకు ఇబ్బంది కలిగించలేదు.. కూటమి ప్రభుత్వంలో ఏకంగా తిరుమలలోనే మద్యం తాగుతున్నారుని ఆరోపించారు. వైసీపీ హయంలో మద్యంలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు అని వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి వెల్లడించారు.

# కురళ కాంగ్రెస్‌లో థరూర్ వివాదం

**ఆయనను దూరం పెట్టామన్న మురళీధరన్**

**ఏ అధికారంతో ఈ ప్రకటన చేశారంటూ శశిథరూర్ ఎదురుదాడి**



**తిరువనంతపురం,జులై 22(నినాదం):** కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కు సొంత పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఓ రకంగా ఆయనను దూరం పెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. కాంగ్రెస్ వైఖరికి భిన్నంగా వెళ్తున్న తిరువనంతపురం ఎంపీ శశథరూర్‌కు, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ- మాజీ అధ్యక్షుడు కె.మురళీధరన్ కు మధ్య మాటలు తూటాలు పేలుతున్నాయి. జాతీయభద్రత విషయంలో పార్టీలకు అతీతంగా స్పందించాలంటూ శశిథరూర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై మురళీధరన్ గత ఆదివారంనాడు ఘాటుగా స్పందించారు. అతన్ని పార్టీ కార్యకలాపాలకు దూరం పెడుతున్నామంటూ కాంగ్రెస్ కు చెందిన మరోనేత మురళీధరన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన క్రమంలో తాజాగా థరూర్ స్పందిస్తూ.. అలా చెప్పడానికి ఆయనకు పార్టీలో ఏ అధికారం ఉందని ప్రశ్నించారు. మురళీధరన్ వ్యాఖ్యలపై విలేకరులు ప్రశ్నించగా.. థరూర్ స్పందిస్తూ.. ఇలాంటి వాదనలు చేయడానికి వారి వద్ద ఎలాంటి ఆధారం ఉందని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు చేస్తున్నవారికి పార్టీలో ఏ అధికారం లేదంటూ మురళీధరన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. పలువురు ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని, వాటిన్నింటికీ స్పందించాల్సిన అవసరం తనకు లేదన్నారు. వేరేవాళ్ల ప్రవర్తన గురించి తనను అడగొద్దని. తన గురించి మాత్రమే మాట్లాడతానని వ్యాఖ్యానించారు. పార్టీ ప్రయోజనాల కంటే దేశానికే ప్రాధాన్యం ఇవ్వాలని థరూర్ పలుమార్లు ఉద్ఘాటించారు. దీనిపై మురళీధరన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. శశిథరూర్ తన తీరు మార్చుకునే వరకు తిరువనంతపురంలో నిర్వహించే పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించబోమన్నారు. మాతో కలిసి లేరు కాబట్టి.. ఆయన్ను బహిష్కరించే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని తెలిపారు. కేరళలోని యూడీఎఫ్ నేతల్లో సీఎం అభ్యర్థిగా శశిథరూర్ వైపే మొగ్గు ఉందంటూ ఓ సర్వేకు సంబంధించిన పోస్టుపైన మురళీధరన్ గతంలోనూ విరుచుకుపడ్డారు. కొచ్చిలో ఓ హైస్కూలు విద్యార్థి అడిగిన ఒక ప్రశ్నకు శశిథరూర్ సమాధానమిస్తూ, మన సాయుధ దళాలకు, మన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం సరైనదేనని తాను నమ్మడం వల్ల అనేక మంది తనను విమర్శించారని, అయితే తన వైఖరి సరైనదేనని నమ్మి దానిపై నిలబడ్డానని చెప్పారు. రాజకీయాలు అంటేనే పోటీ- అని, తనలాంటి వాళ్లు పార్టీని గౌరవిస్తారని, అయితే జాతీయ భద్రత విషయానికి వచ్చేసరికి మనం ఇతర పార్టీలతో కలిసి పనిచేయాల్సిన అవసరం వస్తుందని అన్నారు. అలాంటి సందర్భాల్లో ఒక్కోసారి పార్టీలు దానిని అవిధేయతగా భావిస్తుంటాయని, అదే పెద్ద సమస్య అని అన్నారు. జాతీయ భద్రతకు తాను ఎప్పుడూ తొలి ప్రాధాన్యతనిస్తానని, ఏ రాజకీయ పార్టీ అయినా దేశాన్ని మెరుగుపరచాలనే కోరుకుంటు-ందని చెప్పారు. సిద్ధాంతాల పరంగా పార్టీల మధ్య వైరుధ్యాలు ఉన్నా సురక్షితైన భారత్‌కు అవన్నీ కట్టుబడి ఉండాలన్నారు. జాతీయ ఐక్యతకు రాజకీయాలు అడ్డుకారాదని అన్నారు.

## మతి భ్రమించి మాట్లాడుతున్న వైకాపానేతలు

**-రోజా తదితరులపై మండిపడ్డ మంత్రి అనగాని**




**అమరావతి,జులై 22(నినాదం):** వైస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజాతో పాటు- వైసీపీ నేతల మతిభ్రమించి మాట్లాడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. కొందరు చరిత్ర హీనులు ఉంటారు.. వారి గురించి మాట్లాడి నా స్థాయిని దిగజర్చుకోలేను అని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి నిజంగా ప్రజాహితం కోరితే అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని అడిగారు. ఇక, ప్రశ్నించడానికి ఏమీ లేదు కాబట్టే జగన్ రెడ్డి అసెంబ్లీకి రావడం లేదన్నారు. మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత 13 నెలల కాలంలో 56 సార్లు క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చారు అని మంత్రి అనగాని పేర్కొన్నారు. ఇక, వైఎస్ జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఐదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా ప్రజల వద్దకు రాలేదు అని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో అల్లర్లు సృష్టించటానికి పర్యటనలు చేస్తున్నాడు అని ఆరోపించారు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తిని పరామర్శించేందుకు వచ్చి మరో ముగ్గురిని చంపేశాడు.. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులపై ఏం మాట్లాడాలో తెలియక వైసీపీ నేతలకు మతిభ్రమించింది.. వై నాట్ 175 అని 11 సీట్లకు పడిపోయారు.. ఇప్పుడు మేము గెలిస్తే.. బతికితే చాలు అని అంటు-న్నారు.. ఇంకో వందేళ్లయినా వైసీపీ పార్టీని ప్రజలు నమ్మేస్థితిలో లేరు అని అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు.

## శేషప్రశ్నగా ధన్‌ఖడ్ రాజీనామా వ్యవహారం!

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే..అనూహ్యంగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడం సహజంగానే ఆశ్చర్యాన్ని కలిగించడమే కాకుండా...అనుమానాలను రేకెత్తించింది. బెంగాల్ గవర్నర్‌గా ఆయన పనితీరును ప్రశంసించిన మోదీ అనూహ్యంగా ఆయనను ఉపరాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారు. వెంకయ్యనాయుడు పదవీకాలం ముగియగానే పొడిగించమో లేదా..రాష్ట్రపతిగా ప్రమోషన్ ఇవ్వడమో జరుగుతుందని అంతా అనుకున్నారు. అయితే అవేవీ జరగ లేదు. మోదీ అధికారంలోకి వచ్చిన తరవాత అన్నీ అనూహ్యాలే జరుగుతున్నాయి. అద్వానీని రాష్ట్రపతిని చేస్తారని అంతా భావించారు. బిజెపి శ్రేణులు గట్టిగా నమ్మారు. కానీ రామ్‌నాథ్ కోవింద్‌ను తెరపైకి తెచ్చి అద్వానీని అవమానించారు. ఈ దేశానికి ప్రధాని కావాలని గట్టిగా నమ్మి పార్టీ కోసం కృషి చేసిన అద్వానీకి మోదీ అడ్డుపడ్డారు. అతరవాత రాష్ట్రపతిని చేస్తారని అనుకుంటే...అప్పుడు కోవింద్ తెరపైకి వచ్చారు. ఇక అద్వానీ శకం ముగిసింది. మురళీమనోహర్ జోషి శకం ముగిసింది. పాతతరంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే ఇప్పుడు మోదీ ప్రభుత్వంలో ఉన్నారు. వెంకయ్యనాయుడును పార్టీ నుంచి తప్పించే క్రమంలో ఉపరాష్ట్రపతిని చేసి, ఆ తరవాత ఆయనను ఇంటికే పరిమితం చేశారు. ఇప్పుడు ధన్‌ఖడ్ రాజీనామా కూడా అనూహ్యమే అయినా మోదీ వ్యూహం ఇందులో ఉండవచ్చు. పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కావడం, తొలిరోజే అనూహ్యంగా విపక్షాలు వివిధ అంశాలపై చర్చకు పట్టుబట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో ఎందుకు రాజీనామా చేశారన్న ప్రశ్న ఉదయిస్తోంది. అయితే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజీనామాను ఆమోదించారు. ఈ మేరకు ఫైల్‌పై సంతకం చేశారు. కాగా, గత రాత్రి అనూహ్యంగా జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతో పదవి నుంచి వైదొలుగుతున్నట్లు పేర్కొన్నారు. కానీ, ఈ రాజీనామాకు అసలు కారణం అనారోగ్యం కాదని పలువురు రాజకీయ నేతలు అంటున్నారు.

సంపాదకీయం



పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడంపట్ల రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఉపరాష్ట్రపతి రాజీనామాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. ఉపరాష్ట్రపతి సహా వివిధ హోదాల్లో దేశానికి సేవ చేసేందుకు ధన్‌ఖడ్‌కు అనేక అవకాశాలు లభించాయని, ఆయన మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు- పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఎ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే మరో రెండేండ్ల పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎందుకిలా అన్న చర్చ సాగుతోంది. 2022లో ఎన్డీయే తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ కావడంతో ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. విపక్ష అభ్యర్థి మార్గరెట్ అల్వాపై విజయం సాధించి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 710 ఓట్లకుగాను 528 ఓట్లు గెలుచుకుని 1997 తర్వాత అత్యధిక ఓట్లతో ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన మూడో వ్యక్తి ధన్‌ఖడ్. అంతకుముందు 1969లో రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకు వీవీ గిరి, 1987లో రాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో ఆర్ వెంకటరామన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. కానీ అలాంటిదేమీ లేకుండానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం ఢల్లీ రాజకీయాలలో ఆసక్తికరంగా మారింది. ఓ న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభించడం, కేంద్ర ప్రభుత్వంతో వివాదం, రాజ్యసభలో జరిగిన కొన్ని సంఘటనలు దన్‌కడ్ రాజీనామా వెనక ఉన్నాయని చెబుతున్నారు. ఈ నిర్ణయం ప్రస్తుతం దేశ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ యశ్వంత్ వర్మ అనే న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభ్యం కావడంతో ఈ వివాదం మొదలైంది. ఈ సంఘటన తర్వాత విపక్ష పార్టీలు రాజ్యసభ లో జస్టిస్ వర్మను తొలగించేందుకు ఒక నోటీసును ప్రవేశపెట్టాయి. రాజ్యసభ అధ్యక్షుడిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ ఈ నోటీసును ఆమోదించి, రాజ్యసభ కార్యదర్శికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చర్య కేంద్ర ప్రభుత్వానికి నచ్చలేదని తెలుస్తోంది. విపక్షాలు ప్రవేశపెట్టిన ఈ నోటీసును ఆమోదించడం ద్వారా, న్యాయవ్యవస్థలో అవినీతిపై కేంద్రం నేరుగా చర్యలు తీసుకునే అవకాశాన్ని ధన్‌ఖర్ తప్పించారని కేంద్రం భావించినట్లు సమాచారం. ఈ విషయంపై కేంద్రంతో విభేదాలు వచ్చాయని పుకార్లు కూడా వచ్చాయి. ఈ సంఘటన తర్వాత ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చే ప్రయత్నాలు మొదల య్యాయని తెలిసింది. ఆరు నెలల క్రితం కూడా విపక్షాలు ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చాయి. అయితే, ఈసారి కేంద్రం నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా, ధన్‌ఖర్ అవమానకరమైన అవిశ్వాస తీర్మానానికి బదులు రాజీనామా చేయడాన్ని ఎంచుకున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని సోమవారం రాత్రి 9:25 గంటలకు ఉప రాష్ట్రపతి అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా లేఖను పోస్ట్ చేశారు. తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం రాజీనామా చేస్తున్నట్లు- లేఖలో తెలిపారు. ఇది వెంటనే అమల్లోకి వచ్చేలా భారత ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని చెప్పారు. ఈ క్రమంలో తన పదవీ కాలంలో సహకరించిన వారికి ధన్‌ఖడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ప్రధాన మంత్రి, రాజ్యసభ సభ్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఇవన్నీ బయటకు కనిపిస్తున్న కారణాలే అయినా ఇంకా ఇతరత్రా ఏ కారణాలు ఉన్నాయన్నది కాలక్రమంలో తెలుస్తుంది. అయితే ధన్‌ఖడ్ మోడీకి ఇష్టమైన వ్యక్తిగా అనూహ్యంగా దూసుకుని వచ్చి..అంతే అనూహ్యంగా రాజీనామా చేసి వెళ్లిపోవడమనే చర్య మాత్రం అనుమానాలను రేకెత్తిస్తూనే ఉంటుంది.

# ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ చర్చ

### అనూహ్య రాజీనామాకు కారణాలపై ఆరా - లోతైన కారణాలు ఉంటాయని జైరామ్ రమేశ్ అనుమానం

**న్యూఢిల్లీ, (నినాదం):**
ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఎవరికి తోచిన విధంగా వారు విశ్లేషణలు చేస్తున్నారు. ఇంత సడన్‌గా ఎందుకు రాజీనామా నిర్ణయం తీసుకున్నారని ఆరా తీస్తున్నారు. ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామాపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తం చేసింది. అనారోగ్య కారణాలతో వైదొలుగుతున్నట్లు ఆయన చెప్పినప్పటికీ.. అది కారణం కాకపోవచ్చని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ధన్‌ఖడ్ సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు బిజినెస్ అడ్వైజరీ కమిటీకి అధ్యక్షత వహించారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి కిరణ్ రిజిజుతో సహా పలువురు దీనికి హాజరయ్యారు. చర్చ అనంతరం సాయంత్రం 4.30కు మళ్లీ సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. అయితే, మరోసారి భేటీకి రిజిజు, నడ్డా రాలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ధన్‌ఖఢ్ మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేశారు. దీన్ని బట్టి సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 4.30 మధ్య ఏదో పెద్ద విషయమే జరిగిందని జైరామ్ రమేశ్ అనుమానం వ్యక్తం చేశారు. రిజిజు, నడ్డా ఉద్దేశపూర్వకంగానే సమావేశానికి గైర్హాజరయ్యారు. ఈక్రమంలోనే ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ధన్‌ఖఢ్ ప్రకటించారు. ఆరోగ్య కారణాల దృష్ట్యా ఇలా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దాన్ని మనం గౌరవించాలి. కానీ, అందుకు చాలా లోతైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోందని రమేశ్ రాసుకొచ్చారు. తన పదవీకాలంలో రైతుల సంక్షేమంపై ధన్‌ఖఢ్ నిర్భయంగా మాట్లాడేవారని రమేశ్ పేర్కొన్నారు. ప్రజాజీవితంలో న్యాయపరమైన జవాబుదారీతనం, సంయమనం గురించి గట్టిగా మాట్లాడారన్నారు. ఆయన నిబంధనలు, ప్రొటోకాల్‌కు కట్టుబడి ఉన్నారన్నారు.

సోమవారం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలైన సంగతి తెలిసిందే. తొలి రోజు కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖఢ్ రాత్రి అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. ఈ క్రమంలోనే ఆయన వైదొలగాలని నిర్ణయించుకోవడం అనుమానాలను కలిగిస్తోంది. ధన్‌ఖఢ్ రాజీనామాతో రాజ్యసభ సమావేశాలను ప్రస్తుతానికి డిప్యూటీ- ఛైర్మన్‌గా ఉన్న జేడీయూ నేత హరివంశ్ నడిపించనున్నారు. ఉదయం నుంచి ఎగువసభను సజావుగా నడిపించిన ఆయన రాత్రికి తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ముర్ముకు పంపారు. దీంతో ఆయన రాజీనామాపై ప్రస్తుతం తీవ్రంగా చర్చ నడుస్తోంది. అనారోగ్య కారణాలతో పదవి నుంచి దిగిపోతున్నట్లు- ధన్‌ఖడ్ చెప్పినప్పటికీ.. ఆయన రాజీనామాపై ప్రతిపక్ష పార్టీలు అను



మానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఆరోగ్య కారణాలతోనే పదవి నుంచి దిగిపోతున్నట్లు- చెప్పారని.. దాన్ని మనం గౌరవించాలని జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా ఆయన రాజీనామా వెనుక ఏదో లోతైన కారణమే ఉందని అనుమానం వ్యక్తం చేశారు.

## ఆదిలాబాద్ జిల్లాకు విశ్వవిద్యాలయం... ఒక ఆకాంక్ష, ఒక అనివార్యం

తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, తన ప్రత్యేక భౌగోళిక, సాంస్కృతిక వారసత్వంతో పాటు, విద్యా దేవత శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి కొలువై ఉన్న పుణ్యభూమి. అయితే, దశాబ్దాలుగా ఈ ప్రాంతం ఉన్నత విద్యావకాశాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ఎదుర్కొంటోంది. ఇది కేవలం ఒక ప్రాంతీయ సమస్యగా కాకుండా, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి, జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణం, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని బడుగు, బలహీన వర్గాలు, ఆదివాసుల ఆత్మగౌరవానికి సంబంధించిన కీలక అంశంగా పరిగణించాలి. ఉన్నత విద్య అందుబాటులో లేకపోవడం వల్ల ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు, ముఖ్యంగా ఆదివాసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అపారమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉన్నత చదువుల కోసం ఇతర జిల్లాలకు, నగరాలకు వెళ్లడం వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతోంది. ప్రయాణ ఖర్చులు, వసతి, ఇతర జీవన వ్యయాలు గ్రామీణ, పేద కుటుంబాలకు పెనుభారంగా మారి, చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారు. నిర్మల్ జిల్లా పాలకుల నిర్లక్ష్యం వల్ల, ఉన్నత విద్య బడుగు బలహీన వర్గాలకు అందనంత దూరంలో కనుమరుగవుతోంది. ఇది కేవలం ఆర్థిక భారం మాత్రమే కాదు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఇతర విశ్వవిద్యాలయాల్లో చేరడం వల్ల, వారి మేధస్సు, నైపుణ్యాలు స్థానిక అభివృద్ధికి కాకుండా ఇతర ప్రాంతాలకు ఉపయోగపడుతున్నాయి. ఇది జిల్లాకు ఉండాల్సిన మానవ వనరుల సంపదను కోల్పోవడానికి దారితీస్తోంది. ఉన్నత విద్యా సంస్థల లేమి పరిశోధన, ఆవిష్కరణలకు అడ్డుకట్ట వేస్తోంది. స్థానిక సమస్యల పరిష్కారానికి, వనరుల సద్వినియోగానికి అవసరమైన నూతన ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం లేదు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల ప్రత్యేకతలు, సంస్కృతి, భాష, జీవన విధానాలపై పరిశోధనలు జరగకపోవడం వల్ల అవి అంతరించిపోయే ప్రమాదం ఉంది. స్థానికంగా ఉన్నత విద్య లేకపోవడం వల్ల స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు తక్కువగా లభిస్తున్నాయి. ఇది నిరుద్యోగానికి, యువతలో అసంతృప్తికి దారితీస్తోంది. ఆదివాసీ, బహుజన యువతకు విద్య ద్వారా లభించాల్సిన అవకాశాలు దూరమవుతున్నాయి. రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలు విద్యాపరంగా అభివృద్ధి చెందుతుండగా, ఆదిలాబాద్ వంటి జిల్లాలు వెనుకబడిపోవడం ప్రాంతీయ అసమానతలను పెంచుతోంది, ఇది బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తోంది. ఒక విశ్వవిద్యాలయం కేవలం విద్యను అందించే కేంద్రం మాత్రమే కాదు. అది జ్ఞాన ఉత్పత్తి కేంద్రం; పరిశోధనలు, కొత్త ఆలోచనల ద్వారా జ్ఞానాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఆధునిక అవసరాలకు తగిన నైపుణ్యాలను విద్యార్థులకు అందిస్తుంది. ఇది ప్రాంతీయ అభివృద్ధికి ఊతమిస్తుంది; స్థానిక ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తుంది, ఉద్యోగాలను సృష్టిస్తుంది. ముఖ్యంగా గిరిజన యువతకు స్థానికంగా నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం కల్పిస్తుంది. విశ్వవిద్యాలయం సామాజిక చైతన్యాన్ని పెంచుతుంది; చర్చలు, మేధోమథనం ద్వారా సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తుంది. ఇది సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తుంది; స్థానిక గిరిజన కళలు, సంస్కృతి, భాష, చరిత్రపై పరిశోధనలు చేసి వాటిని పరిరక్షిస్తుంది. ఇది వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటుతుంది. గిరిజన విద్యార్థులు తమ సొంత సంస్కృతి, చరిత్రను అధ్యయనం చేయడానికి, దానిని భవిష్యత్ తరాలకు అందించడానికి ఈ విశ్వవిద్యాలయం ఒక వేదిక అవుతుంది. ఆదిలాబాద్ జిల్లాకు విశ్వవిద్యాలయం అనే డిమాండ్ నేటిది కాదు, దశాబ్దాలుగా ఇది ఒక ఆకాంక్షగా కొనసాగుతోంది. 2009లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి నిర్మల్ పీజీ కళాశాలను శ్రీ జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించడానికి నిధులు మం జూరు చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం. అయితే, దురదృష్టవశాత్తు, ఆయన అకాల మరణం, తదనంతర స్వార్థ రాజకీయాలు ఈ ఆశలను అడియాశలు చేశాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత, ఈ డిమాండ్ మళ్లీ తెరపైకి వచ్చింది. అయితే, స్థానిక నాయకుల ఒత్తిడితో స్థలం మార్చడం, ఆపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (UGC) నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వల్ల ప్రతిపాదన వెనక్కి పంపబడింది. ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాదు, స్థానిక ప్రజల ఆకాంక్షలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం. పదేళ్ల కాలంలో రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడినా, ఒక్క ప్రభుత్వ విశ్వవిద్యాలయం కూడా ఏర్పాటు కాకపోవడం ప్రభుత్వాల చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తోంది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా పర్యటనల్లో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అధికారులకు ఆదేశాలు జారీ చేయడం ఆశలు రేకెత్తించాయి. అయితే, ఖమ్మంలో మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించే ప్రక్రియ వేగంగా జరుగుతుండగా, ఆదిలాబాద్ విషయంలో జాప్యం జరగడం జిల్లా పట్ల కొనసాగుతున్న వివక్షను, బహుజనుల అభివృద్ధిని అడ్డుకుంటున్న పాలకుల వైఖరిని స్పష్టం చేస్తోంది. ముఖ్యమంత్రి హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినా, ఎటువంటి స్పష్టమైన పురోగతి లేకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని, అనుమానాలను రేకెత్తిస్తోంది. ఆదివాసీల ఆత్మగౌరవానికి సంబంధించిన ఈ అంశాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దశాబ్దాలుగా సాగుతున్న ఈ జాప్యం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యాన్ని, వైఫల్యాన్ని స్పష్టం చేస్తోంది. నిర్మల్ పట్టణంలోని ప్రస్తుత పీజీ కళాశాల భవనాలు, 25 ఎకరాల అందుబాటులో ఉన్న స్థలం నూతన విశ్వవిద్యాలయానికి అనుకూలమైన ప్రదేశం. ఇది మౌలిక సదుపాయాల కల్పనకు తక్కువ సమయం, వ్యయం తీసుకుంటుంది. శ్రీ జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయం కేవలం ఒక విద్యా సంస్థ కాదు, అది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల, ముఖ్యంగా గిరిజనుల, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి, భవిష్యత్తుకు ప్రతీక. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల ఆకాంక్షను నెరవేర్చడానికి ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. లేనిపక్షంలో, శ్రీ జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయ సాధన సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, ఉద్యోగులు, విపక్ష నాయకులతో కలిసి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేయడం అనివార్యం. గిరిజనుల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటే విధంగా ఈ ఉద్యమం సాగుతుంది. మంజూరు జరిగి, నిధులు విడుదలై, పనులు ప్రారంభమై, విశ్వవిద్యాలయం ఏర్పడే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది. ఈ పోరాటం ద్వారా, ఆదిలాబాద్ జిల్లా ప్రజలు తమ భవిష్యత్తును తామే రాసుకోవడానికి, జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో, ఆదివాసీల, బహుజనుల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి సంకల్పించారు. ప్రభుత్వం ఈ ఆకాంక్షను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకుంటుందా, లేక ఈ ఉద్యమం మరింత తీవ్రరూపం దాలుస్తుందా అనేది కాలమే నిర్ణయిస్తుంది.

**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863**

## బ్రిటీష్ పాలకులకు సింహ స్వప్నం చంద్రశేఖర ఆజాద్

భారత స్వాతంత్ర ఉద్యమంలో దేశమాత విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్ సింగ్, ప్రేమ్ కిషన్ ఖన్నా, అష్ఫాకుల్లా ఖాన్‌ల సహచరుడిగా బ్రిటీషువారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆజాద్ గర్వించదగ్గ అసహాయ శూరుడు, అసమాన వీరుడు. భగత్ సింగ్ మార్గ నిర్దేశకుడిగా పేరు గాంచిన ఆజాద్ పూర్తిపేరు చంద్రశేఖర సీతారామ్ తివారి. ఆయన "పండిత్‌జీ"గా కూడా పిలువ బడ్డాడు. 1857 తరువాత సాయుధ పోరాటం చేసిన వీరుల్లో మొట్టమొదటి వాడు, దేశ ప్రజల రక్షణ కోసం ధర్మ యుద్ధమే సరైనది గట్టిగా నమ్మినవాడు ఆజాద్. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఝూబువా జిల్లా, బాబ్రా గ్రామంలో పండిట్ సీతారామ్ తివారి, జగరానీ దేవీలకు 1906 జూలై 23వ తేదీన చంద్రశేఖర్ ఆజాద్ జన్మించాడు. ప్రాథమిక విద్యను సొంత గ్రామం లోనే పూర్తి చేసి, తర్వాత వారణాసిలో సంస్కృత పాఠశాలలో హయ్యర్ సెకండరీ విద్యను అభ్యసించాడు. ఆయన చిన్నప్పటి నుంచి హనుమాన్ భక్తుడిగా ఉండేవాడు. 1919 లో అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ దుర్ఘటనతో తీవ్రంగా కలత చెందిన ఆజాద్.. ఆ తరువాత 1921లో మహాత్మా గాంధీ నడిపిన సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. ఈ ఉద్యమంలో పాల్గొన్న నేరానికి తన పదిహేనేళ్ల ప్రాయంలోనే అరెస్టయ్యాడు. విచారణ సందర్భంగా కోర్టులో ఆయనను విచారిస్తున్న బ్రిటిష్ న్యాయాధికారి ఖరేఘాట్‌కు ఆ బాలుడిచ్చిన సమాధానంతో మతి పోయింది. వాస్తవానికి తన పేరు 'ఆజాద్' అని, తన తండ్రి పేరును 'స్వతంత్రం', తన నివాసం 'జైలు' అని చెప్పాడు. "మతి పోయిన ఆ న్యాయాధికారి చిదిమితే పాలుగారే ముఖారవిందు డైన ఆ బాలుడిని చూస్తూ కూడా అధికార దర్పంతో '15 కొరడాల దెబ్బల' శిక్ష ప్రకటించాడు. నరరూప రాక్షసులు కొరడా ఝుళిపిస్తూ ఒక్కొక్క దెబ్బ కొడుతుంటే.. ఆ బాలుని శరీరమంతా రక్తసిక్తమై పోయింది. అయినా ఆ బాలుడు దెబ్బ పడినపుడు వందేమాతరం, భారత్‌మాతాకీ జై అంటున్నాడు. ఈ ధైర్యం చాలా గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ రోజు నుండి ఆయన పేరు 'చంద్ర శేఖర్ ఆజాద్' గా మారింది. "సహాయ నిరాకరణోద్యమం ఆజాద్‌లో దాగి ఉన్న విప్లవ వాదిని మేల్కొలిపింది. ఎలాగైనా సరే భారత దేశాన్ని బ్రిటీష్‌వారి కబంధ హస్తాల నుంచి విడిపించాల్సిందే నని ఆయన బలంగా నిశ్చయించు కున్నాడు. అనుకున్నదే తడవుగా ఆయన హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌ను స్థాపించాడు. భగత్ సింగ్, సుఖదేవ్, తదితరులకు మార్గ నిర్దేశకుడిగా మారి పోయాడు. ఆజాద్... 1926లో కకోరీ ట్రైన్ దోపిడీ, అదే సంవత్సరంలో వైశ్రాయి రైలును కాల్చి వేయడం, లాలా లజపతి రాయ్ మరణానికి కారణమైన బ్రిటిష్ వారిపై పగతీర్చు కోవడానికి 1928వ సంవత్సరంలో లాహోర్‌లో జె.పి. సాండర్స్‌ను కాల్చి వేయడం తదితర హింసాత్మక కార్యక్రమాల్లో పాలు పంచు కున్నాడు. ఒకానొక దశలో ఆజాద్ బ్రిటీష్ పోలీసులకు సింహస్వప్నంలా నిలిచారు. పోలీసుల హిట్‌లిస్ట్‌ను తయారు చేసుకున్న ఆయన వారిని చంపేదాకా వదిలి పెట్టలేదు. పదిహేనేళ్ల ప్రాయంలో అరెస్టయిన తరువాత బయటికి వచ్చి పోరాటంలో పాలు పంచుకున్న ఆజాద్... ఆ తరువాత తన మరణం దాకా కూడా ఒక్కసారి కూడా పోలీసులకు చిక్కలేదు. 1931, ఫిబ్రవరి 27వ తేదీన తన ఇద్దరు సహచరులను కలిసేందుకు అలహాబాదు లోని ఆల్ఫ్రెడ్ పార్క్‌కు చేరుకోగా, ఇన్ఫార్మర్లు ఇచ్చిన సమాచారం మేరకు బ్రిటీష్ పోలీసులు చుట్టు ముట్టారు. ఆజాద్‌ను లొంగి పోవాలంటూ హెచ్చరికలు చేశారు. అయినా కూడా మొక్కవోని ధైర్యంతో పోలీసులకు ఎదురు తిరిగాడు. వెంబడిస్తున్న పోలీసుల్లో ముగ్గురిని కాల్చి చంపాడు. ఐనా తరుముతూ వస్తున్న పోలీసులకు చిక్కే పరిస్థితి వచ్చింది. ఇక తుపాకీలో ఒకే ఒక్క బుల్లెట్ వుంది. దానితో వాళ్లను మట్టుబెట్ట లేనని తెలుసుకుని, బ్రిటిష్ వారి చేతిలో చనిపోవడం కంటే తనకు తానే ఆత్మత్యాగం చేసుకోవాలను కున్నాడు. వెంటనే తుపాకీని తన తలకు గురిపెట్టి కాల్చుకుని అమరడయ్యాడు. "నీలో ఉన్నది ఉప్పునీరా? అయితే నీకోసమే బతుకు. కాదూ ఉడుకు రక్తమంటావా? అయితే దేశం కోసం మరణించు. నీ దేహం నిప్పుకణాల కొలిమి అయితే అనుక్షణం నీ ప్రాణాన్ని సంఘానికి సమర్పించు. నీ గుండెకాయ పత్తికాయ అయితే భరత మాతను మరిచిపోయి నీ సుఖమే చూసుకో" – ఇలా రోమాలు నిక్కబొడుచు కునేలా పలికిన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్. బతికుండగా బ్రిటీష్ వారు నన్ను పట్టుకోలేరు. వాళ్ళకు అంత దమ్ము లేదు. అని పదే పదే ఆజాద్ అంటుండే వాడు. "నా చావు నా చేతుల్లోనే ఉంది,



శత్రువుల చేతుల్లో చావను'' అంటూ చిన్ననాడు చేసిన శపథం నిజంచేస్తూ, పోలీసులకు చిక్కక, పిస్తోలుతో పేల్చుకుని స్వతంత్ర జీవిగా అస్తమించాడు. అజాద్ పోరాడిన తీరు భారతదేశ స్వాతంత్ర చరిత్రకే వన్నె తెచ్చిన ఘటన. భారతీయ యువతకు ఒక మహోజ్వల ప్రేరణ, అసమాన ఉదాహరణ. చివరిదాకా ఆజాద్‌ను ప్రాణాలతో పట్టుకోవాలని భావించిన బ్రిటీష్ పోలీసులు సాధ్యంకాక... ఆయన మృత దేహాన్ని స్వాధీనం చేసుకోవాల్సి వచ్చింది. ఆజాద్ ఆత్మత్యాగం ప్రజల్లో మరింత పట్టుదలను పెంచి, దేశభక్తిని రగిల్చింది. పోరాట పథం పట్టేలా ప్రోత్సహించింది. ఆజాద్ మరణించిన అలహాబాదు లోని ప్రయాగ్‌రాజ్ పార్కుకు చంద్రశేఖర్ ఆజాద్ పార్కుగా నామకరణం చేయ బడింది. మరణించే సమయంలో 'ఆజాద్' వద్ద ఉన్న పిస్టల్ అలహాబాద్ మ్యూజియంలో ప్రదర్శించ బడింది. 1988లో భారత ప్రభుత్వం చంద్రశేఖర్ ఆజాద్ ముఖచిత్రంతో తపాలా బిళ్ళను విడుదల చేసింది.1965లో షహీద్ సినిమాతో ప్రారంభించి పలు భాషలలో ఎన్నో సినిమాలు నిర్మించ బడ్డాయి. 2018లో టెలివిజన్ సీరీస్ తీయ బడింది. చంద్రశేఖర్ ఆజాద్ జన్మించిన మధ్య ప్రదేశ్‌లోని భబ్రా (భవ్రా) గ్రామం చంద్రశేఖర్ ఆజాద్ నగర్‌గా పిలవడం జరుగుతోంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల...9440595494**

## ధన్‌ఖడ్ స్థానంలో ఎవరన్న చర్చ

### రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌పై దృష్టి
### బీహార్ ఎన్నికల నేపథ్యంలో కలసివచ్చే ఛాన్స్

**న్యూఢిల్లీ, (నినాదం):** ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన కుర్చీని ఖాళీచేశారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. ఈనేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు- తెలుస్తున్నది. బీజేపీ తోపాటు- ఎన్డీయే పక్షాలకు చెందిన నేతనూ ఈ పదవి దక్కనుందని




సమాచారం. ఈ నేపథ్యంలో జనతాదళ్ (యునై-టెడ్) ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. త్వరలో బీహార్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అదే రాష్ట్రానికి చెందిన హరివంశ్‌ను ఇందుకు ఎంపిక చేసే అవకాశం ఉందని అంటున్నారు. రాజకీయంగా అ అవకాశాన్ని మోడీ ఉపయోగించుకునే తీరుతారని అంటున్నారు. బీహార్‌కు చెందిన హరివంశ్‌కు రాజకీయాలలో అనుభవజ్ఞునిగా పేరున్నది. ఉన్నత విద్యావంతుడిగా పేరుపొందారు. ఆయన తొలిసారి 2014లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆర్థిక శాస్త్రంలో పీజీ చేసియన ఆయన జర్నలిజ్యంలో డిప్లొమా అందుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందు చాలా ఏండ్లు జర్నలిస్టుగా పనిచేశారు. ప్రభుత్వ బ్యాంకులో ఉద్యోగం వచ్చినప్పటికీ జర్నలిజంపై మక్కువతో 'ధర్మయుగ్'లో సబ్ ఎడిటర్‌గా కెరీర్ ప్రారంభించారు. రవివర్, ప్రభాత్ ఖబర్ వంటి ప్రముఖ ప్రింట్ మీడియా సంస్థల్లో పనిచేశారు. ప్రభాత్ ఖబర్‌కు చీఫ్ ఎడిటర్‌గానూ వ్యవహరించారు. మాజీ ప్రధాని చంద్రశేఖర్‌కు సలహాదారుగా పనిచేసిన ఆయన.. ఆ ప్రభుత్వం కూలిపోవడంతో మళ్లీ జర్నలిజంలోకి వచ్చేశారు. నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) నుంచి తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2020 నుంచి రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉండనుండటంతో హరివంశ్‌నే ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే ప్రభుత్వం నియమించే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

## రేడియో శ్రోతలకు గుర్తుండిపోయే చిత్తరంజన్

తన సలలిత రాగ సుధారసంతో ఓ తరాన్ని మైమరిపించిన స్వరనిధి డా. మహాభాష్యం చిత్తరంజన్. ఆయన మరణించి రెండేళ్లు అవుతోంది. అయితే పాతతరం వారికి ముఖ్యంగా రేడియో విన్న వారికి చిత్తరంజన్ చిరపరిచితుడు. ఓ రకంగా రేడియోకు ప్రాహుఖ్యం తగ్గడంతో పాటు అలాంటి వారంతా వెళ్లిపోడం వెలితిగా అనిపించింది. రేడియో వింటూ అదే మహదానందంగా మురిసి పోయిన నిన్నటి తరానికి – సరళమైన, మధురమైన లలిత సంగీతపు రుచి చూపించిన స్వరమాంత్రికుడు చిత్తరంజన్. చిత్తరంజన్ రెండేళ్ల క్రితం జూలై 21న పరపదించారు. కూర్చోలేని పరిస్థితిలో కూడా ఆయన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఎనిమిదేళ్ల ప్రాయంనుంచే అప్పటి నిజాం ఆధీనంలోని దక్కన్ రేడియోలో పాడటంనుంచి, బాలమురళీకృష్ణ గారి శిష్యరికంలో ఆయనతో కచేరీల్లో పాల్గొన్న రోజుల్నుంచి, రేడియోలో చేరి తేటతేట తెలుగు పదాల సుమధుర లలిత సంగీత బాణీలతో ఆబాల గోపాలాన్ని మైమర పించిన రోజులనుండి, ఎందరెందరికో గాయనీగాయకులుగా మరోజన్మ ఇచ్చిన మహానుభావుడాయన. సంగీత కుటుంబంలో జన్మించి, లలిత సంగీతాన్నే ఊపిరిగా చేసుకొని ఇక తన గాత్ర మాధుర్యాన్ని అందించారు. నేటి విపరీత పోకడల సంగీతపు హోరులో వారి పంచిన స్వర రుచి ఎంతకమ్మనో ఈ తరానికి తెలియకపోవచ్చు. కాని ఆయన ఎన్నో ఆపాత మధురమైన బాణీలు రేడియో రోజులనాటి తరానికి సాక్షులమైన వారి చెవులలో ఇప్పటికీ గింగురుమంటాయి. చిత్తరంజన్ అంటేనే తెలుగు రేడియో అన్నంతగా ఆయన మైమరపించారు. ఓ రకంగా చెప్పాలంటే ఆధునిక సోషల్ మీడియా, టీవీలు అగ్రభాగాన ఉన్నా.. ఆనాటి రేడియో కార్యక్రమాలే ఎంతో మిన్న అన్నట్లుగా ఉండేవి. అలా అవి ప్రజాదరణ పొందడానికి చిత్తరంజన్ లాంటి వారు ఎందరో కృషి చేశారు. ఆయనకునివాళిగా తెలుగువారు గుర్తుంచుకునేందుకే ఈ ప్రయత్నం.

# పల్లీలను నీటిలో నానబెట్టి తింటే పోషకాలు అధికం..

**పల్లీలను మనం రోజూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. ఉదయం చేసి తినే ఇడ్లీ, దోశ వంటి బ్రేక్ ఫాస్ట్‌లకు చట్నీగా పల్లీలతో చేసే వంటలను తింటుంటాం. పల్లీలతో స్వీట్లు కూడా తయారు చేస్తారు. మసాలా వంటకాల్లోనూ వీటి వాడకం ఎక్కువే. అయితే చాలా మంది పల్లీలను నేరుగా అలాగే తింటుంటారు. కానీ వీటిని నీటిలో నానబెట్టిన తరువాతే తినాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పల్లీల్లో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది. అందువల్ల పల్లీలను నేరుగా అలాగే తింటే ఇది మనం తినే ఆహారంలో ఉండే ఇతర పోషకాలతో కలిసి వాటిని బయటకు పంపుతుంది.**



దీంతో మనకు పోషకాలు లభించవు. పోషకాహార లోపం ఏర్పడుతుంది. కనుక ఫైటిక్ యాసిడ్ ప్రభావం తగ్గించాలంటే పల్లీలను ఎల్లప్పుడూ నీటిలో నానబెట్టిన తరువాతే తినాలి. ఇలా తింటే ఫైటిక్ యాసిడ్ చాలా తక్కువగా ఉంటుంది కనుక అది ఇతర పోషకాలపై ప్రభావం చూపలేదు. దీంతో పోషకాలను కోల్పోకుండా జాగ్రత్త పడవచ్చు.

**పోషకాలు అధికం..**
రోజూ ఒక కప్పు మోతాదులో పల్లీలను నీటిలో నానబెట్టి తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పల్లీలను నానబెట్టి తినడం వల్ల ఎన్నో పోషకాలు లభిస్తాయి. 100 గ్రాముల నానబెట్టిన పల్లీలను తింటే సుమారుగా 587 క్యాలరీల శక్తి లభిస్తుంది. ప్రోటీన్లు 26 గ్రాములు, ఆరోగ్యకరమైన కొవ్వులు 50 గ్రాములు, పిండి పదార్థాలు 16 గ్రాములు, ఫైబర్ 8.5 గ్రాములు, విటమిన్లు బి3, బి9, బి1, బి6, బి5, ఇ, మెగ్నిషియం, ఫాస్ఫరస్, పొటాషియం, జింక్, ఐరన్, కాపర్, మాంగనీస్, సెలీనియం వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. అందువల్ల పల్లీలను రోజూ తింటే పోషకాహార లోపం ఏర్పడదు. శరీరానికి పోషణ లభిస్తుంది.



**జీర్ణ సమస్యలకు..**
పల్లీలను నీటిలో నానబెట్టి తినడం వల్ల సులభంగా జీర్ణం అవుతాయి. పలు పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. పల్లీలను వేయించి తినకూడదు. క్యాలరీలు అధికంగా చేరి బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. పల్లీలను తినడం వల్ల జీర్ణశక్తి మెరుగు పడుతుంది. పల్లీల్లో ఉండే ఫైబర్ కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గిస్తుంది. మలబద్దకం నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. పల్లీలను తినడం వల్ల శరీరం మనం తినే ఆహారంలో ఉండే ఐరన్, జింక్, మెగ్నిషియం, క్యాల్షియం వంటి పోషకాలను సులభంగా శోషించుకుంటుంది. పల్లీలలో వృక్ష సంబంధ ప్రోటీన్లు ఉంటాయి. ఇవి కండరాలకు మరమ్మత్తులు చేస్తాయి. కండరాల నిర్మాణానికి దోహదపడతాయి. దీంతో శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారు.

**గుండె ఆరోగ్యానికి..**
పల్లీలలో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. పల్లీలలో ఉండే ఫైబర్ వల్ల వీటిని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. పొట్ట నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. పల్లీలను తింటే క్యాలరీలు అధికంగా లభిస్తాయి. అయినప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. అందువల్ల పల్లీలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా వీటిల్లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్ తగ్గేలా చేస్తాయి. దీంతో డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. షుగర్ ఉన్నవారు పల్లీలను తింటుంటే షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఇలా రోజూ నీటిలో నానబెట్టిన పల్లీలను తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

# అనారోగ్య సమస్యలు ఉన్నవారు బొప్పాయి పండును తినకూడదు



బొప్పాయి పండును తింటే మనకు ఎలాంటి ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. దీని వల్ల పలు అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. శరీరంలో ఉన్న విష పదార్థాలు బయటికి వెళ్లిపోతాయి. యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉండడం వల్ల ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. ఇక డెంగీ వచ్చిన వారు ప్లేట్‌లెట్లు కోల్పోతుంటే బొప్పాయి పండు ద్వారా వాటిని కంట్రోల్ చేయవచ్చు. రక్తం కూడా వృద్ధి చెందుతుంది. అయితే బొప్పాయి పండును తినేవారు మాత్రంకొన్ని సూచనలను తప్పనిసరిగా తెలుసుకోవాలి. లేదంటే పండు తినడం వల్ల అనారోగ్య సమస్యలు రావచ్చు. గర్భిణీలు బొప్పాయి పండును ఎట్టి పరిస్థితుల్లో తినకూడదు. ఎందుకంటే ఇందులో ఉండే పలు రసాయనాలు నేరుగా గర్భాశయంపై ప్రభావం చూపుతాయి. దీంతో అబార్షన్ జరిగేందుకు అవకాశం ఉంటుంది. కనుక బొప్పాయి పండును గర్భిణీలు తినరాదు.

**గర్భిణీలు..**
మనం తిన్న ఆహారాన్ని నోటి నుంచి జీర్ణాశయానికి అన్నవాహిక చేరవేస్తుంది. అయితే బొప్పాయి పండు వల్ల కొందరిలో ఈ అన్నవాహిక దెబ్బ తినవచ్చు. అంతేకాకుండా ఈ పండును బాగా తింటే ఎవరికైనా అన్న వాహికకు ఎఫెక్ట్ అవుతుంది. కనుక ఎప్పుడు ఈ పండును తిన్నా ఒక కప్పుకు మించరాదు. గర్భిణీలే కాదు, పాలిచ్చే తల్లులు కూడా బొప్పాయి పండును తినరాదు. తింటే



వారు ఇచ్చే పాలతో పలు రసాయనాలు బిడ్డ శరీరంలోకి వెళ్తాయి. దీంతో అవి శిశువులకు లోపాలను కలిగిస్తాయి. అంతరం అవి అనారోగ్య సమస్యలకు దారి తీస్తాయి. కనుక పాలిచ్చే తల్లులు కూడా బొప్పాయి పండును తినరాదు. బొప్పాయి పండు కొందరికి పడదు. అలర్జీని కలిగిస్తుంది. కనుక ఎవరు ఈ పండును తిన్నా ముందుగా ఒక చిన్న ముక్క తిని ఫలితాలని అనుకుంటేనే తినడం ఉత్తమం.

**లో బ్లడ్ షుగర్ ఉంటే..**
బీపీ సమస్యతో బాధపడేవారు, బీపీ ట్యాబ్లెట్లు వేసుకునే వారు బొప్పాయి పండును తినరాదు. తింటే సమస్య తీవ్రతరమవుతుంది. లో బ్లడ్ షుగర్ సమస్యతో బాధపడేవారు బొప్పాయి తినరాదు. తింటే రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలు ఇంకా పడిపోతాయి. కనుక వారు తినరాదు. బొప్పాయి పండును తినే పురుషులు వాటి విత్తనాలను తినకుండా, అవి లోపలికి పోకుండా జాగ్రత్త పడాలి. ఎందుకంటే అవి పురుషుల్లో వీర్యాన్ని నాశనం చేస్తాయి. ఇక బొప్పాయి పండును ఎవరైనా చాలా తక్కువగా తినాలి.



రోజూ తినవచ్చు కానీ ఒక కప్పు మించకూడదు. మించితే శరీరంలో బెంజైల్ ఐసోథియోసయనేట్ అనే విష పదార్థం పేరుకుపోయి దాంతో తీవ్ర అనారోగ్య సమస్యలకు దారి తీయవచ్చు. ఒక్కోసారి ప్రాణాపాయం కూడా కలుగుతుంది.

**ఎప్పుడు తినాలి..?**
బొప్పాయి పండును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కానీ ఆయా అనారోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం ఈ పండును తినకూడదు. కొందరికి బొప్పాయి పండు పడదు. అలర్జీలను కలిగిస్తుంది. కనుక ఫుడ్ అలర్జీ ఉన్నవారు కూడా ఈ పండును తినకపోవడమే మంచిది. బొప్పాయి పండును రోజుకు ఒక కప్పు మోతాదులో తినాల్సి ఉంటుంది. ఈ పండును ఉదయం బ్రేక్ ఫాస్ట్ తరువాత ఒక గంట విరామం ఇచ్చి తినవచ్చు. లేదా మధ్యాహ్నం భోజనం అనంతరం ఒక గంట విరామం ఇచ్చి తినవచ్చు. బొప్పాయి పండ్లలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఈ సీజన్‌లో ఈ పండును తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. కానీ ఈ పండును తినే వారు జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది.

# కీరదోసకాయలను విత్తనాలతో ఉపయోగాలేలెన్నో

కీరదోసకాయలను మనకు ఏదాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. చాలా మంది వీటిని కేవలం వేసవి కాలంలోనే తింటారు. కీరదోసకాయలను తింటే శరీరం హైడ్రేటెడ్‌గా మారుతుంది. నీరు లభిస్తుంది. శరీరంలోని వేడి తగ్గిపోతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. అయితే కీరదోసకాయలు మాత్రమే కాదు, వాటిల్లో ఉండే విత్తనాలు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. చాలా మంది ఈ విత్తనాలను తీసి తింటారు. కానీ వీటిని పడేయకూడదు. ఇవి మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కీరదోస విత్తనాలు అనేక పోషకాలను కలిగి ఉంటాయి. ఈ విత్తనాల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. అలాగే విటమిన్లు కె, సి, బి1, మెగ్నిషియం, పొటాషియం, ఫాస్ఫరస్, జింక్, మాంగనీస్, క్యాల్షియం, ఫ్లేవనాయిడ్స్, బీటా కెరోటిన్, ఇతర ఫినోలిక్ సమ్మేళనాలు ఈ విత్తనాల్లో అధికంగా ఉంటాయి. అందువల్ల కీరదోస విత్తనాలను తింటే పోషకాలు అనేకం లభిస్తాయి. పోషకాహార లోపం తగ్గుతుంది.

**బీపీ నియంత్రణలో..**
ఈ విత్తనాల్లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. ఈ విత్తనాలు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. దీనివల్ల జీర్ణాశయంలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చూస్తుంది. కీరదోస విత్తనాలను తింటే కడుపు ఉబ్బరం తగ్గిపోతుంది. గ్యాస్ బయటకు వెళ్లిపోతుంది. పొట్టలో ఏర్పడిన అసౌకర్యం సైతం తగ్గుతుంది. ఈ విత్తనాల్లో



పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉండడం వల్ల వీటిని తింటే బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ విత్తనాలు ఎంతో మేలు చేస్తాయి. అలాగే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**వేడి శరీరం ఉన్నవారికి..**
కీరదోస విత్తనాల్లో సైతం అధికంగా నీరు ఉంటుంది. అందువల్ల ఈ విత్తనాలను తింటే శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. శరీరంలోని వేడిపోయి చల్లగా మారుతుంది. వేడి శరీరం ఉన్నవారికి ఈ విత్తనాలు ఎంతో మేలు చేస్తాయి. శరీర ఉష్ణోగ్రతను నియంత్రణలో ఉంచుతాయి. ఈ విత్తనాల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా బీటా కెరోటిన్, ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించేందుకు సహాయం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతో చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. యవ్వనంగా ఉంటారు.

**బరువు తగ్గేందుకు..**
కీరదోస విత్తనాల్లో ఫైబర్ అధికంగా ఉన్న కారణం వల్ల ఈ విత్తనాలను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు ఈ విత్తనాలను ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. కీరదోస విత్తనాల్లో సిలికా ఇ కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మ కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. చర్మానికి కావల్సిన తేమ లభించి మృదువుగా మారుతుంది. పొడి చర్మం ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. దీంతో చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. ఇలా కీరదోస విత్తనాలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## రైలు ప్రయాణికులకు

# బిగ్ రిలీఫ్..

**ఆధార్ లేకున్నా తత్కాల్ టికెట్లు!**



**ఇటీవల భారత రైల్వే తత్కాల్ టికెట్ల విషయంలో కొత్త నిబంధనలు ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే వారు ఐఆర్‌సీటీసీ అకౌంట్‌కు ఆధార్ కార్డు లింక్ చేయడం తప్పనిసరి చేసింది. ఆధార్ లింకు చేసుకోకుంటే తత్కాల్ టికెట్లను బుక్ చేసుకునేందుకు వీలుండదు.**

ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో తత్కాల్ టికెట్లు బుక్ చేసుకోవాలన్నా ఆధార్ అథెంటికేషన్ తప్పనిసరి అని ప్రకటించింది రైల్వే. రిజర్వేషన్ కౌంటర్లలోనూ ఆధార్ ఆధారిత ఓటీపీ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించింది. అయితే ప్రస్తుతం ఆధార్ వివరాలు లేకున్నా రిజర్వేషన్ కౌంటర్లలో తత్కాల్ టికెట్లను జారీ చేస్తున్నారు. మూడు రోజులుగా రిజర్వేషన్ సిబ్బంది ఆధార్ లేకుండానే టికెట్లు జారీ చేస్తున్నారు. ఆధార్ అథెంటికేషన్ ప్రక్రియలో ఏర్పడిన టెక్నికల్ సమస్యలు కారణంగా కొత్త విధానాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (సీఆర్ఐఎస్) అధికారులు వెల్లడించారు. సాంకేతిక సమస్యలు తలెత్తుతున్న కారణంగా రిజర్వేషన్ కౌంటర్లలో తత్కాల్ టికెట్ల కోసం మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉందని భావించిన రైల్వే అధికారులు.. ప్రస్తుతానికి ఆధార్ లింక్ విధానాన్ని వాయిదా వేసినట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఒక నిమిషంలో నాలుగు టికెట్లు ఇస్తున్నామని, కొత్త విధానంలో ఆధార్ అథంటికేషన్ ఓటీపీని నమోదు చేయాల్సి వస్తే ప్రతీ టికెట్టు జారీకి కనీసం 52 సెకన్ల చొప్పున సమయం పడుతుందని అంటున్నారు. టికెట్ జారీలో జాప్యాన్ని నివారించడం సాధ్యం కాకపోవడంతో తాత్కాలికంగా వాయిదా వేసిందని చెబుతున్నారు.

**కొత్త రిజర్వేషన్ వ్యవస్థను సిద్ధం:**
రైల్వేలు తన ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ పూర్తిగా అప్‌గ్రేడ్ చేయబోతున్నాయి. సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఈ పనిని నిర్వహిస్తోంది. ఈ కొత్త వ్యవస్థ డిసెంబర్ 2025 నాటికి సిద్ధంగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ కొత్త వ్యవస్థ ప్రస్తుత వ్యవస్థ కంటే 10 రెట్లు వేగంగా ఉంటుంది. ప్రస్తుత వ్యవస్థ నిమిషానికి 32,000 టికెట్ బుకింగ్‌లను నిర్వహించగలదు. కానీ కొత్త వ్యవస్థ నిమిషానికి 1.5 లక్షల టికెట్ బుకింగ్‌లను చేయగలదు. ఇది మాత్రమే కాదు, ప్రస్తుత వ్యవస్థ నిమిషానికి 4 లక్షల విచారణలను ప్రాసెస్ చేస్తుంది. కొత్త వ్యవస్థ నిమిషానికి 40 లక్షల విచారణలను నిర్వహిస్తుందని రైల్వే వర్గాల ద్వారా సమాచారం.

# భారీగా పెరిగిన పసిడి, వెండి ధరలు..

గతంలో ఎన్నడూలేని విధంగా రికార్డు స్థాయికి పెరిగిన బంగారం ధరలు ఇటీవల దిగివచ్చాయి. క్రమంగా ధరలు దిగొస్తుండడంతో కొనుగోలుదారులు ఊరట పొందుతున్నారు. అయితే, బంగారం ధరలు ఒకే రోజు భారీగా పెరిగాయి. దాంతో బంగారం మళ్లీ రూ.లక్ష మార్క్ దాటింది. దాంతో కొనుగోలుదారులు బెంబేలెత్తిపోతున్నారు. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం రూ.1000 పెరిగి తులం రూ.లక్ష దాటింది. స్టాకిస్టుల పెద్ద ఎత్తున బంగారం కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడడంతో ధరలు పెరిగాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1000 పెరగడంతో తులానికి రూ.1,00,020కి చేరి నాలుగు వారాల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర సైతం రూ.1000 పెరగడంతో తులానికి రూ.99,550కి పలుకుతున్నది. ఇక వెండి ధర భారీగా పెరిగింది. రూ.3వేలు పెరుగడంతో కిలో రూ.1.14లక్షలకు ఎగిసింది. ప్రపంచ మార్కెట్లో స్పాట్ బంగారం 0.28 శాతం తగ్గి ఔన్సుకు 3,387.42కి చేరాయి. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ వెండి కూడా 0.11 శాతం తగ్గి ఔన్సుకు 38.89కి పడిపోయింది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వైస్




ప్రెసిడెంట్ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ.. కామెక్స్‌లో బంగారం 3,395 నుంచి 3,383 డాలర్ల మధ్య ట్రేడవుతుందని తెలిపారు. అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంక్ ద్రవ్య విధాన వైఖరిపై యూఎస్ ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ మార్గదర్శకం, గవర్నర్ మిచెల్ బోమన్ ప్రసంగాలను పెట్టుబడిదారులు నిశితంగా పరిశీలిస్తారన్నారు. ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లోని కమోడిటీస్ అండ్ కరెన్సీ రీసెర్చ్ విశ్లేషకురాలు రియా సింగ్ మాట్లాడుతూ.. వ్యాపారులు వైనా లోన్ ప్రైమ్ రేట్ డెసిషన్, పీఎంఐ, మన్నికైన వస్తువుల ఆర్డర్‌తో సహా కీలకమైన యూఎస్ స్థూల ఆర్థిక డేటా కోసం నిరీక్షిస్తున్నారని తెలిపారు. ఇక హైదరాబాద్‌లో బంగారం ధర విషయానికి వస్తే 22 క్యారెట్ల పసిడి రూ.92,850 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.1,01,290 పలుకుతున్నది. ఇక వెండి ధర కిలోకు రూ.1.28లక్షలు పలుకుతున్నది.

## పీఎం కిసాన్ నగదు జమకు

# ముందు బిగ్ అప్డేట్..

దేశంలో వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేందుకు, అన్నదాతలకు సాయం చేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పలు పథకాలను ప్రారంభించిన విషయం తెలిసిందే.. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు భారత ప్రభుత్వం.. 2019 ఫిబ్రవరిలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్ ) పథకాన్ని ప్రారంభించింది.. దీనిలో భాగంగా ఏడాదికి రూ.6,000 చొప్పున రైతులకు ప్రభుత్వం అందిస్తోంది. దేశంలో వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేందుకు, అన్నదాతలకు సాయం చేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పలు పథకాలను ప్రారంభించిన విషయం తెలిసిందే.. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు భారత ప్రభుత్వం.. 2019 ఫిబ్రవరిలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్ ) పథకాన్ని ప్రారంభించింది.. దీనిలో భాగంగా



ఏడాదికి రూ.6,000 చొప్పున రైతులకు ప్రభుత్వం అందిస్తోంది. ఈ ఆర్థిక సాయం మూడు వాయిదాలలో రూ.2,000 చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తోంది. అయితే, ఇటీవలే ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 19వ విడత నిధులను కేంద్రం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు 20వ విడత పీఎం కిసాన్ నగదు కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో పీఎం కిసాన్ 20వ వాయిదా కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారుల కోసం కేంద్రం అలర్ట్ జారీ చేసింది. ప్రధానమంత్రి కిసాన్ పథకం 20వ విడత విడుదలకు ముందు, వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ పథకం లబ్ధిదారులకు ఒక ప్రజా సలహాను జారీ చేసింది. పీఎం కిసాన్‌కు సంబంధించిన తప్పుడు సమాచారం పట్ల లబ్ధిదారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రిత్వ శాఖ కోరింది. వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధీనంలోని అధికారిక ట్విట్టర్ ఖాతా పలు సూచనలు చేస్తూ కీలక ట్వీట్ చేసింది.. "రైతు సోదరసోదరీమణులారా, పేరుతో సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం పట్ల జాగ్రత్త వహించండి. లను మాత్రమే విశ్వసించండి. నకిలీ లింక్‌లు, కాల్‌లు, సందేశాలకు దూరంగా ఉండండి." అంటూ అలర్ట్ జారీ చేసింది. ఇప్పటికే.. పథకం 20వ విడత కోసం లక్షలాది మంది రైతులు ఎదురుచూస్తున్నారు. దీని కింద వారి బ్యాంకు ఖాతాలో రూ. 2,000 జమ అవుతుంది. ఈ నిధుల విడుదలకు సంబంధించి ఇంకా అధికారిక సమాచారం ఇవ్వలేదు.



## లాభాల్లో మొదలై.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు



బెంచ్ మార్క్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం మార్కెట్లు లాభాల్లో మొదలైనా.. ఆ తర్వాత ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ప్రైవేట్ బ్యాంకింగ్ స్టాక్ లాభపడడంతో నష్టాల నుంచి కాస్త గట్టెక్కాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం 82,527.43 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. పొద్దంతా పెరుగుతూ.. తగ్గుతూ వచ్చాయి. ఇంట్రాడేలో 82,538.17 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. కనిష్ఠంగా 82,110.63 పాయింట్లకు పడిపోయింది. చివరకు 13.53 పాయింట్లు తగ్గి 82,186.81 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 29.80 పాయింట్లు క్షీణించి 25,060.90 వద్ద స్థిరపడింది. అయితే, ఆగస్టు ఒకటి గడువుకు ముందు అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందం విషయంలో స్పష్టత లేకపోవడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. సెన్సెక్స్ కంపెనీలో ఎటర్నల్ ర్యాలీ కొనసాగింది. క్యూ-1 లాభాల నేపథ్యంలో షేర్లు 10.56శాతం పెరిగాయి. జొమాటో, బ్లింకిట్ బ్రాండ్‌లను కలిగి ఉన్న ఫుడ్ డెలివరీ ఫాస్ట్-కామర్స్ కంపెనీ ఎటర్నల్ సోమవారం జూన్ త్రైమాసికంలో రూ. 25 కోట్ల లాభాలను నివేదించింది. నిఫ్టీలో బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం క్షీణించగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ స్వల్పంగా తగ్గింది. నిఫ్టీలో ఎటర్నల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ట్రెంట్ కంపెనీ, హిందాల్కో ఇండస్ట్రీస్, భారత్ ఎలక్ట్రానిక్స్ లాభపడ్డాయి. శ్రీరామ్ ఫైనాన్స్, జియో ఫైనాన్షియల్, ఐషర్ మోటార్స్, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్ నష్టపోయాయి. మీడియా ఇండెక్స్ 2.5 శాతం, పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 1.6 శాతం, రియాల్టీ ఇండెక్స్ 1 శాతం, ఆటో ఇండెక్స్ 0.6 శాతం, ఫార్మా ఇండెక్స్ 0.9 శాతం క్షీణించడంతో అన్ని రంగాల సూచీలు నష్టపోయాయి. ఇక గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 0.97 శాతం తగ్గి 68.54కి చేరుకుంది. సోమవారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్ఐఐ) రూ.1,681.23 కోట్ల విలువైన షేర్లను విక్రయించగా.. దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (డీఐఐ) రూ.3,578.43 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.

# మల్లాపూర్ డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలని వినతి



**నాచారం, జులై 22 (నినాదం) :** ఎల్ బి నగర్ ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేం దర్ రెడ్డి లు. మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఓల్డ్ మల్లాపూర్, వెంక టరమణ కాలనీ, బ్రహ్మపురి కాలనీ, బాబాన గర్ కాలనీ, బాబానగర్ ( నాచారం ) కాలనీలల్లో సీసీ రోడ్లు, మరియు మల్లాపూర్ ఎన్ ఎఫ్ సి రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణపు పనుల కొరకు తగిన చొరవ చూపాలని ఎమ్మెల్యే కోరారు. బ్రిడ్జి కొరకు కావాల్సిన నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ పాల్గొన్నారు.

# బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జులై 22 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 గాజులరామా రం డివి జన్, రావి నారాయణ రెడ్డి నగర్, గాలిపోచమ్మ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గాలిపోచమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల వేడుకలకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కూన శ్రీశైలం గౌడ్ ను ఆలయ మర్యాదలతో, డప్పు చెప్పుళ్లతో ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆషాడ మాస బోనాల పండు గకు నియోజకవర్గంలో అన్ని చోట్ల భారీ ఏర్పాట్లు జరిగాయాని కొనియాడారు. కుత్బుల్లా పూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఎచ్ బుచ్చిరెడ్డి, బోదాస్ నర్సింహ,బోదాస్ శ్రీను, గణపతి రాయుడు, రాజు, రావు రమేష్, శ్రీకాంత్, జి.వి రమేష్, శివ, సి. శంకర్, ఎస్. ఎల్లయ్య, లక్ష్మయ్య,పద్మా, అంజమ్మ, యం.లక్ష్మి గార్లతో పాటు గాలిపోచమ్మ బస్తీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం

**కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్**



**అల్వాల్, జులై 22 (నినాదం) :** మచ్చ బొల్లారం డివిజన్లోని ప్రతి కాలనీ మౌలిక వసతులకు కల్పించుటకు కృషి చేస్తున్నానని కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ అన్నారు. డివిజన్ లోని మా సంతోషి కాలనీలో చిల్డ్రన్ పార్కును ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్.చిన్నపిల్లలకు ఉపయోగపడే వివిధ రకాల పరికరాలను సమకూర్చామన్నారు. పార్కును కాలనీ సౌజన్యంతో ఏర్పాటు చేసినట్టు నేను తెలిపారు. కాలనీ ప్రెసిడెంట్ , ప్రసాద్, విజయ్ కుమార్ ,బాలరాజ్ గౌడ్ ,నవీన్ యాదవ్, రాహుల్, మొయినుద్దీన్ మురళీధర్ రావు, ధర్మేష్ ,జగదీష్ రావు ఉషారాణి, సునంద, కవిత, పద్మావతి నాయకులు శ్రీశైలం యాదవ్, లడ్డు , స్వామి , కొండల్ రెడ్డి ,వెంకటేష్, దేవా, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మురుగు ఇంట్లోకి చేరితే గాని చెత్తతొలగించరూ?

**అధికారుల పనితీరు ఇలా**
**నిలువెత్తు సాక్ష్యం**
**అంగడిరాయిచూరు గ్రామం**
**దళితవాడలో ఇళ్ళలోకి చేరిన వర్షపు నీరు**
**డ్రైనేజీ సమస్యతో ఇలాంటి పరిస్థితి అంటున్న దళితులు**
**మంగళవారం ఉదయం జెసిబి సహాయంతో చెత్త తొలగించిన పంచాయతీ కార్యదర్శి**



**కొడంగల్, జులై 22 (నినాదం) :** మురికినీరు ఇండ్లలోనికి చేరితే గాని డ్రైనేజీ శుభ్రపరచడానికి వీలుపడలేదనేది కళ్ళకు కట్టినట్లు అర్థమవుతుంది. వర్షపునీరు ఇళ్ళలోకి చేరిన విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి మంగళవారం ఉదయమే గ్రామానికి వెళ్లి జెసిబి సహాయం తో డ్రైనేజీ ని తొలగింపచేశారు. పారతో తీస్తే పోయే చెత్త జెసిబి తో తీయాల్సి వచ్చిందంటే గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉందో, అధికారుల పనితీరు ఎలా ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. కొడంగల్ మండలం లోని అంగడిరాయిచూరు గ్రామంలో ఈపరిస్థితి నెలకొంది. గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం పక్కనే ఉన్న డ్రైనేజీ ఎప్పటికీ మురికిగానే ఉంటుందనీ, అధికారులు ఈ మురుగును తొలగించరనీ, దళితవాడలంటే ఇంతచిన్నచూపు అని గ్రామస్థులు అంటున్నారు. డ్రైనేజీ కాలువ మొత్తం చెత్తచెదారంతో నిండి ఉండడంతో, సోమవారం రాత్రి కురిసిన ఓ మోస్తరు వర్షపాతానికి మురికి నీటి కాలువల ద్వారా వస్తున్న వర్షపు నీరు దళితుల ఇళ్ళలోకి చేరింది. దీంతో దళితుల ఇండ్లు పూర్తిగా బురదమయ మయ్యాయి. తెల్లవార్లు బురద నీటిలో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి వచ్చింది. డ్రైనేజీ ని ఎప్పటికప్పుడు శుభ్రపరిస్తే ఇలాంటి దుస్థితి దాపురించేది కాదని, పంచాయతీ సిబ్బంది ఈ మురికి కాలువను శుభ్రపరచకపోవడంతో దళిత వాడ బురద నీటితో తడిసిపోయిందనీ దళిత వాడ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ కాలువ మురుగునీటితో నిండి ఉండడంతో ఇప్పటికే దోమల బెడద తట్టుకోలేక పోతున్నామనీ, విషజ్వరాల భారిన పడుతూ కాలం వెల్లదీస్తున్నామనీ, అంతలోనే వర్షపు నీరు ఇళ్ళలోకి చేరిన మరింత మురికి కాలువ నుండి ఇళ్ళలోకి చేరిందనీ వాడ ప్రజలు అంటున్నారు.

**కొత్తప్లాట్లలో వీధిదీపాలు లేవు**

గ్రామంలోని కొత్త ప్లాట్లలో వీధిదీపాలు బిగించడం లేదని, దీంతో వాడమొత్తం చీకటి మయమవుతుందనీ వాడ ప్రజలు అంటున్నారు. కరెంటు కనెక్షన్ ఉన్నప్పటికీ వీధి దీపాలు వెలిగించకపోవడంలో మతలబేం టనీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**ఇండ్లు లోతట్టుకు ఉండడంతో మురుగు చేరింది**
**- పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్**

రోడ్డు ఎత్తుగా ఉండి, ఇండ్లు కిందికి ఉండడంతో మురుగు నీరు ఇండ్లలోనికి చేరిందనీ,విషయం తెలియగానే మంగళవారం ఉదయమే జెసిబి పెట్టి మురుగు కాలువను శుభ్రపరిచామని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. కొత్త ప్లాట్లలో వీధి దీపాలు వెలిగించేందుకు కృషి చేస్తున్నాననీ, పొలం పనులలో బిజీగా ఉండడం వల్ల కరెంటు పని వారు దొరకడం లేదని ఆయన అన్నారు



# జూలై 29న నూతన రేషన్ కార్డుల పంపిణీ

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు**
**ఇక నిరంతరంగా నూతన రేషన్ కార్డుల జారీ**



**పటాన్ చెరు జూలై 22 (నినాదం) :** అర్హులైన లబ్ధిదారులందరికీ ఆహార భద్రత అందించాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు అందిస్తుందని ఈ నెల 29వ తేదీన పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డు లబ్ధిదారులకు జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో రేషన్ కార్డు ప్రొసీడింగ్ పత్రాలను అందజేయబోతున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.రి మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయా మండలాల తహసిల్దారులతో నూతన రేషన్ కార్డుల పంపిణీ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్ పూర్, పటాన్ చెరు, రామచంద్రపురం రెవెన్యూ మండలాల పరిధిలో నూతన రేషన్ కార్డుల కోసం 9414 దరఖాస్తులు రాగా.. అర్హులైన 2096 దరఖాస్తులు ఆమోదించి.. నూతన రేషన్ కార్డులు పంపిణీకి సిద్ధం చేశామని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గం వ్యాప్తంగా 74,214 రేషన్ కార్డులు వినియోగంలో ఉన్నాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. అర్హులైన ప్రతి ఒక్కరూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఈనెల 29వ తేదీన చేపట్టనున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సంబంధించి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఆయా మండలాల తహసిల్దారులు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాములు గౌడ్, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి

**బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అనిల్ కిషోర్**



**అల్వాల్, జులై 22 (నినాదం) :** వెంకటాపురం డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని కార్పొరేటర్ సబిత భర్త అనిల్ కిషోర్ అన్నారు. చిత్తారయ్య కాలనీలో భారీ వర్షం వల్ల మ్యాను వల్ పొంగి రోడ్లపై మురికి నీరు వస్తుందని కాలనీవా సులుతమ దృష్టికి తెచ్చినని తక్షణమే స్పందించిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అనిల్ కిషోర్ చిత్తరయ్య కాలనీలో పాదయాత్ర చేసి సమస్య తెలుసుకొని వెంటనే అధికారులకు యుద్ధ ప్రతిపాదన పనులు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ మేనేజర్ కృష్ణమాచారి, శేఖర్, జనార్ధన్, విజయ శేఖర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# జూలై 26న జోగులాంబ అమ్మవారి దర్శనానికి జీడిమెట్ల డిపో నుండి ప్రత్యేక బస్సు సౌకర్యం

**భక్తులు జీడిమెట్ల ఆర్టీసీ డిపో బస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**డిపో మేనేజర్ కే.ఆంజనేయులు**



**కుత్బుల్లాపూర్, జులై 22 (నినాదం) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కే ఆంజ నేయులు డిపో పరిధిలో ఉన్న భక్తుల సౌకర్యార్థం జూలై 26న శనివారం మెట్రో డీలక్స్ బస్సును పవిత్ర పుణ్యక్షేత్రమైన జోగులాంబ, బాలబ్ర హ్మేశ్వరుడి ఆలయం, సమీపంలోని పురాతన శివా లయం, మంత్రాలయంలోని రాఘవేంద్ర స్వామి దేవాలయం, సమీపంలోని పంచముఖ ఆంజనేయ స్వామి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాలను దర్శించుకొనుటకు ప్రత్యేక బస్సును ప్రారంభి స్తున్నట్లు డిపో మేనేజర్ కి ఆంజనేయులు తెలిపారు. జూలై 26 ఉదయం 5 గంటలకు దుండిగల్ నుండి టీవీ సౌకర్యం కలిగి ఉన్న మెట్రో డీలక్స్ బస్సు ప్రారంభ మవుతుందన్నారు. ఈ బస్సు బయలుదేరిన అనంతరం మొదటగా కృష్ణా నది ఒడ్డున ఉన్న బీచ్ పల్లి లోని ఆంజనే యస్వామిని దర్శించుకొని గద్వాల జోగులాంబ దేవత మూర్తిని దర్శించుకొనుటకు వెళుతుంద న్నారు. అనంతరం అమ్మవారి ఆలయ సమీపంలో ఉన్న దేవాలయాలన్నింటిని దర్శించుకుని మధ్యాహ్నం భక్తులు భోజనాన్ని ముగించుకుంటా రన్నారు. అనంతరం వంద కిలోమీటర్ల పైన ఉన్న మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని అక్కడినుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారిని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాలను దర్శించుకునే విధంగా బస్సు వెళుతుందన్నారు. అనంతరము భక్తులను తీసుకొని ఇంటికి తిరుగు ప్రయాణం అవుతుందని రాత్రి 12 గంటల వరకు భక్తులందరినీ వారి వారి గమ్యస్థానాలకు చేర్చుటకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు వివరించారు. ఈ బస్సు సౌకర్యం వినియోగించుకునే భక్తులు పెద్దలకు 1300 రూపాయలు చిన్న పిల్లలకు 700 రూపాయలుగా టికెట్ నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని అవసరమైన వారు 9959 226150, 9959615886 ఫోన్ నెంబర్లకు గూగుల్ పే,ఫోన్ పే, పేటీఎం సదుపాయం కల్పించినట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు వివరించారు. ఇతర వివరాలకు జీడిమెట్ల, 9959989931 సంప్రదించాలని డిపో మేనేజర్ తెలిపారు.

# కుషాయిగూడ డిపోలో బోనాల ఉత్సవాలు



**అల్వాల్, జులై 22( నినాదం) :** కుషాయిగూడ ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ బి. మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘ నంగా బోనాల పండుగ నిర్వహించారు. డిపో ఆవరణలో ఉన్న గట్టు మైసమ్మకు బోనం సమర్పించారు. ఉద్యోగం ప్రయా ణికులు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి డిపో సిబ్బం ది మొక్కులు సమర్పించుకొని పూజలునిర్వహించారు. వచ్చే సంవత్సరం నా వాళ్ళ బాటలో ప్రయాణించాలని సికింద్రాబాద్ రీజనల్ లో నెంబర్ వన్ కుషాయిగూడ డిపో అవార్డు తీసుకు రావాలనిఅసిస్టెంట్ మేనేజర్ ఆనందరావు కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆనందరావు, ఎమ్మెస్ శ్రీనివాస్ రావు, సెక్యూరిటీ కె ఎస్ రెడ్డి, వెల్ఫేర్ మెంబర్ రాములు, కౌసల్య,సృజన, ఇంద్ర, అంజలి, రోజా, స్వరూప, రమాదేవి సెక్యూరిటీ సిబ్బంది సూపర్వైజర్ డ్రైవర్లు కండక్టర్లు మెకానిక్లు సిబ్బంది పాల్గొని అమ్మవారికి మొక్కలు సమర్పించుకున్నారు

# బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే



**అల్వాల్, జులై 22 (నినాదం) :** ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా అల్వాల్ సర్కిల్ లోని పలు ఆలయలలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి. బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఫలహారం బండ్లు,అమ్మవార్ల బోనాల జాతరలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిదర్శనం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.మచ్చ బొల్లారం డివిజన్ లోని కౌకుర్ చౌరస్తా లోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం. శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం ఏడుగుడ్లు, మచ్చ బొల్లారం మహేష్ ఆధ్వర్యంలో ఫలహారం బండి , శివం బావి, రుక్మిణి ఎన్క్లేవ్ దగ్గర బొల్లారం శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం ఓల్డ్ అల్వాల్, దినేష్ ఆధ్వర్యంలో వీర శివాజీ యూత్ అసోసియేషన్ వాసవి నగర్ కాలనీ, ఓల్డ్ అల్వాల్ లో ఫలహారం బండి ఊరేగింపు. శ్రీ పోచమ్మ దేవాలయం హరిజన బస్తీ, అల్వాల్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం వెంకట్రావుపేట వెంకటాపురం,. శ్రీ పోచమ్మ దేవాలయం వద్ద పోతురాజు ల వీరంగం, మహాబోధి స్కూల్ సమీపంలో వెంకటాపురం 9. శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం అశోక్ నగర్, వెంకటాపురం డివిజన్ ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు అనిల్ కిషోర్, తోట నరేందర్ రెడ్డి , డోలి రమేష్ ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, శరణ గిరి, సురేష్, రాజేందర్, సందీప్, యాదగిరి గౌడ్, అరుణ్,మహేష్, ప్రశాంత్ రెడ్డి , రేవంత్ రెడ్డి వినయ్ నిఖిల్ రెడ్డి, అరవింద్, సూరజ్ , వినయ్, అరుణ్ కుమార్, సుశాంత్,మహేష్, విశాల్, నాయకులు, కార్యకర్తలు మహిళలు భక్తులు ఆలయ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మీ.. షాదీముబారక్ చెక్కుల పంపిణీ



**కొడంగల్, జులై 22 (నినాదం) :** బొంరాస్ పేట్ మండలం లోని రేగడిమైలారం గ్రామంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ రాజేష్ రెడ్డి, ఎంపిడిఓ వెంకన్న గౌడ్,తహసీల్దార్ పద్మావతి లు కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహులు గౌడ్, నాయకులు వెంకట్రాములు గౌడ్, అంజిరెడ్డి, శ్రీశైలం, సంగయ్య, చెవిటి శ్రీనివాస్, పిల్లి నర్సింహులు, కిష్టప్ప, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేయాలి

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**



**చేవెళ్ల జులై 22(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామానికి చెందిన పలువురు నాయకులు బీఆర్ ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శశిపాల్, చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోనె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హరీశ్ రావును కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం గట్టిగా పనిచేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించారు. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు శేరి రాజు, మహమ్మద్ ఆరిఫ్, గోనె మాధవ రెడ్డి , బేగరి శివకుమార్, సాయి కిరణ్ రెడ్డి(చింటు), జూకంటి సురేశ్, బేగరి నందు, కుమ్మరి శ్రీకాంత్, ఊరడి రజిని కాంత్, బేగరి శ్రీకాంత్(పండు) , కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మంజూరు నగర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర వేడుకలు

**హాజరైన పలువురు కాంగ్రెస్ నాయకులు**



**కుత్బుల్లాపూర్ జులై 22 (నినాదం ) :** కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ దేవేంద్ర నగర్ మంజూరు నగర్ లో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవాలు అత్యంత ఘనంగా కన్నుల పండుగగా నిర్వహించారు. స్థానిక భక్తులు అమ్మ వారికి బోనాలు చెల్లించుకొని మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవాలకు కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా, వైయస్సార్ సిపి నాయకులు సాతాల గోపాల్, కాలనీవాసులు సిహెచ్ మురళి, కే హనుమన్న, కే భీమేష్, తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు టీవీ ఏర్పాటు చేసిన అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి



**చేవెళ్ళ జులై 22(నినాదం):** విజ్ఞానానికి సంబంధించిన విషయాలు తెలుసుకోవడానికి, విద్యార్థులకు టెలివిజన్ ఎంతో అవసరమని అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ళ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలోని ప్రభుత్వ బాలుర హాస్టల్ కు 45 ఇంచెస్ టీవీని.. పర్యావరణ పరిరక్షణ అవార్డు గ్రహీత, సామాజికవేత (ఉపాధ్యాయులు) పి. రామకృష్ణారావు కు వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్య కొరకు సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుంటానన్నారు. అనంతరం రామకృష్ణారావు జగన్నాథ్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ రెడ్డి, అత్తెల్లి శ్రీనాథ్ రెడ్డి, శ్రీమాన్ రెడ్డి, శ్రీనికేత్ రెడ్డి ఉన్నారు.

# ఉప్పల్ భగాయత్ అభివృద్ధికి 30 కోట్ల నిధులు

**లే అవుట్ లో కాళీ స్థలాల సంరక్షణ, పారిశుద్ధ్యం, ఫాగింగ్‌కు కోసం ప్రత్యేక చర్యలు**



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై22 (నినాదం):** ఉప్పల్ భగాయత్‌లోని హెచ్ఎండీఏ లే అవుట్‌లో సమస్యలు తీరనున్నాయి. సీఎం రేవంత రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. ఇందుకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వం రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నాని స్థానిక నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఎల్బీన గర్ జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సమక్షంలో దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ భగాయత్ రైతు సంఘం, ప్లాట్ల యజమానులతో సమావేశం జరిగింది. లే అవుట్‌లో ఉన్న సమస్యలను ఇటీవలను జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఇదే సమస్యలను సైతం ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి జడ్‌సీకి వివరించారు. జడ్‌సీ ప్రతి సమస్యపై సానుకూలంగా స్పందించారు. అన్ని రకాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇందుకు రూ.30 కోట్ల నిధులను సైతం కేటాయించనున్నట్టుగా తెలిపారు. లే అవుట్‌లో పారిశుద్ధ్య సమస్యకు సత్వర చర్యలను చేపట్టనున్నట్టుగా జడ్‌సీ తెలిపారు. దోమల సమస్య పరిష్కారానికి సైతం ప్రత్యేకంగా ఫాగింగ్ యంత్రాన్ని దీనికే కేటాయించనున్నట్టుగా చెప్పారు. వీధి దీపాలు, రోడ్లపై పడిన గుంతలను పూడ్చడం, డ్రైనేజీ, ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపడుతామన్నారు. ముఖ్యంగా లే అవుట్‌లోని ఖాళీ స్థలాల పరిరక్షణకు చుట్టూ గోడలను నిర్మించనున్నట్టుగా చెప్పారు. కార్యక్రమంలో ఎస్ ఈ అశోక్ రెడ్డి ,ఈఈ హరికృష్ణ, డిఈ వెనల్ గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్, రైతు సంఘం నాయకులు దుబ్బ నరసింహారెడ్డి, మేకల హనుమంత్ రెడ్డి, గోనె అర్జున్ రెడ్డి , గోనె ప్రభాకర్ రెడ్డి ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి, సభ్యులు: వక్కంటి శ్రీనివాస్ రావు, శివప్రసాద్ , చంద్రశేఖర్ రెడ్డి బంగ్లా శ్రీనివాస్ రెడ్డి , సుభాన్ రెడ్డి, అంజి రెడ్డి, నరేంద్ర చౌదరి, వినోద్,పాల్గొన్నారు..

## పెద్దమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకొన్న మాజీ మేయర్



**కరీంనగర్, జులై 22(నినాదం):** కరీంనగర్ 33వ డివిజన్ భగత్ నగర్ లోని పెద్దమ్మ తల్లి ఆలయాన్ని మంగళవారం రోజు మాజీ మేయర్ వై.సునీల్ రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలోని కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులను పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోలకాని నర్సయ్య, ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజు, సంఘ కార్యవర్గ సభ్యులతో కలిసి పరిశీలించి తగు సూచనలు, సలహాలు చేశారు.

## 25 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం

**ఏఎంసి వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి**



**జమ్మికుంట, జులై 22 (నినాదం):** జులై 25 వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదా రునికి కొత్త రేషన్ కార్డులను అందించడా నికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతో పాటు పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజలు మెచ్చే విధంగా ప్రజా పాలన అందిస్తున్నారని సతీష్ రెడ్డి తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ యువ నాయకుడు ప్రణవ్ బాబు నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రణవ్ బాబు సారథ్యంలో నియోజకవర్గంలో జరిగే ప్రతి ఎన్నిక లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేసి వారిని గెలిపించాలని కోరారు.

# ఈటెల పెద్ద మోసగాడు

**కేసీఆర్ ని విమర్శించే స్థాయి ఈటలది కాదు..**

**బిఆరెస్ కార్యకర్తల జోలికి వస్తే ఉరికించి కొడుతాం**

**బీజేపీ లోకి వెళ్లిన ప్రతి ఒక్కరు బిఆరెస్ లోకి వాపస్ రావాలి**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకోవాలి**

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, జూలై 22 (నినాదం):** ఈటల రాజేందర్ పెద్ద మోసగాడని టికెట్ ఇచ్చి అన్నం పెట్టిన కేసీఆర్ తో పాటు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను నమ్ముకున్న కార్యకర్తల తో పాటు ప్రజలను కూడా మోసం చేశాడని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తాడు. మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈటల రాజేందర్ ది కేసీఆర్ ను విమర్శించే స్థాయి కాదని, కెసిఆర్ పెట్టిన భిక్షతో పదవులు పొంది ఇప్పుడు కేసీఆర్ నే విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. ఈటలకు రాజకీయ బిక్ష పెట్టి 2 సార్లు మంత్రిగా చేసిన కేసీఆర్ విమర్శించడం అంటే తిన్నింటి వాసాలు లెక్కబెట్టడమే అవుతుందని అన్నారు. దేవుడు లాంటి కేసీఆర్ను విమర్శిస్తే పుట్టగతులు ఉండవని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్నప్పుడు లేని బీసీల మీద ప్రేమ ఇప్పుడు కొత్తగా ఎలా పుట్టిందని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీలో ఉండి పార్టీకే వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి కావాలనుకున్న నీ ఆశలను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తిప్పి కొట్టారని అన్నారు. పేద ప్రజల నెత్తుటి రక్తాన్ని పీల్చి వందల ఎకరాలు కబ్జా చేస్తే దానిని సహించని కెసిఆర్ పార్టీ నుంచి బయటకు వెళ్ళగొట్టింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. కొడుకు బిడ్డ పేర్లు పక్కన రెడ్డి అని పెట్టుకున్న నీవు బీసీ ఎలా అయితావని ఆయన ప్రశ్నించారు. కమలాపూర్ లో ఉన్న ఈటెల బంధువులను ఏనాడైనా హైదరాబాద్కు తీసుకువెళ్లి కనీసం అన్నం పెట్టావా అంటూ ధ్వజమెత్తారు. ఈటల రాజేం దర్ బిసి ముసుగులో ఉన్న దొర అని అన్నారు. గుడ్లు అమ్ముకునే స్థాయి నుంచి బంగారు గుడ్లు అమ్ముకునే స్థాయి నుంచి బంగారు గుడ్లు అమ్ముకొని వరకు ఎలా ఎదిగామని ఆయన అన్నారు. హుజురాబాద్ గడ్డ బిక్ష పెడితే షామీర్పేట్ గడ్డ నాది అని ఎలా అంటావాని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో నాటి టిఆర్ఎస్ కార్యకర్తలను మభ్యపెట్టి తన వెంట తిప్పుకొని ఇప్పుడు షామీర్పేట్ కి వెళ్లి వాళ్లను నట్టేట ముంచారని అన్నారు. ఈటెల వెంట వెళ్లిన టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధైర్య పడవద్దని టీఆర్ఎస్ తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని, ఈటలను నమ్ముకొని మోసపోయిన వారంతా తిరిగి వస్తే వారికి ఎప్పుడు ఆహ్వానం పలికేందుకు హుజురాబాద్ నియోజకవర్గం లో నేను సిద్ధంగా ఉంటానని అన్నారు. ఈటల రాజేందర్ బిఆర్ఎస్ కార్యక ర్తల జోలికి వచ్చి ఇబ్బందులకు గురి చేస్తే చూ స్తూ ఊరుకోనని హెచ్చరించారు. ఈటల రాజేందర్ పార్టీలో చేరక ముందే మా నాన్న సాయినాథ్ రెడ్డి, కెప్టెన్ లక్ష్మీ కాంతారావు హుజురాబాద్ నియోజకవర్గం లో అన్ని స్థానాలు గెలిపించాలని గుర్తు చేశారు. హుజురాబాద్ గడ్డ ఎప్పటికీ కెసిఆర్ అడ్డాగానే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న గ్రామపంచాయతీ మున్సిపల్ అన్ని ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతి పోటీలో టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి తీరుతానని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తో వెళితే నన్ను బిజెపిలో కలుస్తానంటూ మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. అలా అయితే ఇటీవల ఈటెల రాజేందర్ బట్టి విక్రమార్కతో ఒక ఫంక్షన్కు వెళ్లారని అక్కడ దిగిన ఫోటో తను అఫీషియల్ అకౌంట్లో పోస్ట్ చేశారని అలా అయితే ఈటల రాజేందర్ కూడా కాంగ్రెస్లో చేరుతున్నారా అని ఆయన ప్రశ్నించారు. బండి సంజయ్ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి పడ్డారని ఈటెల మాట్లాడుతున్నారని బండి సంజయ్ ట్రాప్ లో పడింది నేను కాదని ఈటలనేనని అన్నారు. హుజరాబాద్ నియోజకవర్గం లోని కొన్ని గ్రామాలకు 25 వేల చొప్పున పంపించి తన ఇంటి ముందు ధర్నా చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టుమని 200 మంది కూడా వెళ్లలేదని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఈటెల రాజేందర్ ను ఎప్పుడో మర్చిపోయిందని, ఇక హుజురాబాద్ లో ఈటెల రాజేందర్ కి ఎలాంటి మద్దతు దొరకదని విషయాన్ని మర్చిపోకూడదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన ఘాటుగా స్పందించారు. హుజురాబాద్ నియోజకవర్గం లో దళిత బంధు రెండో విడత వెంటనే అమలు చేయాలని, సుమారు 40000 మంది ఇంద్ర మహిళ కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని వారందరికీ వెంటనే ఇందిరమ్మ ఇల్లు కూడా కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను హుజురాబాద్ లో పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు వదిలిపెట్టేదే లేదని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రావు, ఎంపీపీలు రాణిసురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కన్నూరి సత్యనారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్, రాజేశ్వరరావు తక్కలపల్లి, సంగేమ్ ఐలయ్య, రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు పోటీ ప్రపంచంలోకి అడుగు పెట్టాలి



**కరీంనగర్, జులై 22(నినాదం):** డిజిటల్ యుగపు యువతులు, బాలికలు చదువుల తల్లి సరస్వతిని నమ్మి విద్యావంతులై వంటింటి కుందేళ్లు కాకుండా పోటీ ప్రపంచంలో రాణించే మహారాణులుగా ఎదగాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ అధ్యక్షులు కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ రిజినల్ స్పోర్ట్స్ స్కూల్ ఆవరణలో లీడ్ ఇండియా, శాతవాహన లయన్స్ క్లబ్బులు సంయుక్తంగా నిర్వహించిన జాతీయ పతాక ఆమోద దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన మాట్లాడుతూ 22 జులై 1947 రోజున నాటి భారత రాజ్యాంగ సభ మన జెండాను ఆమోదించడం ఒక స్వతంత్ర భారతంలో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోయిందని అన్నారు. మచిలీపట్నానికి చెందిన తెలుగు తేజం పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకం మధ్య అశోకుడి ధర్మ చక్రం చేర్చబడిందని, త్రివర్ణాలు ధైర్యం, త్యాగం, శాంతి, ఐక్యత, సంపద, ప్రగతి లాంటి అంశాలను సూచిస్తున్నాయని పేర్కొన్నారు. మన వ్యక్తిగత, కుటుంబ, పౌర సమాజ సమస్యల పరిష్కారానికి ఏకైక శక్తివంతమైన ఔషధం విద్య మాత్రమే అని నమ్ముతూ, ఇష్టపడుతూ కష్టపడి చదవాలని ఉద్బోధ చేశారు. జాతీయ పతాక ఆమోద దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ బాధ్యులు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం డా బుర్ర మధుసూదన్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కొత్వాల్ శ్రీనివాస్ సభాధ్యక్షత వహించగా లీడ్ ఇండియా బాధ్యులు లయన్ ఎం. మహేందర్, పాఠశాల ఉపాధ్యాయులు గుండు రమణయ్య, సాల్మన్ రెడ్డి, బి. శ్రీనివాస్, జి. శ్రీనివాస్, జి. వేదవతి, జి. మాదవీలత, తదితరు లతో పాటు 180 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పనితీరుపై పార్టీలోకి చేరికలు



**మల్యాల ,జులై 22 (నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరుపై ఇతర పార్టీల నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతు న్నారని స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు .మంగళవారం మండలం లోని మద్దుట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు బోయిన్ పెల్లి అరుణ్ రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్ గౌడ్, సత్యంరావు 30 మంది పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల, పార్టీ కార్యకర్తల సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపునిస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ,పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి, రామలింగారెడ్డి ,శ్యాంసుందర్ ,మైపాల్ రావు, మిట్టే శ్రీను ,నులుగొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



**జమ్మికుంట, జూలై 22 (నినాదం)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో పదవ తరగతి చదివే విద్యార్థులకు మంగళవారం మోడీ గిఫ్ట్ గా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా బిజెపి నాయకులు సైకిళ్ళ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంటు పరిధిలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోడీ కానుకగా బండి సంజయ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిల్ చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో కూడా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ షూస్ లాంటివి అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొలకాని రాజు, ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, పొన్నగంటి రవి కుమార్ పి జే ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు




**కరీంనగర్, జులై 22(నినాదం)** కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రదాత మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. వినోద్ కుమార్ జన్మదినం సందర్భంగా నగర అధ్య క్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌక్ లో సంబరాలు నిర్వహించారు. బారి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. బాటసారులకు మిఠాయిల తో పాటు పూల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చల్ల హరి శంకర్ మాట్లాడుతూ,కరీంనగర్ పట్ట ణం స్మార్ట్ సిటీ జాబితాలో లేకున్నా కేంద్ర ప్రభుత్వంతో పోరాడి తెలంగా ణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి స్మార్ట్ సిటీ సాధించారని.. తద్వారా తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరానికి ధీటుగా కరీంనగర్ ను మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో కలసి నగరాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. 2014వ సంవత్స రానికి ముందు కరీంనగర్కు గ్రామం గా ఉండేదని.. 2014వ సంవ త్సరంలో ఎంపీగా వినోద్ కుమార్ గెలవగానే స్మార్ట్ సిటీ సాధించి నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు. వారు ఎంపీగా ఓడిపోయినా కూడా.. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలతో మమేకమ వుతూ.. కార్యకర్తలకు అండగా ఉంటున్నారని తెలిపారు.మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ గారు కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు, బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేష్ ,కంసాల శ్రీనివాస్, గందె మాధవి , మహేష్, గుగ్గిళ్ళ జయశ్రీ- శ్రీనివాస్ నందెల్లి రమాదేవి ,కుర్ర తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి , బిఆర్టియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్య క్షులు డివిజన్ ఇన్చార్జులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు



**మల్యాల, జులై 22( నినాదం):** కరీంనగర్ మాజీ ఎంపీ బోయినిపెల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు మంగళవారం బ్లాక్ చౌరస్తాలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ ,సింగిల్ విండో చైర్మన్ లు ఐ లేని సాగర్ రావు ,బోయినిపెల్లి మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ శ్రీలత, మాజీ సర్పంచ్ సుంకె లచ్చన్న ,గడ్డం మల్లారెడ్డి ,నల్లాల బుచ్చన్న ,ఎడిపల్లి అశోక్, అనిల్ రెడ్డి ,సామల దేవరాజం, బెజ్జంకి చిన్న దుర్గయ్య, అజార్, కొంక నరసయ్య, మిట్టపల్లి దశరథం, మల్లేశం గౌడ్, రియాజ్, కాలి కంటి స్వామి పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్‌గా త్రినాథ్ దత్తు



**కరీంనగర్ జులై 22(నినాదం):** మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ కరీంనగర్‌లో అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన త్రినాథ్ దత్తు మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఐఎఎస్ ని స్వయంగా కలిసి హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ తరపున జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, త్రినాథ్ దత్తు ని ప్రత్యేకంగా అభినందించారు. సమర్థవంతమైన సేవలందించి ప్రజా సేవలో పరిపూర్ణత సాధించాలని, కార్మికుల హక్కులకు కట్టుబడి ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. తాజా బాధ్యతలలో విజయవంతంగా రాణించాలని, టీఎన్జీవోల సంఘం తరపున పూర్తి మద్దతు వుంటుందని అధ్యక్షుడు తెలిపారు.ఈ కార్యక్ర మంలో టీఎన్జీవోల సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాయకులు కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, ఆరవెల్లి రాజేశ్వరరావు, పవన్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పోలీస్ వాలీబాల్ టోర్నమెంట్



**మల్యాల, జులై 22 (నినాదం):** మల్యాల పోలీస్ సర్కిల్ పరిధిలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్ అవేర్నెస్ లో భాగంగా మూడు మండలాలకు రెండు రోజులపాటు వాలీబాల్ టోర్నమెంటు నిర్వహించగా మంగళవారం ముగిసినవి .మ ల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి మండలాలకు చెందిన 7 టీములు పోటీలలో పాల్గొనగా కొడిమ్యాల మండలం నెమలికొండ టీం పెగడపల్లి టీం ఫైనల్లో తలపడగా నెమలికొండ టీం గెలుపొందడం జరిగింది. ఫైనల్ కు చేరిన జట్లకు సిఐ నీలం రవి ప్రైజ్ మనీ అందజేసి ఫైనల్ గెలుపొందిన టీంకు ట్రోఫీ బహూకరించారు. ఫైనల్ మ్యాచ్ లో ఆడిన ప్లేయర్ల నుండి అత్యుత్తమ ప్రదర్శన చేసిన బెస్ట్ క్రీడాకారులను ఎంపిక చేసి తదుపరి జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని మల్యాల ఎస్ఐ నరేష్ తెలిపారు. కొడిమ్యాల ఎస్ఐ సందీప్ కొడిమ్యాల టీంను అభినందించారు.

## సిఎం సహాయనిధి చెక్కులు అందజేసిన సుడా చైర్మన్



**కరీంనగర్, జులై 22(నినాదం):** అనారోగ్యంతో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సుడా కార్యాలయంలో లబ్ధి దారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు నరేందర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు వివిధ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధిచేకూరేవిధంగా కృషి చేస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. చెక్కులు పొందిన వారిలో మంద మహేందర్, సర్దార్ని దర్శన్ కౌర్,ఆస్మా సుల్తానా, మహమ్మద్ యూసుఫ్, షమీనాబేగం,గాజుల తిరు పతి తదితరులు ఉన్నారు.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యాయత్నం



**జమ్మికుంట, జులై 22 (నినాదం):** జమ్మికుంట పట్టణం లోని శాలవాడకు చెందిన సిలివేరు రమ అనే మహిళ తల వెంట్రుకలకు పెట్టు కునే మందు తాగి పట్టణంలోని నాయిని చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది . కుటుంబంలో ఏర్పడిన కలహాల వల్లనే హెయిర్ డ్రై సేవించి నాయిని చెరువులో ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా విషయం తెలుసుకున్న పెట్రోలింగ్ పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మహిళను కాపాడి జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హుజురాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడి నుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి మెరుగైన చికిత్స కొరకు కుటుంబ సభ్యులు తీసుకువెళ్లినట్లు సమా చారం. ప్రస్తుతం మహిళ ఆరోగ్యం నిలకడగా ఉందని ఆత్మహత్య యత్నానికి కారణం పూర్తిగా తెలియ రాలేదు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా జమ్మికుంట రైల్వే స్టేషన్

**నడిరోడ్డుపై గుడుంబా సేవిస్తూ వికృత చేష్టలు**

**మద్యం మత్తులో వాగ్వాదం వ్యక్తిపై బ్లేడుతో దాడి**

**బాధితుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన స్థానికులు**





**జమ్మికుంట, జులై 22 (నినాదం) :** జమ్మికుంట రైల్వే స్టేషన్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా మారింది. నిత్యం జమ్మికుంట రైల్వే స్టేషన్ కు వివిధ ప్రాంతాల నుండి ఎంతో మంది ప్రయాణికులు వస్తూ పోతూ ఉంటా రు. పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో జమ్మికుంట చౌరస్తా కు అతి సమీపంలో ఉన్న రైల్వే స్టేషన్ లో అసాంఘిక కార్యకలాపాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయి. ఎక్కడి నుండి వస్తారో తెలియదు కానీ కొంత మంది వ్యక్తులు ఇక్కడ అడ్డగా మార్చు కొని అడ్డగోలుగా గుడుంబా సేవిస్తూ రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణికులను బహిరంగంగానే ఇబ్బం దులకు గురి చేస్తున్నారు. వీరు ఉదయం నుండి గుడుంబా సేవిస్తూ అలాగే టైర్లు పంచర్ అతికించే సొల్యూషన్ లాంటి పదార్థాలను సేవిస్తూ ఎప్పుడు చూసినా మత్తుగా ఉంటూ ఇష్టం వచ్చిన రీతిలో ప్రవర్తిస్తున్నారు. వీరి స్వస్థలం ఎక్కడో తెలియదు. ఎక్కడి నుండి వస్తారో తెలియదు. స్థానిక ప్రజలు మాత్రం మీరు ఆగడాలను భరించాల్సి వస్తుంది. వారికి ఎదురుతిరిగి ఎవరైనా మాట్లాడితే దాడులకు తెగబడుతున్నారు. దీనితో ప్రయాణికులు భయపడుతూ ప్రయాణం చేయాల్సిన దుస్థితి ఇక్కడ నెలకొంది. గతంలో బీహార్ కు చెందిన ఒక యువకుడు జమ్మికుంట రైల్వే స్టేషన్ లోని బాత్రూంలో మహిళలను వెంటిలేటర్ నుండి ఫోటోలు వీడియోలు తీస్తూ ఉండగా వారి బంధువులు చూసి అతడిని పట్టుకొని రామగుండం రైల్వే పోలీసులకు అప్పగించారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 6:30 గంటల ప్రాంతంలో ఇదే ముఠాకు చెందిన వ్యక్తులు ఫుల్లుగా మద్యం సేవించి బ్లేడుతో దాడులు చేసుకోగా ఒక వ్యక్తికి మెడపైన చేతి పైన తీవ్రమైన బ్లేడ్ గాయాలు కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. ఇది గమనించిన స్థానికులు అతనిని 108 ద్వారా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రికి వెళ్లినప్పటికీ వైద్యులు వైద్యం అందించే క్రమంలో ఆ వ్యక్తిని ఎన్నిసార్లు పిలిచినా పలకకుండా పూర్తిగా మత్తులో ఉన్నాడని డాక్టర్లు పేర్కొన్నారు. గాయపడిన వ్యక్తి వివరాలు తెలియ రాలేదు. ఇలాంటి ఘటనలు రోజు జరుగుతున్న రైల్వే అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. ఇక్కడ కొంతమంది మహిళలు కూడా బహిరంగంగానే మద్యం సేవిస్తూ అసభ్య పదజాలంతో స్టేషన్కు వచ్చిపోయే ప్రయాణికులను దూషిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## చలో గన్ పార్క్‌కి తరలిన తెలంగాణ ఉద్యమకారులు



**జమ్మికుంట, జూలై 22 (నినాదం):** హైదరాబాదులో నిర్వహించే ఛలో గన్ పార్క్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి తెలంగాణ ఉద్యమకారుల విభజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ఇల్లందకుంట వీణవంక కమలాపూర్ మండలాల నుంచి ఉద్యమకారులు బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా ఉద్యమకారులు జమ్మికుంట లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరుల కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారులు తమ సమయాన్ని వృధా చేసుకుని తమ ఆర్థిక విధానాన్ని చిన్నాభిన్నం చేసుకుని ప్రాణాలకు సైతం తెగించి కొట్లాడి తెచ్చుకున్నటువంటి స్వరాష్ట్ర సాధనకై ఉద్యమించిన ఉద్యమకారులని విస్మరించడం వారికి తగిన గుర్తింపును ఇవ్వకపోవడం చేసినందున ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం ఉద్యమకారుల ని గుర్తించి మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను త్వరతగినగా నెరవేర్చాలని ఝూర?ండ్ రాష్ట్రం తరహాలో రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల ఇండ్ల స్థలాన్ని మంజూరు చేసి అదే విధంగా పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి శాంతియుతంగానే తెలియజేయడానికి ఈ చర్యగా చలో గన్ పార్క్ కార్యక్రమం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర యువజన కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, జిల్లా కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, నియోజక వర్గం కార్యదర్శి ఆరె రమేష్ రెడ్డి, నాయకులు పెద్ది కుమార్, నర్రా భూమిరెడ్డి, గురుకుంట్ల రాజీరూ, మారపల్లి అంజన్న, మహేంద్ర చారి, తాడెం దిలీప్, రేణికుంట్ల రవి, బిజిగిరి శ్రీకాంత్,పూరేళ్ల శ్రీనివాస్ ఆకినపల్లి వెంకటేష్, గురుకుంట్ల సాంబయ్య పాల్గొన్నారు.

## సాగరిక జయంతి సందర్భంగా
## శివాలయంలో పేదలకు అన్నదానం



**జమ్మికుంట, జులై 21 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని కృష్ణకాలానికి చెందిన ముంజాల రాజేశం-వనజల దంపతుల కుమార్తె సాగరిక జయంతి సందర్భంగా అన్నపూర్ణ సేవ సమితి ద్వారా శివాలయం (బొమ్మలగుడి)లో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తమ కుమార్తె జ్ఞాపకార్థం వందలాది మంది నిరుపేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టిన అన్నపూర్ణ సేవా సమితి సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిరోజు వందలాది మంది నిరుపేదలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడం గొప్ప విషయం అని ఇలాంటి సేవా కార్యక్రమంలో నేను కూడా పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని వారు అన్నారు. వేడుకల పేరుతో వృథా ఖర్చు చేయడం కన్నా ఇలాంటి కార్యక్రమం చేస్తే నలుగురికి ఉపయోగపడుతుందని అన్నారు.

## అర్హులందరికి దళిత బంధు అందేలా కృషి చేస్తాం



**జమ్మికుంట, జూలై 22 ( నినాదం):** గత సంవత్సరం డిసెంబర్ 27న దళితబందు రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ, నియోజకవర్గంలోని దళిత బంధు లబ్దిదారులను ఏకంచేసి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ని పలుమార్లు కలిసి వినతిపత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందించిన ప్రణవ్ దళితబందు నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇవ్వగా,ఇచ్చిన మాట ప్రకారం జనవరి 27న తెలంగాణ ప్రభుత్వం నుండి ఎస్సీ కార్పొరేషన్ నుండి దళితబంధు నిధులు మంజూరు చేయాలనీ ఆర్డర్ కాపీ జారీ చేసారనీ,నిధులు రావడానికి కృషి చేసిన ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు దళిత బంధు సాధన సమితి నాయకులు.అనంతరం వారు మాట్లాడుతూ ఆర్డర్ కాపీ వచ్చిన అనంతరం ఎమ్మెల్సీ కోడ్ రాగా మార్చి 10న ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ను కలిసి వెంటనే మంజూరు చేయాలనీ సాధన సమితి సభ్యులం వినతిపత్రం అందించగా మే 25న గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుపెట్టారనీ,ఇప్పటివరకు నియోజకవర్గంలో లక్ష నుండి రెండు లక్షలలోపు ఉన్న లబ్దిదా రులకు 300 మందికి నిధులు విడుదలయ్యాయ ని,అర్హులైన ప్రతి లబ్దిదారునికి దళిత బంధు అందు తుందని ఎవరువిలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని అన్నారు.ఎన్నికల తరువాత కూడా ఈ ప్రక్రియ కొనసాగుతుందని,ప్రభుత్వానికి సానుకూలంగా ఉండి ప్రతి ఒక్క లబ్దిదారులకు దళితబందు సాధన సమితి పక్షాన తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి నాయకులు కోలుగూరి సురేష్ ,మహంకాళి రమేష్,కోలుగూరి నరేష్,కోడెపాక రక్షిత్,రామంచ రాకేష్,అకినపల్లి ఆకాష్,ఇనుగాల బిక్షపతి,గాజుల కుమార్ పాల్గొన్నారు..

# వన మహోత్సవం కింద మొక్కలు నాటడాన్ని వేగవంతం చేయాలి

**జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కు అవసరమైన ఇసుక వివరాల పై నివేదిక సమర్పించాలి**

**పాఠశాలల్లో శానిటేషన్ ,ఆరోగ్య కమిటీలను ఏర్పాటు చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నలగొండ ప్రతినిధి జులై 22( నినాదం) :** పారిశుద్యం, ఆరోగ్య విషయాలపై పాఠశాల స్థాయి మొదలుకొని మండల, జిల్లా స్థాయి లో శానిటేషన్, హెల్త్ కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బిసి సంక్షేమ ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు లు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఆయా అంశాలపై సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో వనమహొత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ఈ అంశంపై ప్రతిరోజు పర్యవేక్షించాలని, ప్రత్యకించి ఈత చెట్లు ఎక్కువగా నాటాలని ఆదేశించారు.జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన ఇసుక వివరాలపై తక్షణమే నివేదిక సమర్పించాలని గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పెంచాలన్నారు. స్టోన్ క్రషర్ ధరలు నిర్ధారించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ను ఆదేశించారు. పాఠశాల పరిధిలో పారిశుద్ధం, ఆరోగ్యానికి సంబంధించి జిల్లా, మండల ,పాఠశాల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయా సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలల్లో అత్యవసరమైన సివిల్ పనులకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాలని ఆర్సిఓలను ఆదేశించారు. ఆయా పాఠశాలలకు గుడ్ల సరఫరా విషయమై శుక్రవారం నాటికి టెండర్లను పూర్తిచేయాలని, అలాగే సంక్షేమ శాఖకు సంబంధించి ఎయిడ్స్ అప్లియన్సెస్ విషయంలో వివరాలు సమర్పించాలని సంక్షేమ అధికారిని చెప్పారు .అంతకుముందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి కింద వచ్చిన దరఖాస్తులలో సాధ్యమైనన్ని ఆగస్టు 14 వరకు పరిష్కరించాల న్నారు.. ఇందిరమ్మఇండ్లకు సంబంధించి కొన్ని జిల్లాల లో ఇసుక. ఇబ్బంది ఉందని,ఇసుక అందుబా టులో ఉన్న జిల్లాలు ఇతర జిల్లాలకు ఇసుక సరఫరా చేయా లని చెప్పారు.ఇసుకకరణంగా ఎక్కడ ఇందిరమ్మ ఇండ్లు ఆగరాదన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు నిరుపేద లనే ఎంపిక చేయాలన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్దిదారుల ను గుర్తించాలన్నారు. రాష్ట్ర బి సి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డుతూ మహిళల ఉచిత బస్సు పథకం కింద 200 కోట్ల మహిళలు ప్రయాణం చేసి 6700 కోట్లు చెల్లిం చిన సందర్భంగా ఈ నెల 23 న రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు నిర్వహించాలన్నారు.అటవీశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వనమహొత్స వం కింద రాష్ట్ర వ్యాప్తంగా ఒకరోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పెద్ద ఎత్తున మొక్కలు నాటలన్నారు.పెద్ద మొక్కలు నాటాలన్నారు.రాష్ట్ర ఎస్ సి ఎస్ టి ,సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దివ్యంగుల కు ఎయిడ్స్ అప్లయెన్సెస్ కై లబ్ధిదారులను గుర్తించి జాబితా పంపాలన్నారు. అధన్పు కలెక్టర్లు జె.శ్రీనివాస్,నారాయణ్ అమిత్,సంబంధిత జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫెరెన్సు కు హాజరయ్యారు.

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్‌ను జయప్రదం చేయండి

**ఏఐవైఎఫ్.. ఏఐఎస్ఎఫ్ నేతల విజ్ఞప్తి**



**హుజూర్ నగర్, నేరేడుచర్ల, జూలై 22 ( నినాదం) :** 23వ తేదీన రాష్ట్ర వ్యాప్త వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ కార్యక్రమాన్ని నేరేడుచర్లలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల పాఠశాలల యాజమాన్యాలు సహకరించి విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు కొమ్రరాజు వెంకట్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు నేరేడుచర్ల మండల కేంద్రంలో జరిగిన ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ సంయుక్త సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు 8 వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని గత పది సంవత్సరాలుగా సంక్షేమ హాస్టల్స్ కు కనీసం సున్నాలు కూడా కొట్టలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్న దని,, గత ప్రభుత్వం చేసిన ఈ దుర్మార్గపు విధానానికి నేటి ప్రభుత్వ మైనా చరమగీతం పాడాలని, అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టాలని గత ప్రభుత్వ హామీ ఇచ్చి పోయిందని కావున విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పరికె భరత్,జయంత్,పరికె వివేక్, నక్క వెంకట్, ఎస్కె సైదా పాల్గొన్నారు.

## ఆంగ్లం ఉపాధ్యాయుడిపై చర్యలు చర్యలు తీసుకోండి

**ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు సురేష్**



**మహాదేవపూర్ జులై 22 (నినాదం):** గత కొంతకాలంగా ప్రైమరి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల బోధన చేసే ఉపాధ్యాయుడు పాఠశాలకు దుమ్మా కొడుతున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు, ప్రయివేట్ పాఠశాలనుండి అనేక మంది విద్యార్థులు మహాదేవపూర్ లోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో విద్యను అభ్యసించడానికి చేరుతున్నారన్నారని ఓ వైపు ప్రభుత్వ పాఠశాల టీచర్ల పనితీరు పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రైమరీ పాఠశాలలో ఆంగ్ల బోధన ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు సబ్జెక్ట్ లో వెనుకబడుతున్నారని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం పాఠశాలను తనిఖీ చేయగా ఆంగ్ల బోధన ఉపాధ్యాయుడు రాక నెల రోజులు దాటిందని హెచ్ ఎం చెప్పడం పట్ల విస్మయ్యం వ్యక్తం చేశారు. ఆయన స్థానంలో మరో ఉపాధ్యాయున్ని నియమించి విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు సంపూర్ణంగా విద్యను అందించేల కృషి చేయాలని ఉన్నతాధికారులను కోరారు. విధులకు దుమ్మా కొడుతున్న ఉపాధ్యాయుల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యం : కమిషనర్ హనుమంత రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 22 (నినాదం న్యూస్) :** వార్డు సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి అన్నారు. 100 రోజుల పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళ వారం 43 వ వార్డులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పారిశుద్యం, తాగు నీటి సర ఫరా, డ్రైనేజీ రోడ్ల మర మత్తు వంటి అంశాలపై అధికారులు దృష్టి సారిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ సత్య రావు ,శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏ ఈ తిరుమలయ్య , గౌసుద్దీన్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ శ్వేత,మనోజ్ ఇతరులు పాల్గొన్నారు.

## బ్లాకెమెయిల్‌కు పాల్పడుతున్న నకిలీ రిపోర్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్, ఎస్పీ లకు ఫిర్యాదు చేసిన కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు**





**భూపాలపల్లి, జూన్ 22 (నినాదం):** యూట్యూ బ్ ఛానల్ పేరుతో ప్రజలను ,అధికారులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతూ... జర్నలిజం వృత్తికే విలువ లేకుండా చేస్తున్న రిపోర్టర్ అని చెప్పుకుని తిరిగే వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి కాకతీయ క్లబ్ జర్నలిస్టులు కోరారు. మంగళవారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ను వేరు వేరుగా కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. జిల్లా కేంద్రంలో నివాసము ఉంటూ యూట్యూబ్ ఛానల్, పత్రిక పేరుతో ఇష్టారా జ్యంగా చలామణి అవుతు మరో పత్రికలో (న్యూస్ భూమ్) అక్రిడేషన్ కార్డు పొంది (కార్డు నం జెఎస్ బీడీ 03) పని చేస్తున్నుట్లు ఫిర్యా దులు చేశారు. తాను నడిపిస్తున్న యూట్యూబ్ చానెల్ కు అనుమతులు, హక్కులు లేవనీ ఫిర్యా దులో తెలిపారు. సమాజంలో తాను జర్నలి స్టునని చెబుతూ బ్లాక్మెయిల్ చేస్తూ అక్రమ వసూ ళ్లకు పాల్పడుతున్నారని తెలిపారు. సదరు నకిలీ విలేకరి పైన పెద్దపెల్లి, భూపాలపల్లి, హుజు రాబాద్ పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదు తో పాటు భూపాలపల్లిలో లిరౌడీషీట్‌లి కేసు ఉందని తెలిపారు. ప్రజలను అధికారులను బెది రింపులకు పాల్పడుతూ జర్నలిస్టుగా చెలమని అవుతున్న నకిలీ విలేకరి అక్రిడేషన్ కార్డును రద్దు చేయాలని, ఆయనపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ ప్రెస్ క్లబ్ కు చెందిన 80 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రైతులకు తప్పని యూరియా కష్టాలు



**కమలాపూర్ జులై 22 (నినాదం న్యూస్) :** మండలంలోని రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదు .మండల వ్యాప్తంగా సోమవారం ఓ మోస్తరు వర్షం కురువడంతో రైతులకు యూరియా అవసరం మరింత పెరిగింది. మంగళవారం కమలాపూర్ వ్యవసాయ సహకార సంఘం కు రెండు లారీలు 888 బస్తాల యూరియా రాగా రైతులు అధిక సంఖ్యలో సంఘము కార్యాలయంకు చేరుకున్నారు. ఎంత యూరియా వచ్చినా లైన్ లో గంటల తరబడి ఉంటే తప్ప యూరియా దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కోసం లైన్ లో రైతులు, మహిళా రైతులు చెప్పులు వరుస క్రమంలో పెట్టి నిరీక్షించే పరిస్థితులు నెలకొన్నాయని రైతులు వాపోతున్నారు.లైన్ లో చెప్పులు లేకపోతే యూరియా బస్తా దొరకడం కష్టంగా మారింది.అదేవిదంగా ప్రయివేట్ పర్టిలైజర్ షాప్ డీలర్లు వద్ద యూరియా బస్తాల కొనుగోలు చేస్తామంటే వారు యూరియా బస్తాలతో పాటుగా మిశ్రమ ఎరువుల బస్తాలు కొంటేనే యూరియా బస్తా ఇస్తా మంటూ షరతులు పెడుతున్నారని,అలాగే ఒక యూరియా బస్తాకు ఒక నానో ద్రవరూప యూరియా కొనుగోలు చేయాలని ఇబ్బంది పెడుతున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. అది అలా ఉంటే ప్రయివేట్ డీలర్లు రైతులను అట్ల ఇబ్బంది పెడుతుంటే వ్యవసాయ సహకార సంఘమవద్ద గుళికల యూరియా బస్తాల కోసం వచ్చి గంటల కొద్దీ లైన్ లో ఉంటే ఒక రైతుకు మూడు బస్తాల గుళికల యూరియా బస్తాలు, దానితో పాటుగా ఒక అర లీటర్ నానో ద్రవరూప యూరియా లింక్ పెట్టి వ్యవసాయ సహకారాసంఘము వారు సైతం అలాగే ఇస్తున్నా రని అవసరం లేకున్నా నానో యూరియా తీసుకోవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా రైతులకు ఇబ్బంది లేకుండా సరిపడా యూరియా ఇతర మిశ్రమ ఎరువులు, నానో యూరియా తో సంబంధం లేకుండా అందచేయాలని ప్రభుత్వ అధికారుల ను రైతులు కోరుతున్నారు.యూరియా పంపిణీ వద్ద ఎలాంటి గొడవలు జరగకుండా స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## రైతులతో కలిసి వరి నాటు వేసిన ఎమ్మెల్యే



**మిర్యాలగూడ జూలై 22 ( నినాదం) :** మిర్యాలగూడ ప శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రజల మనిషి అనునిత్యం ప్రజల్లో ఉండే ఎమ్మెల్యే రూటు సపరేటు ఆయన ఏది చేసినా సంచలనమే..మంగళవారం మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామంలో రైతులతో కలిసి ట్రాక్టర్ తో దమ్ము చేసి మహిళలతో కలిసి నాట్లు వేశారు. రైతులకు అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. అనంతరంమాట్లాడుతూ రైతులతో కలిసి వ్యవసాయ చేయడం చాలా సంతోషంగా ఉంది.. రైతన్నల కష్టాన్ని మనం రైతుగా మారినప్పుడే పూర్తిగా అర్థం అవుతుంది అని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్నపూర్ణగా పిలుస్తారు ఆ పేరు రావడానికి రైతన్నల పాత్ర కిలయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నుంచి రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు 500 బోనస్ ఇలా అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ రైతు ప్రభుత్వంగా రైతుల పక్షాన పనిచేస్తుంది అని అన్నార.గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా కేవలం వందల ఎకరాలు ఉన్న భూసాములను ప్రభుత్వం ధనంతో పోషించింది అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిన్నర లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మన మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి క్యాబినెట్ ఏకాభిప్రాయంతో రాష్ట్రంలో రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు , బీసీ రిజర్వేషన్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ఇలా అనేక సంక్షేమాలను పేదలకు అందించింది అని అన్నారు.ప్రజా పాలన అందిస్తున్న మన ప్రజా ప్రభుత్వానికి మీ అందరి ఆశీర్వాదాలు ఉండాలి.. మన చేసిన సంక్షేమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## రైతులకు పురుగుమందుల వాడకంపై అవగాహన



**ఎల్కతుర్తి.జులై 22 (నినాదం) :** మండలంలోని జీలుగుల గ్రామంలో ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ నిధి నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ. (బీసీఐ )ఉత్తమ పత్తి యాజమాన్య పథకం ఆధ్వర్యంలో బీసీఐ ప్రాజెక్ట్ మాస్టర్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ వంగ రఘు మాట్లాడుతూ. సహజ వనరులు సమగ్ర సస్యరక్షణ మరియు పురుగుమందుల కొనుగోలు వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. పత్తి చేనులో అంతర, రక్షక, ఏర, పంటలు సాగు చేస్తూ పంట వైవిధ్యాన్ని పాటించాలని, సరైన పోషకాలు, సరైన సమయంలో సరైన ప్రదేశంలో సరైన మోతాదులో వాడుకోవాలని, సూచించారు. పశువులపెంట చెరువు మట్టి బయో ఫెర్టిలైజర్స్ వినియోగించి భూసారం పెంచుకోవాలని, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మైక్రో ఇరిగేషన్ పద్ధతులు వాడాలని. అన్నారు.పూత, కాత దశలలో సాలు విడిచి సాలు పద్ధతిలో నీటి తడులు అందించాలని,45 రోజుల వరకు ఎలాంటి పురుగు మందులు పిచికారి చేయకుండా వావిలాకు,వేప కషాయం తయారు చేసుకొని వాడుకోవాలని, సూచించారు.ట్రైకోడెర్మా విరిడి, బావేరియా, సుడోమోనాస్ లాంటి జీవన ఎరువులు ఉపయోగించాలని, పంట ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటిన తర్వాత తక్కువ విష ప్రభావం కలిగిన పురుగు మందులను బొట్టు పద్దతిలో చేసుకోవాలని, పురుగుమందుల పిచికారి సమయంలో తప్పనిసరి సరైన పరికరాలతో సరైన వాతావరణ పరిస్థితుల్లోనే పిచికారి చేయాలని, 18 సంవత్సరాలు నిండిన ఆరోగ్యవంతమైన వ్యక్తులు పురుగుమందులపై శిక్షణ నైపుణ్యం కలిగి ఉండాలని, అన్నారు.గర్భిణీ స్త్రీలు బాలింతలు పిచికారి సమయంలో వెళ్లినట్లయితే అనారోగ్యం అంగవైకల్యం వస్తుందని, వాడిన పురుగుమందు డబ్బాలను నిర్వీర్యం చేయాలని తద్వారా నీటి ఆవరణ వ్యవస్థ కాపాడవచ్చని, ఒకే గ్రూపుకు చెందిన పురుగుమందులను మళ్లీమళ్లీ స్ప్రే చేయకూడదని, అన్నారు.అత్యధిక విషపూరితమైన పురుగు మందులు వాడకూడదని వాటికి ప్రత్యామ్నాయ పురుగుమందులను వాడుకోవాలని, అత్యంత విషపూరితమైన పురుగుమందులను దశలవారీగా తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిలుగుల క్లస్టర్ వ్యవసాయ శాఖ ఏఈఓ తిరుపతి మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయానికి రావాలని,పంటలో వచ్చే చీడపీడల నివారణకు అగ్నస్త్రం, దశపర్ణి కాషాయం, పంచగవ్య, పుల్లటి మజ్జిగ,నిమస్త్రం, వంటి కషాయాలు వాడడం వల్ల పంటలో పురుగులు తెగుళ్లు నివారించుకోవచ్చని అన్నారు. ఆసక్తి ఉన్న 20 మంది రైతులకు కషాయాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో 80 మంది గ్రామ రైతులు మరియు బిసిఐ ఫీల్డ్ ఫెసిలిటేటర్స్ మోహన్ రాజేందర్. మౌనిక. లత. తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రధాన కార్యదర్శిగా రాము ఎన్నిక



**కమలాపూర్ జులై 22 (నినాదం) :** అంబేద్కర్ యువజన సంఘం కమలా పూర్ మండల ప్రధాన కార్యదర్శి గా కొలుగూరి రాము ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి గా కోలగూరి రాము ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొల్లం పల్లి శద్రిక్, జిల్లా కార్యదర్శి పుల్ల వినోద్, మండల అధ్యక్షులు పుల్ల హేమంత్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పేరుక శ్రీను, ఇనుముల కర్నాకర్, వెల్పుల నరేష్, అకినేపల్లి సజీత్, ఇసంపెల్లి స్టాలిన్, కొలుగూరి హరీష్, శనిగరపు జోహార్, మాట్ల అన్వేష్, బండ్ల విష్ణు, గిన్నారపు సుదీర్, పుల్ల వివేక్, గిన్నారపు సుందర్ మాట్ల వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుముక సమస్యను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం

**న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బోట్ల**




**మిర్యాలగూడ జూలై 22( నినాదం) :** పని ఒత్తిడి వలన వెన్నుముక సమస్యలు వస్తున్నాయని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం ఉందని యశోద హాస్పిటల్ ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బొట్ల తెలిపారు. మంగళవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఓ మహిళ గత ఆరు నెలలుగా వెన్ను నొప్పితో బాధపడుతూ అశ్రద్ధ చేసిందన్నారు. నొప్పి తీవ్రతరం కావడంతో నడవలేని స్థితిలో ఉన్న ఆ మహిళ హైదరాబాదులోని మలక్పేట్ లో గల యశోద హాస్పిటల్ ను సంప్రదించిందన్నారు. ఆమెకు వైద్య పరీక్షలను నిర్వహించిన అనంతరం వెన్ను భాగములో కణితి ఏర్పడిందని తెలిపారు. అత్యంత ఆధునిక వైద్య సౌకర్యాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా వెన్నుముకలో ఏర్పడిన కనితిని తొలగించిన కొలది రోజుల్లోనే ఆమె యధావిధిగా తన దైనందిన జీవిత పనులను చేసుకుంటుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు వెన్నుముక సమస్యలు వస్తే తక్షణమే చూపించుకోవడం మంచిదని గుర్తు చేశారు ఆయన వెంట యశోద హాస్పిటల్ సిబ్బంది వాసు కిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై మండల స్థాయి కార్యచరణ



**హుజూర్నగర్, చింతలపాలెం జులై 23(నినాదం) :** చింతలపాలెం మండల పరిధి లోని దొండపాడు గ్రామంలో, బిజెపి మండల అధ్యక్షులు పత్తిపాటి విజయ్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల మండల స్థాయి కార్యచరణనిర్వహించబడింది. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు బొబ్బభాగ్యరెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి బలోపేతం కలిగించే కీలక అవకాశంగా ఉపయోగించుకోవాలి. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ ఓటును గెలవాలంటే కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధానాలు, అభివృద్ధి కృషిని నిక్షిప్తంగా వివరించాలి" అని అన్నారు.ప్రజల మద్దతును పొందే మార్గం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను చేకూర్చడమే అని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా, ఆయు ష్మాన్ భారత్, ఉజ్వలా యోజన, ఆవాస్ యోజన, హర ఘర్ జల్ వంటి పథకాలు దేశంలోని కోటి మందికి పైగా లబ్ధి చేకూర్చినట్లు గుర్తు చేశారు. కార్యకర్తలు సాధారణ ప్రజల జీవితాల్లో చోటుచేసుకున్న మార్పులను నిస్సందేహంగా ప్రజలకు వివరించాలి అని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అన్ని అబద్ధపు ప్రచారాలు చేసింది అమలకు చేతకాని 420 హామీలతో మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసింది...ఈ వర్క్‌షాప్‌లో ఎన్నికల నిర్వహణ, ఓటర్ల విశ్లేషణ, ప్రచార వ్యూహాలు, బూత్ స్థాయి సమన్వయం, సోషల్ మీడియా వినియోగం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించబడింది.ప్రతి కార్యకర్త అభివృద్ధి ప్రజల మధ్య నమ్మకం నింపా లని భాగ్యరెడ్డి స్పష్టంగా పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల మండల ప్రభారీ బాల వెంకటేశ్వర్లు, కాటిబోయిన లింగరాజు, బండారు నాగరాజు, కొమ్ము రమేష్, మామిడి వెంకటేశ్వర్లు, పొల్లనరసింహారావు, కొంకాయల మస్తాన్ రెడ్డి, భీమన చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కలను తీర్చేదెప్పుడు


**బీజేపీ మండల అధ్యక్షుడు పూర్ణచందర్**



**మహాముత్తారం, జూలై 22(నినాదం):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదోడి సొంతింటి కలను తీర్చుతామని ఇచ్చిన మాట ఏమైందని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ ప్రశ్నించారు. మహాదేవపూర్ మండలం కేంద్రంలో వికలాంగుల సైకల్ ల పంపిణి కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు వారం రోజుల్లోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభిస్తామని ప్రకటించి వారం రోజులు పూర్తయిందని ఆయన గుర్తు చేశారు. మహాముత్తారం మండలంలో ఇండ్లు ఇచ్చే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా అని ఆయన ప్రశ్నించారు. రాబోవు స్థానిక ఎలక్షన్ లో ఓట్ల కోసమే ఆశ చూపడానికే ప్రకటనలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మళ్లీ కొత్త హామీలను ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ ప్రాంత పేద ప్రజల మీద నిజమైన ప్రేమ ఉంటే ముందు ఇందిరమ్మ ఇండ్ల లిస్ట్ విడుదల చేసి తరువాత స్థానిక సంస్థల ఎన్నికల పోటీకి రావాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా మంత్రి ఇందిరమ్మ లిస్ట్ విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.

## చెరువు కాదది.. అది రోడ్డే..!

**డ్రైనేజీ లేక... రహదారిపైకి వరద నీరు**



**కోదాడ/అనంతగిరి, జూలై 22 (నినాదం) :** అనంతగిరి మండలం పాలవరం గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కురిసిన వరదపునీరు రహదా రుల పైకి వచ్చి గ్రామస్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. ఒక్కరోజు కురిసిన వర్షానికి రహదారి మొత్తం చెరువును తలపిస్తుంది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఘనంగా జాతీయ పతాక ఆమోద దినోత్సవ ర్యాలీ





**సుల్తానాబాద్, జూలై 22(నినాదం):** లయన్స్ క్లబ్, శ్రీవాణి డిగ్రీ కళాశాల, విజ్ఞాన్ హై స్కూల్ ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ పతాక ఆమోద దినోత్సవ ర్యాలీని ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ హనుమండ్ల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, జెండా ఊపి జాతీయ పతాక దినోత్సవ ర్యాలీని ప్రారంభించా రు. లయన్స్ క్లబ్ ప్రతినిధులతో పాటు శ్రీవాణి డిగ్రీ కళాశాల, విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థు లు ఉత్సాహంగా 100 మీటర్ల భారీ త్రివర్ణ పతా కాన్ని చేత పట్టుకుని దేశభక్తి నినాదాలతో పట్టణం లోని పోలీస్ స్టేషన్, రాజీవ్ రహదారి మీదుగా మున్సిపల్ కార్యాలయం గుండా ర్యాలీలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి హనుమం డ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ.. గొప్ప దేశభక్తుడు, తె లుగు బిడ్డ, పింగళి వెంకయ్య 1947 జూలై 22వ తేదీన ప్రస్తుతం ఉన్నటువంటి జాతీయ జెండాను రూపకల్పన చేసి భారత రాజ్యాంగ పరిషత్ సమా వేశంలో ఆమోదింపజేసిన జూలై 22వ తేదీని ప్రతి ఏటా "జాతీయ పతాక ఆమోద దినోత్సవం" గా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా చీ ఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రి లీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, ఉపాధ్యక్షు లు పూసాల సాంబమూర్తి, సీనియర్ సభ్యులు గజబీంకర్ జగన్, పిట్టల వెంకటేశం, చకిలం వెం కటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ గౌడ్,అధ్యాపకులతో పాటు విద్యార్థినీ,విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల నియంత్రణ

**నీరు నిల్వ,డ్రైనేజీలో చెత్త వేయకుండా అవగాహన**

**సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల పై రివ్యూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, జూలై 22(నినాదం):** మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన సీజనల్ వ్యాధులను నియంత్రించవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ్ శ్రీ తో కలిసి సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టా ల్సిన చర్యల పై సంబంధిత అధికారులతో రి వ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు పారిశుధ్య నిర్వహణ చాలా కీలకమని అన్నారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు స్థానిక సంస్థల అధికారులు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని, ప్రతి రోజూ పారిశు ధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. రోడ్ల పై చెత్త రెగ్యులర్ గా క్లీన్ చేయా లని, ప్లాస్టిక్ వాడకుండా అవగాహన కల్పించా లని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని, నీరు నిల్వ ఉంటే వచ్చే దోమలు, వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్ల పై ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, అధికం గా నీరు నిల్వ ఉండే డ్రైనేజీలు, ఇతర గుంతల లో పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ వేయాలని అన్నా రు. డ్రైనేజ్ లలో చెత్త వేయడం వల్ల నీటి ప్రవాహా నికి ఆటంకం కలుగుతుందని, ప్రజలు డ్రైనేజీల లో చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. నీటి కాలువల కట్టమీద పేరుకుపోయే చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, అక్కడ చెత్త వేయరాదు అనే బోర్డు లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉండే విద్యా సంస్థల్లో పారిశుధ్య నిర్వ హణకు స్థానిక సంస్థల అవసరమైన చర్యలు తీసు కోవాలని అన్నారు. సీజనల్ వ్యాధులు అరికట్ట డంలో ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవ హరిస్తామని అన్నారు.సీజనల్ వ్యాధులకు సరైన చికిత్స అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను సన్నద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయి లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేం దుకు అవసరమైన కిట్లను అందుబాటులో పెట్టాలని కలెక్టర్ సూ చించారు. లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో డెంగ్యూ పాజిటివ్ కేసు ప్రైవేట్ ఆస్పత్రిలో నమోదైన మనకు సమాచారం అందేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులతో బాధపడే వారికి అవసరమైన చికిత్స సకాలంలో అందేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డివిజనల్ పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా యువ బాక్సర్లు రాష్ట్ర స్థాయికి ఎంపిక



**కాగజ్ నగర్ (నినాదం):** తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాయ్స్, గర్ల్స్ స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ఎంపిక పోటీలు నిర్వహించారు. బాక్సింగ్ ఎంపిక పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన బాలురు మరియు బాలికలు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. అం డర్-14 బాలురు విభాగంలో అబ్దుల్ అయాన్ ఎం.పవన్ అండర్-14 బాలికలు విభాగంలో షబ్నం శ్రీవత్సవ్ టి. సంజనా వీరందరూ కొము రంభీం ఆసిఫాబాద్ జిల్లాను ప్రతినిధ్యం వహిస్తూ రాబోయే తెలంగాణ రాష్ట్ర సబ్‌జూనియర్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలు తేదీలు: జూలై 25, 26, 27 షేక్‌పేట్ మునిసిపల్ బాక్సింగ్ కాంప్లెక్స్, హైదరాబాద్ కు ఎంపిక అయినట్టు అధ్యక్షుడు వి. మధు, కార్యదర్శి ఎం. శేఖర్, చైర్మన్ శివనాయర్, కోశాధికారి తెలిపారు.

# పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**-మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**



**సుల్తానాబాద్, జులై 22 (నినాదం):** పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలనిమున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమే ష్ పిలుపు నిచ్చారు.మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పలువార్డులుపరిశీలించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 100 రోజు ల ప్రణాళికలో భాగంగా కాలనీలను పరిశు భ్రంగా ఉండేలా చూడాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్ర మత్తంగా ఉండాలని, తద్వారా ప్రజలు ఆరోగ్యం గా ఉంటారని పేర్కొ న్నారు. వర్షపు నీరు ఇళ్లలోకి మెయిన్ రోడ్లపైకి రాకుండా వరద కాలువను గు ర్తించి జెసిబి సహాయంతో కాలువలోని సిల్ట్ని పూ ర్తిగా తొలగించేలా తగు చర్యలుచేపట్టారు.వర్షాకా లం దృశ్య ఫ్రంట్ బ్లేడ్ ట్రాక్టర్ ద్వారా గుంతలను పూడ్చి వర్షపు నీటి నిల్వలు లేకుండా తగు చర్య లు చేపట్టారు. ఈ సం దర్భంగా స్థానిక 9వ వార్డు లో తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి నిత్యం కాలనీలకు వచ్చే ము న్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు విధిగా తడి, పొడి చెత్త ను అందించాలని రోడ్లపై మురుగు కాలువలలో చెత్తను,ప్లాస్టిక్ వ్యర్థాలను వేయవద్దని వార్డు ప్ర జ లకు సూచించారు . అనంతరం మున్సిపల్ పరిధి లోని మెయిన్ రోడ్లను పరిశీలించి చెత్తనిఎపట్టి క ప్పుడు తొలగించాలని శానిటేషన్ సిబ్బందికి సూ చించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, వార్డు ఆఫీసర్ సాయి , ఆర్ పి జమున , శానిటేషన్ సిబ్బంది శ్రవణ్ కుమార్, రాజ్ కుమా ర్ తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి ఇంటర్వ్యూలు

**జమ్మికుంట, జూలై 22 (నినాదం):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి ఈ నెల 24 న కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహి స్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో కంప్యూటర్ సైన్స్ 1, డైరీ సైన్స్ 1. క్రాప్ ప్రొడక్షన్ -1, బాటనీ1 ఖాళీలుగా ఉన్నాయన్నారు. నెట్, స్లెట్, పిహెచ్ డీ లు ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడ తుందన్నారు. సంబంధిత ధృవీకరణ పత్రాలతో 24 గురువారం సమయం ఉదయం 11.00 గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించబడుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు సంబంధిత ధృవీకరణ పత్రాలతో నేరుగా కళాశాలలో జరిగే ఇంటార్వ్యలకు హాజరు కాగలరని ఆయన కోరారు.

## భాస్కర్‌కు ఘనంగా సన్మానం




**సుల్తానాబాద్, జూలై 22(నినాదం):** టీయూడబ్ల్యూజే (ఐజేయు) పెద్దపల్లి జిల్లా దాడు ల వ్యతిరేక కమిటీ కో కన్వీనర్ గా ఎన్ని కైన సుల్తా నాబాద్ సీనియర్ జర్నలిస్టు కొమురెల్లి భాస్కర్ ను మంగళవారం ప్రెస్ మిత్రులు శాలువా కప్పి ఘ నంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం లో కత్తర్ల చందర్, ముంజ శ్రీనివాస్, పెగడ మధు లు ఉన్నారు.

## చదువు ఒక్కటే జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది

**-ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్**

**మంథని, జూలై 22 (నినాదం):** చదువు ఒక్కటే జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకు వెళుతుందని, ఏకాగ్రతతో చదువుకుంటే అనుకున్నది సాధించవచ్చు అని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఐఐటి లో ప్రవేశం పొందిన గంధం చైత్రను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... జీవితంలో చదువు ద్వారా అనుకున్నది సాధించవచ్చని, చదువు ఒక్కటే ఉన్నత స్థాయిలో నిలబెడుతుందని వారు తెలిపారు. నేటి రోజుల్లో అనేక మాధ్యమాల ద్వారా విద్య అందించబడుతుందని, యువత కష్టపడి చదువుకొని జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని వారు తెలిపారు. మారుమూల ప్రాంతమైన మంథని నుండి గంధం చైత్ర ఐఐటిలో ప్రవేశం సాధించడం గర్వకారణంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ రిపోర్టర్‌లు పాల్గొన్నారు.

# 29న నాగ పంచమి బ్రహ్మోత్సవాలు



**మంథని జూలై 22 (నినాదం):** మంథని మండలంలోని గాజులపల్లి శ్రీ సంతాన నాగేంద్ర స్వామి ఆలయంలో ఈనెల 29న నాగ పంచమి బ్రహ్మోత్సవాలను మంగళవారం వైభ వంగా నిర్వహించినట్లు నిర్వాహకులు గౌతం శశిక ళ-సత్యనారాయణలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలోని స్వామి వారికి పుట్టలో పాలు పోయడం, ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు, చలిమిడి, పండ్లు, వడపప్పు సమర్పణ రాహు, కేతు, కుజ దోషాలకు శాంతి పూజ, ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు అన్న ప్రసాదాల వితరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఇతర వివరాల కోసం సెల్ నెం. 9441801741, 799727537 లను సంప్రదించాలని కోరారు.

# ఘనంగా దాశరధి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలు

**నివాళులర్పించిన బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు**

**బిఆర్ఎస్ యువ నేత రాపోలు నవీన్‌కుమార్**



**హుజూర్ నగర్,నేరేడుచర్ల జూలై 22 ( నినాదం ):** నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ గొంతుకను తన సాహిత్యం ద్వారా వినిపించిన మహాకవి దాశరధి కృష్ణమాచార్య అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువ నేత రాపోలు నవీన్ కుమార్ ఘనంగా నివాళు లర్పించారు మంగళవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కవి దాశరధి శతజయంతి కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా హాజరైన వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా మహబూబాబాద్ మండలంలోని గూడూరు గ్రామంలో జన్మించిన దాశరధి తెలంగాణ నిజాం నవాబు పట్ల చిన్న వయసు నుంచి తిరగబడే తత్వంతో తన కలంతో ప్రజలను జాగృతి పరచారని అన్యాయాలు, అక్రమాల మీద ఆయన కురిపించిన కవిత సౌరభాలు మహోన్నతమైన అవినీతిపై అక్షర శస్త్రాలను సంధించి నూతన సమాజాన్ని కాంక్షించిన ఉద్యమ ధీరుడు అని తెలంగాణను తట్టి లేపే విధంగా తన సాహిత్యాన్ని పరుగులు తీయించి ఏనాడు వెన్నుచూపని తన సాహసోపేతమైన ప్రయాణంలో అనేక అవమానాలు అనేక చిత్రహింసలు భరించి కలంతో సమాజాన్ని జాగృతంచేసిన ఉద్యమ నేత అని, ఆయన రాసిన ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడ బానల మెంతో అనే గేయం నేటికీ అనేక వేదికల మీద వినిపిస్తుందని మా నిజాము రాజు తెలంగాణకు పట్టిన బూజు అని నిర్భయంగా ప్రకటించిన విప్లవధార దాశరధి కృష్ణమాచారి అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఎస్.కె ఇంతియాజ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్రరాజు వెంకట్, తక్కెళ్ళ నాగార్జున పంగా నరసింహారావు అమరవరపు సాగర్ కనిక జాషువా సంస్కృతి నవ్య అనూష దీప స్వాతి పాల్గొంటారు.

## నేడు కస్తూర్బాలో స్పాట్ అడ్మిషన్లు

**నస్పూర్ 22(నినాదం):** నస్పూర్‌లోని కస్తూర్బా కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు బుధవారం స్పాట్ అడ్మిషన్స్ నిర్వహి స్తున్నట్లు ప్రత్యేక అధికారి మౌనిక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఎంపీసీ 15 , 6వ తరగతిలో 10 ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేస్తు న్నామని పేర్కొన్నారు. ఆసక్తి గల బాలికలు మాత్రమే హాజరుకావాలని పేర్కొన్నారు.

# మండలంలో బిజెపి పరిస్థితి ఏమిటి...?

**ధర్మారం జులై 22 (నినాదం)** మండలంలో భారతీయ జనతా పార్టీ ఉనికి ఎక్కడ అని అభిమానులు కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. " అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లుగా" బిజెపి పరిస్థితి కొనసాగుతుంది దశాబ్దాలు గడిచిన దశమారని పరిస్థితి కొనసాగుతుం దని అని సగటు అభిమాని ప్రశ్నించుకుంటున్నాడు. కేంద్రంలో నరేంద్ర మోడీ ఒక వెలుగు వెలుగుతూ ప్రపంచ దేశాలకు దిక్సూచిగా తయారవుతుంటే రాష్ట్రంలో గాని జిల్లాలో గాని మండలంలో గాని అలాంటి పరిస్థితి ఎక్కడ కనిపించిన దాఖలాలు లేవని, కార్యకర్తలు మదనపడుతున్నారు మమ్ములను పార్లమెంటు ఎన్నికలకు మరియు అసెంబ్లీ ఎన్నికలకు మాత్రమే వాడుకుంటూ వారిని నాయకులు మరిచిపోతున్నారని అలాగే పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలను సర్పంచ్ గాను ఎంపిటీసీ గాను జెడ్పిటిసి గాను గెలిపించి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలన్న తపన మండల స్థాయి నాయకులకు లేదు అని అసలు మండలంలో బిజెపి పార్టీ ఎక్కడ కూడా ప్రజా సమస్యలపై పోరాటం చేసిన దాఖలాలు లేవు. అందువల్ల కార్యకర్తలల్లో ఒక విధమైన నైరాశ్యం ఏర్పడి ఉంది. మండలంలో ఇప్పటివరకు ఇంకా పూర్తిస్థాయి కమిటీలు వేయకపోవడం కూడా కార్యకర్తలు నిరాష కు గురవుతున్నారు. ఏ హంగు ఆర్భాటం లేకుండానే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ద్వితీయ స్థానం చేరుకుంది. మోడీ చరిష్మాను వాడుకుంటూ, యువకులను భాగస్వామ్యం చేసుకుంటూ పార్టీకి మండలంలో అధికారాన్ని చేదికించుకునేలా ఇప్పటికైనా మండల స్థాయి నాయకులు కసరత్తు ప్రారంభించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని సగటు అభిమానులు కార్యకర్తలు బలంగా కోరుకుంటున్నారు.

## పేదింటి బిడ్డకు ఆర్థిక భరోసా

**-ఎమ్మెల్యే కోవలక్ష్మి**



**ఆసిఫాబాద్, జూలై 22( నినాదం న్యూస్):** పేదింటి బిడ్డకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో తోడ్పడుతుందని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. మంగళవారం తిర్యాణి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పేదల ఆర్థిక చేయూత అందించేలా ముఖ్య ఉద్దేశంతో బీఆర్ఎస్ సర్కార్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని. ప్రస్తుతం కాంగ్రెస్ ఎన్నికల సమయంలో లక్ష రూపాయలు. తులం బంగారం ఇస్తామని చెప్పి.. ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ బాసట



**మంచిర్యాల ప్రతినిధి, జులై 22(నినాదం):** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ బాసటగా నిలుస్తుందని రఘునాథ్ పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం మంచిర్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థులకు అందించే స్కూల్ కిట్లు మంగళవారం హాజీపూర్ మండలం సబ్బెపల్లి (హాజీపూర్), దొనబండ పాఠశాల విద్యార్థులకు స్కూల్ కిట్లు అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దే శంతో ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దీటుగా రాణించే విధంగా ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు తమ వం తు సహకారంగా ప్రతి ఏడాది విద్యార్థులకు స్కూల్ కిట్లు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం స్వామి రెడ్డి, గాజుల ముఖేష్ గౌడ్, బియ్యాల సతీష్ రావు, మోటపలుకుల తిరుపతి, మాధవరపు వెంకట రమణ రావు, బేతు రవి, మడిపెల్లి సత్యం, హనుమాండ్ల శ్రీనివాస్, కొట్టె ప్రశాంత్, రాజనర్సు, విజయలక్ష్మి, రాజేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఒకరు మృతి.. పలువురికి గాయాలు

**కౌటాల మండలం తలోడి గ్రామంలో ఘటన**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 22(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తలోడి గ్రామ సమీపంలో మంగళవారం సాయంత్రం పిడుగుపాటుకు ఒకరు మృతి చెందగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘట సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తలోడి గ్రామానికి చెందిన చాప్లె ఎమ్మాజీ (50) భార్య, ఇద్దరు కుమారులతో కలిసి ఉదయం పత్తిచేనులో పనులకు వెళ్లాడు. సాయంత్రం ఎడ్లబండి పై ఇంటికి తిరిగి వస్తుండగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం సంభవించి ఎడ్లబండిపై పిడుగుపడింది. ఈ ప్రమాదంలో ఎమ్మాజీ ఎడ్లబండి మీద అక్కడికక్కడే మృతిచెందగా, అదే బండిలో ఆయనతో పాటు ప్రయాణిస్తున్న భార్య అంజలి, ఇద్దరు కుమారులు అజయ్, అరుణ్ కూడా పిడుగు ప్రభావానికి గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన అజయ్ ను సిర్పూరు(టి) సామాజిక ఆసుపత్రికి తరలించారు. తల్లి అంజలి, మరో కుమారుడు అరుణ్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

# ఉదారత చాటిన సెక్యూరిటీ సిబ్బంది



**నస్పూర్, జులై 22(నినాదం):** సింగరేణి సెక్యూ రిటీ సిబ్బంది తమ ఉదారతను చాటుకున్నారు. తమతోపాటు విధులు నిర్వహించి అనారోగ్యంతో శేఖర్ ఇటీవల మృ తి చెందాడు. వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న శ్రీరాంపూర్ ఏరియా లోని సెక్యూరిటీ విభాగంలోని ఏ రిలే సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది అందరూ కలిసి ఆర్థిక సాయం అందించేం దుకు ముందుకు వచ్చారు. తలా కొంత పోగు చేశారు. మంగళ వారం జిఎం శ్రీనివాస్ చేతుల మీదుగా రూ.70 వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందజేసిన సెక్యూరిటీ సిబ్బందిని జిఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, సెక్యూరిటీ విభాగం అధికారి జక్కారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన సెనగలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 22(నినాదం ):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కనికి గ్రామములో విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బాలుడు జాడి రిషి (4) సెనగలు తింటు మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. కుటుంబీకులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కనికి గ్రామానికి చెందిన జాడి ప్రకాష్ - కళ్యాణి దంపతులకు రిషి ఒక్కరే సంతానం. తండ్రి ప్రకాష్ కౌటాల మండల కేంద్రంలో ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. సోమవారం వారసంతలో కొనుగోలు చేసిన సెనగలు తినిపిస్తున్న క్రమములో గొంతులో ఇరుక్కున్నాయి. దీంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన బాలుడిని స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడినుంచి మంచిర్యాల ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు.అప్పటికే బాలుడు మృతి చెందినట్టు వైద్యులు చెప్పడంతో తల్లి తండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మంగళవారం బాలుడిని స్వగ్రామమైన కనికి కి తీసుకు వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

## ప్రవహిస్తున్న వాగు

# ప్రమాదమని తెలిసిన..!

**కడసారి చూపు కోసం ఎడ్లబండిపై వాగు దాటిన ఎమ్మెల్యే కోవలక్ష్మి**



**ఆసిఫాబాద్ ,జూలై 22(నినాదం న్యూస్):** ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు దాటడం.. ప్రమాదమని తెలిసిన.. కడసారి చూపు కోసం ఎమ్మెల్యే కోవలక్ష్మి తన చెల్లె మర్సకోల సరస్వతితో కలిసి ఎడ్లబండి పై వాగు దాటారు. వాంకిడి మండలం ఖనర్ గాం జీపీ పరిధిలోని రోహిణి గూడ గ్రామానికి చెందిన ఏఎస్ఐ పెందుర్ రవీందర్ అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. అతని కడసారి చూసేందుకు ఎమ్మెల్యే ఈ సాహసం చేశారు.. మారుమూల గిరిజన గ్రామాల్లోని వాగుల పై వంతెన లేని.. అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని.. రాష్ట్ర చొరవ తీసుకొని అసంపూర్తిగా ఉన్న వంతెనలు పూర్తి చేయాలని కోరారు.

# జీవో నెంబర్ 49ని శాశ్వతంగా రద్దు చేయాలి



**నినాదం కాగజ్ నగర్ :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నంబర్ 49 ని తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందన్నారు బిఆర్ స్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ లేండు గురే శ్యామ్ రావు వెనుకబడిన జిల్లాలో నివసిస్తున్న అనేకమంది ఆదివాసీల భూములకు జీవన ఉపాధి లేకుండా గ్రామాలు తరలింపు చేస్తున్నారని దాని విషయంపై బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి గిరిజనులు చేస్తున్న జీవో 49 రద్దు విషయంపై పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించి వారి పోరాటానికి ఫలితంగానే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం తాత్కాలికంగా 49 జీవోను నిలిపివేస్తుందని తెలపడం జరిగిందన్నారు తాత్కాలికంగా నిలిపివేయడం కాకుండా శాశ్వతంగా రద్దు చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని శ్యామ్ రావు అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్తామని బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నక్క మనోహర్ నిత్యానంద్ రింకు మండల్ మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**వెంకటాయపాలెం**

**ఉన్నత పాఠశాలను తనిఖీచేసిన కలెక్టర్**

**ఖమ్మం, జూలై22(నినాదం):** విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోని, లక్ష్య సాధన కోసం పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంట షెడ్, వండుతున్న మధ్యాహ్న బోజనం, కూరలు, అన్నం, సాంబారు నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు రోజువారి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని వంట సిబ్బందికి సూచించారు. పాఠశాలలోని పలు అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ముందుగా పాఠశాలలో తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్స్ బుక్స్ అన్ని వచ్చాయా, విద్యా బోధన ఎలా ఉంది, రోజు మంచిగా మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీసారు. విద్యార్థులతో ఇంగ్లీషు అక్షరాలు, పదాలు చదివించారు. అపై తొమ్మిదవ తరగతి విద్యార్థులకు టీచర్ లాగా కలెక్టర్ బోర్డు పై లెక్కలు వ్రాసి గణితం పాఠాలు బోధించారు. పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు అడిగి, విద్యార్థుల





విషయావగాహన పరీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా బట్టిపట్టకుండా అర్థం చేసుకొని చదువాలని సూచించారు. సైకిల్ నేర్చుకోవడం కోసం పడుతూ లేస్తూ ఎలాగైతే ప్రయత్నిస్తామో, అదే విధంగా విద్య పట్ల అనుమానాలు నివృత్తి చేసుకుంటూ మంచిగా చదువుకోవాలన్నారు. విద్యలో రెగ్యులర్ గా మనం వృద్ధిని సాధించాల్సి ఉంటుందని, మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం చేయగలం అనే ధైర్యం ఉండాలని, ఇదే మనలను ముందుకు తీసుకెళ్తుందని అన్నారు.అనంతరం పాఠశాల అంతా కలియ తిరిగి కావాల్సిన సదుపాయాలు ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న రెండు టాయిలెట్స్, విశాలంగా ఉన్న గ్రౌండ్, నూతనంగా మంజూరు అయిన బీసీ హాస్టల్ నిర్మాణ పనులను పరిశీలించారు.కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయు శ్రీమన్నారాయణ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంతరావు అధికారులు, తదితరులు ఉన్నారు.

# పోలీస్ ప్రతిష్టతను పెంచేవిధంగా విధులు నిర్వహించాలి

**నేరాలను నియంత్రించేందుకు సమిష్టిగా కృషి చేయాలి**

**ధర్పల్లి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన సీపీ సాయి చైతన్య**

**నిజామాబాద్ ప్రతినిధి, జూలై 22 (నినాదం) :** పోలీస్ ప్రతిష్టతను పెంచే విధంగా నిక్కచ్చిగా విధులు నిర్వర్తించాలని సీపీ సాయి చైతన్య సూచించారు. నేరాల నియంత్రణకు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ధర్పల్లి సర్కిల్ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. ముందుగా పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ నిజామాబాద్ ఏసిపి, ధర్పల్లి ఇన్స్పెక్టర్, ధర్పల్లి ఎస్సై, సిరికొండ ఎస్సైలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ విభాగము నిర్విరామముగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల యొక్క భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు.ధర్పల్లి సర్కిల్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ , అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్



ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ చేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ సర్కిల్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు , కళాశాలలో సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతిఒక్కరూ కృషి చేసి, గ్రామాలలో ఉన్నటు వంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు. ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లా డుతూ అధికారులు, సిబ్బంది 24 గంటలు తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని , దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండా లని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. సీపీ వెంట నిజామాబాద్ ఏ.సి.పి రాజా వెంకటరెడ్డి , ధర్పల్లి సిఐ బిక్షపతి , ధర్పల్లి ఎస్.ఐ కళ్యాణి , సిరికొండ ఎస్.ఐ జె. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

యూరియాను ఇతర పనులకు మళ్లిస్తే..

# కేసులు నమోదు చేస్తాం

**నల్గొండ జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదు**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ ప్రతినిధి, జూలై 22 (నినాదం):** యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు దారిమళ్లిస్తే సంబంధిత ఎరువుల దుకాణం యజమానితోపాటు , సంబంధితుల పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. నల్గొండ జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరతలేదని స్పష్టం చేశారు.మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎరువులపై ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన "ఎరువుల ఫిర్యాదుల కేంద్రాన్ని" ,టోల్ ఫ్రీ నెంబర్ (18004251442)ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు మొదటి వారంలో నాగార్జునసాగర్, మిర్యాలగూడ నియోజకవర్గాలకు సాగునీరు వస్తున్నప్పటికీ, అలాగే జిల్లా వ్యాప్తంగా ముమ్మర వ్యవసాయ సాగు, విత్తనాలు ,నాట్లు వేసే సమయంలో సైతం అవసరమైనన్ని ఎరువులను సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.ఎరువులకు ఎవరూ కంగారు పడాల్సిన పని లేదని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందని ,ఎవరికైనా ఎరువులకు సంబంధించి ఇబ్బంది ఉంటే ప్రత్యేకంగా ఎరువుల పై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 కుఫోన్ చేయాలని తెలిపారు. ఒకేసారి 30 లేదా 40 బస్తాల ఎరువులను తీసుకువెళ్లే వారి పై చర్య తీసుకుంటామన్నారు. ఎరువుల పర్యవేక్షణ కై ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని, తహసిల్దారులు, మండల వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. మిర్యాలగూడ ఎరువుల గోదామును ఎప్పటికప్పుడు తాము సందర్శిస్తున్నామని , ఈ నెలాఖరులోగా జిల్లాకు 3000 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నదని స్పష్టం చేశారు. ఎరుల దుకాణం యజమానులు దుకాణం ముందు తప్పనిసరిగా ఎరువుల నిల్వలపై బోర్డులను ఏర్పాటు చేయాలని ,అందరికీ తెలిసే విధంగా ఎరువుల వివరాలు ప్రదర్శించాలని, ఏరోజుకారోజు ఎరువుల స్టాక్ వివరాలను అబోర్డుపై నమోదు చేయాలని చెప్పారు.ఎవరైనా ఎరువుల విషయంలో అక్రమాలకు పాటుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, తదితరులు ఉన్నారు.

NINADAM CINEMA


# పెద్ది మూవీ కోసం విలేజ్ సెట్

'ఉప్పెన'తో సెన్సేషనల్ డెబ్యూ ఇచ్చిన బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో రామ్‌చరణ్‌తో పెద్ది మూవీ తెరకెక్కుతోంది. కథకు ప్రధానమైన సన్నివేశాలు విజయనగరం నేపథ్యంలో చిత్రీకరించాల్సి ఉంది. అయితే అక్కడి వాతావరణం షూటింగ్‌కు అనుకూలంగా లేకపోవడంతో, ఆ సీన్లను హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సెట్ వేసి తీయాలని చిత్రబృందం నిర్ణయించింది. ఈ సెట్ కోసం ఏకంగా రూ. 5 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు సమాచారం. ఈ సినిమా రూరల్ స్పోర్ట్స్ డ్రామా కాగా, ఇందులో రామ్ చరణ్ ఒక క్రికెటర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే విడుదలైన చిన్న గ్లింప్స్‌కి అభిమానుల నుంచి భారీ స్పందన వచ్చింది. కథ, లుక్ విభిన్నంగా ఉండనుందని తెలుస్తుంది. వచ్చే ఏడాదిలో ఈ మూవీ రిలీజ్ కానుంది. చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ట్యూన్స్ రెడీ అయ్యాయని సమాచారం. మాస్ నేపథ్యంలో సాగే కథకు రెహమాన్ ఇచ్చే మ్యూజిక్ ఎంతగా ఎలివేట్ చేస్తుందో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ– జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. దేవరతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఆమె, వెంటనే రామ్ చరణ్ సరసన ఛాన్స్ కొట్టేసింది. ఇక 'పెద్ది' కోసం రామ్ చరణ్ బాడీ ట్రాన్స్ఫర్మేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాడు.. ఇటీ–వల ఆయన జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



## రామాయణ సినీ పరిశ్రమను మలుపు తిప్పుతుంది

**దర్శకుడు అశ్విన్‌కుమార్ విశ్వాసం**




బాలీవుడ్‌లో తెరకెక్కుతోన్న 'రామాయణ' ఇండస్ట్రీని ఒక మలుపు తిప్పుతుందని దర్శకుడు అశ్విన్ కుమార్ విశ్వాసంగా ఉన్నారు. ఆయన దర్శకత్వం వహించిన 'మహావతార్: నరసింహ' జులై 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మైథలాజికల్ సినిమాల గురించి మాట్లాడారు. ఆదిపురుష్' వైఫల్యానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. దీన్ని నేను ఇప్పుడు మళ్లీ వివరించలేను. అయితే దానినుంచి ఇండస్ట్రీ ఎన్నో పాఠాలు నేర్చుకుంది. అదే ముగింపు కాదు. ఇలాంటి గొప్ప కథలను ఎన్నిసార్లు రూపొందించినా ప్రేక్షకులు ఆసక్తిగానే చూస్తారు. ఇప్పుడు ఇదే కథపై బాలీవుడ్‌లో రామాయణ వస్తుంది. అందరి ఆశలు ఈ చిత్రం పైనే ఉన్నాయి. అది ఇండస్ట్రీలో చరిత్ర సృష్టిస్తుందనే నమ్మకం నాకు ఉంది. సినిమాకు బడ్జెట్ మాత్రమే ప్రామాణికం కాదు. కథను ఎలా చూపిస్తామనేది ముఖ్యం. 'మహావతార్: నరసింహ' ముఖ్య ఉద్దేశం అదే. ఈ చిత్రం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని పంచుతుంది. పురాణాల ఆధారంగా తెరకెక్కించే కథలకు త్వరలోనే డిమాండ్ ఏర్పడనుంది' అంటూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'లో భాగంగా ఏడు సినిమాలను అందించనున్న విషయం తెలిసిందే. విష్ణుమూర్తి పది అవతారాలపై సినిమాలను నిర్మించనుంది. దీనిలో భాగంగానే రానున్న మొదటి చిత్రమే 'మహావతార్: నరసింహ'. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ఈ మూవీ విడుదల కానుంది.

## సన్ ఆఫ్ సర్దార్ 2..ట్రైలర్ విడుదల




బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సన్ ఆఫ్ సర్దార్ 2. విజయ్ కుమార్ అరోరా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాల్ థాకుర్ కథానాయికగా నటించబోతుంది. రాజమౌళి దర్శకత్వంలో సునీల్ హీరోగా వచ్చిన మర్యాద రామ సినిమాను హిందీలో సన్ ఆఫ్ సర్దార్ అని రీమేక్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇదే సినిమాకు సన్ ఆఫ్ సర్దార్ 2 అంటూ సీక్వెల్‌ను తీసుకువస్తున్నారు మేకర్స్. ఇప్పటికే ఫస్ట్‌లుక్‌తో పాటు– –ట్రైలర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదటగా జూలై 25న విడుదల చేయబోతున్నట్లు– ప్రకటించిన చిత్రబృందం అనుకోని కారణాల వలన వారం వాయిదా వేసింది. దీంతో ఈ చిత్రం జూలై 31న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి కొత్త ట్రైలలర్‌ను పంచుకుంది.

# ఎన్టీఆర్ కోసం కథ సిద్ధం చేస్తున్న బాబీ



టాలీవుడ్ యంగ్ దర్శకుడు బాబీ బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో స్టార్ దర్శకుడిగా మారుతున్నాడు. ఈ ఏడాది ఆరంభంలో నందమూరి బాలకృష్ణతో డాకు మహారాజ్ ను డైరెక్ట్ చేసిన బాబీ సూపర్ హిట్ అందుకున్నాడు. ముఖ్యంగా బాబీ గత సినిమాల కంటే డాకు మహారాజ్ ను టెక్నికల్ గా, విజువల్ గా అద్భుతంగా తెరకెక్కించాడనే పేరు తెచుకున్నాడు. అటు చిరుకు వాల్తేర్ వీరయ్య, ఇటు బాలయ్యకు డాకు మహారాజ్ తో సీనియర్ హీరోలను బాబీ బాగా హ్యాండిల్ చేయగలడు అని నిరూపించాడు. డాకు మహారాజ్ వచ్చి దాదాపు ఆరు నెలలు దాటుతోంది. చిరుతో మరో సినిమా చేయబోతున్నాడు అని ఆ మధ్య టాక్ వినిపించింది. కానీ చిరు ఇతర సినిమాలతో బిజీగా ఉన్నాడు. అలాగే బాలయ్యతో కూడా మరో సినిమా చేయబోతున్నాడని కూడా టాక్ కూడా ఉంది. గోపీచంద్ మలినేనితో బాలయ్య చేయబోతున్న సినిమా తర్వాత బాబీ సినిమా ఉండే ఛాన్స్ ఉంది. అయితే ఇప్పుడు మరొక న్యూస్ టాలీవుడ్‌లో హాల్ చల్ చేస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కోసం దర్శకుడు ఓ కథ రెడీ చేస్తున్నాడట. ఈ సినిమా పూర్తిగా అవుట్ అండ్ అవుట్ హై యాక్షన్ గా ఉండబోతుందట. డాకు మహారాజ్ లోని యాక్షన్ ఎపిసోడ్స్ కు విశేషమైన ఆదరణ లభించింది. ఇప్పుడు అంతే స్థాయి హై యాక్షన్ తో పవర్ఫుల్ స్టోరీ రాస్తున్నాడట బాబీ. గతంలో వీరి కంబోలో వచ్చిన జై లవ కుశ సూపర్ హిట్ గా నిలిచింది. వరుస సినిమాలను లైన్ లో పెట్టిన బాబీతో సినిమాను ఎప్పుడు చేస్తాడనేది ఇప్పుడు చర్చ.

## మేఘాలాయ ఘటన ఆధారంగా మూవీ

**రూమర్లను ఖండించిన అమీర్ బృందం**

సితారే జమీన్ పర్ విజయం తర్వాత బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన తదుపరి ప్రాజెక్ట్‌గా మేఘాలయ 'హనీమూన్ మర్డర్ కేసు' ను తీయబోతున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. కొత్తగా పెళ్లయిన రాజా రఘువంశీ హత్యకు గురికావడం, అతని భార్య సోనమ్ ఈ కేసులో నిందితురాలిగా ఉండటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటన ఆధారంగా ఆమిర్ ఖాన్ ఒక క్రైమ్ థ్రిల్లర్ నిర్మించేందుకు ఆసక్తిగా ఉన్నారని, కేసు వివరాలను నిశితంగా పరిశీలిస్తున్నారని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలన్నీ అవాస్తవాలని ఆమిర్ ఖాన్ తన టీమ్ ద్వారా స్పష్టం చేశారు. మేఘాలయ హత్య కేసు ఆధారంగా తాను ఎటు–వంటి సినిమాను తెరకెక్కించడం లేదని



ఆమిర్ తెలిపారు. మరోవైపు ఆమిర్ ఖాన్ ప్రస్తుతం తన నిర్మాణ సంస్థలో పలు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే తన కొడుకుతో ఎక్‌దిన్ చిత్రాన్ని నిర్మిస్తున్న ఆయన తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక సూపర్ హీరో సినిమా చేయనున్నారు. ఇది 2026 ద్వితీయార్థంలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అలాగే 'మహాభారతం' అనే తన డ్రీమ్ ప్రాజెక్ట్‌పై కూడా పనిచేస్తున్నారు.



ఉస్తాద్ భగత్‌సింగ్‌లో

# మరో హీరోయిన్

**శ్రీలీలకు తోడుగా రాశీఖన్నా చేరిక**

పవన్ కల్యాణ్ ,హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా అప్‌డేట్స్ కోసం పవన్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి ఈ టీమ్ ఓ అప్‌డేట్‌ను అందించింది. ఇందులో శ్రీలీలతో పాటు మరో కథానాయిక కూడా ఉన్నట్లు- తెలుపుతూ పోస్టర్‌ను పంచుకుంది. ఉస్తాద్ భగత్‌సింగ్'లో నటి రాశీఖన్నా భాగమైనట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పడీ విషయాన్నే దర్శక నిర్మాతలు అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'శ్లోక' పాత్రలో కనిపించనున్నట్లు వెల్లడించారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెస్తుందన్నారు. ప్రస్తుతం ఆమె షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు- చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో శ్రీలీల భాగమవగా ఇప్పుడు రాశీ కూడా ఇందులో నటిస్తుండడం మరింత ఆసక్తిగా మారింది. గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇకపోతే పవన్ నటించిన 'హరి హర వీరమల్లు' జులై 24న విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్ లుక్‌కు అందరూ ఫిదా అయ్యారు. దీనిపై ఓ అభిమాని పోస్ట్ పెట్టగా.. దానికి హరీశ్ శంకర్ సరదాగా రిప్లై ఇచ్చారు. పవన్ ఉస్తాద్ లుక్ అదిరిపోయింది. ఓ అభిమానిగా హరీశ్ శంకర్ ఆయన్ని అద్భుతంగా చూపించనున్నారని అర్థమవుతోందని పోస్ట్ పెట్టారు. దీనికి దర్శకుడు రిప్లై ఇస్తూ.. 'తరతరాలుగా.. నరనరాల్లో ఆయనపై అభిమానం ఉప్పొంగుతోంది' అని అన్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741